ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
2-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 273, పేజీలు : 10+4 వెల : 6.50

**దశాబ్దాలుగా జరగని పనులు 9 యేళ్లలో చేశాం: ప్రధాని** 5లో

**అయోధ్యలో రాముడికి బంగారు సింహాసనం**



బుధవారం హైదరాబాద్‌లోని నివాసానికి చేరుకున్న చంద్రబాబుకు దిష్టితీస్తున్న సతీమణి భువనేశ్వరి

# హైదరాబాద్‌లో బాబు

## పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికిన అభిమానులు

### ఎఐజి ఆసుపత్రిలో నేడు వైద్య పరీక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 1:** జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్న చంద్రబాబును ఎఐజి వైద్యుల బృందం కలిసింది. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచన మేరకు గురువారం ఉదయం 10 గంటలకు చంద్రబాబు ఎఐజి ఆసుపత్రికి వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయనకు అవసరమైన వైద్య పరీక్షలు చేయనున్నారు. 52 రోజులుగా రాజమహేంద్రవరం జైలులో ఉన్న చంద్రబాబు మంగళవారం విడుదలయ్యారు. రాజమహేంద్రవరం నుంచి జననీరాజనాల మధ్య బుధవారం ఉదయం ఉండవల్లిలోని నివాసానికి చేరుకున్నారు. సాయంత్రం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ చేరుకున్నారు. ఆయనకు పూలవర్షం కురిపిస్తూ అభిమానులు ఘనస్వాగతం పలి ≫2

# గ్రామీణ వికాసమే లక్ష్యం

## ప్రతి పల్లెలో ఇంటి ముంగిటకే ప్రభుత్వం: సిఎం జగన్

### సిఎం క్యాంపుకార్యాలయ ప్రాంగణంలో ఘనంగా రాష్ట్రావతరణ దినోత్సవాలు

### జాతీయ పతాకం ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

### అమరజీవి పతాకాన్ని ఆవిష్కరించిన సిఎం



బుధవారం రాష్ట్రావతరణ సందర్భంగా పొట్టిశ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మహాత్మాగాంధీ ఆశించిన గ్రామీణ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.గ్రామాల్లో ఆధునీక సాంకేతితను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఆ ఉద్దేశంతోనే గ్రామీణ వికాసానికి అనేక సంస్కరణలను చేపట్టినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డివెల్లడించారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అవినీతి, వివక్షలేకుండా పరిపాలన అందిస్తున్నామన్నారు. ఎన్ని ఇబ్బందులు అడ్డంకులు కలిగించినా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పోలీసులనుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎపి చరిత్ర,స్వాతంత్రోద్యమంలో తెలుగువారి పాత్ర కీలకంశగా 'స్వాతంత్ర ఉద్యమంలో ఆంధ్రులు' పేరిట రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మక సమితి సంచాలకు రెగుళ్ళ మల్లిఖార్జున రావు రచించిన గ్రంథాన్ని సిఎం జగన్ ఆవిష్కరించారు. రాష్ట్రాభివృద్ధిలో సిఎం జగన్ అనుసరిస్తున్న విధానాలు ఇతరంశాలు కీలకంగా మరో పుస్తకాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారు.అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. రాష్ట్ర అవతర దినోత్సవాల సందర్భంగా మాట్లాడుతూ ప్రతిపల్లెను ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నామన్నారు. ఇంటి ముంగిటకే ప్రభుత్వాన్ని తీసుకుని వచ్చిన ఘనత తమదన్నారు ఏఒక్కపేదవాడు ఆకలితో అలమటించకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నారు.ప్రతి ఇంటికి ఏదొక ప్రయోజనం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటింటి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సమస్యలు, సవాళ్లు ఉన్నా కర్తవ్యం పవిత్రమైందన్నారు.సుపరిపాలన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టా మన్నారు. చదువు, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం కోసం సంక్షేమ ≫2

# రాష్ట్రంలో కళలకు పెద్దపీట

- వివిధ రంగాలకు చెందిన పలువురు నిపుణులకు వైఎస్సార్ జీవన సాఫల్య, సాఫల్య అవార్డుల బహూకరణ
- పెత్తందారీ పోకడలను వ్యతిరేకిస్తున్నవారికి ప్రభుత్వం అండ: సిఎం జగన్
- మూడు సంవత్సరాలుగా పురస్కార ప్రదానం

**విజయవాడ, నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబాటు, అణచివేత, పెత్తందారీ పోకడలపై దండ యాత్ర చేస్తున్న సామాజిక ఉద్యమకారులు, కళాకారులు, పాత్రికేయులు, మహిళా సాధికారత, పారిశ్రామిక దిగ్గజాలకు అవార్డులను ఇచ్చి తమ ప్రభుత్వం గౌరవిస్తోందన్నారు.వారికి ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందన్నారు. మంచి సమాజంకోసం శ్రమిస్తున్న, త్యాగాలు చేస్తున్న వారిని గుర్తించి సత్కరించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోందన్నారు.రాష్ట్రంలోని ప్రతిభావంతులకు గుర్తింపు నిచ్చేందుకు వీలుగా ప్రతి ఏటా రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు వైఎస్సార్ జీవన సాఫల్య, సాఫల్య అవార్డులను అందజేస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.కళా సాంస్కృతిక, సామాజిక,వైద్య,విద్యాసేవారంగాల్లో అసమాన సేవలను అందించి అతి సామాన్యులుగానే మిగిలి వున్నవారికి తగిన గౌరవం అందిస్తామన్నారు. తెలుగుతనానికి, తెలుగు మాటకు,తెలుగు వాడి గుండె ధైర్యానికి మన పల్లెలు,మన పేదలు,మన రైతుల మీద మమకారానికి, మనసంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు రూపం డాక్టర్ వైఎస్సార్



బుధవారం వైఎస్సార్ పురస్కారాలు ప్రదానం చేస్తున్న గవర్నర్ నజీర్

పేరిట ఏటా రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత అవార్డులు ప్రధానం చేస్తుంది. డాక్టర్ వైఎస్సార్ హయంలో వ్యవసాయ, విద్య, వైద్యం, గృహనిర్మాణం ఇలా ఏ రంగాన్ని తీసుకున్నా అంతకు ముందు చరిత్రగతిని మారుస్తూ ఎన్నో ముందడుగులు పడిన పరిస్థితులు మనమంతా చూసినవేనన్నారు.ఇలాంటి రంగాల్లోనే మన వ్యవసాయానికి, మన చేనేతకు, మనతప్పెటగుళ్లకు, మన జానపదానికి, ≫2

# ఆ ఇద్దరు ఐపిఎస్‌లపై చర్యలు

### ప్రధానిని కోరుతూ ఎంపి రఘురామ లేఖ

**అమరావతి, నవంబరు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తనపై కస్టోడియల్ హింసకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపి రఘురామకృష్ణరాజు ప్రధాని మోడీకి లేఖ రాశారు. తనను హింసించిన వారిలో ఇద్దరు ఐపిఎస్‌లు ఉన్నారనితెలిపారు.. పివి సునీల్‌కుమార్, పిఎస్ఆర్ ఆంజనేయులు హింసించారని పేర్కొన్నారు.. సిబిఐ లేదా ఎన్ఐఎతో దర్యాప్తు చేయించాలని ప్రధానికి రాసిన లేఖలో రఘురామ పేర్కొన్నారు.. తనపై జరిగిన దాడిపై సిబిఐ, ఎన్ఐఎల దర్యాప్తునకు తగిన చర్యలు తీసుకోవాలన విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ కమిటీ ద్వారా కూడ తనపై జరిగిన దాడిపట్ల విచారణ జరిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంపై విద్వేషపూర్తి వాఖ్యలు చేశారంటూ ఎపి సిఐడి గతంలో రఘురామను హైదరాబాద్‌లో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.. అక్కడి నుంచి ఎపికి రఘురామను తరలించి, అక్కడ పోలీసు కస్టడీలో తనను హింసించినట్టు గతంలోనే ఎంపి ఆరోపించారు.. తాజాగా ఆ ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ప్రధానికి రఘురామ లేఖ రాశారు.. అంతేకాకుండా ఎంపి రఘురామ పలు సందర్భాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించారు.

# వైఎస్సార్సీ నేతల్లో వణుకు మొదలు

## ప్రజాబలం ఉన్న నేత చంద్రబాబు

### ప్రజలు ర్యాలీ చేస్తే నష్టమా?: అచ్చెన్నాయుడు



**అమరావతి, నవంబరు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు అక్రమ అరెస్టుపై వైఎస్సార్సీ నేతల్ని ప్రజలు ఛీకొడుతున్నా ఇంకా సిగ్గులేకుండా నోటికొచ్చినట్టు మాట్లాడుతూనే ఉన్నారని, ఈ భూమ్మీద తానే అపరమేధావిని అన్నట్టు సజ్జల ఫీలవుతున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బెయిల్‌పై విడుదలైన చంద్రబాబుకు మద్దతుతెలిపేందుకు వచ్చిన జనసందోహాన్ని చూసి సిఎం జగన్ సహా వైఎస్సార్సీ నేతలు వణికిపోతున్నారని అన్నారు.. కోర్టు నిబంధనలున్నా చంద్రబాబుకు మద్దతు తెలిపేందుకు వేలాది మంది జనం వచ్చారని, అందుకే రాజమహేంద్రవరం నుంచి విజయవాడకు రావటానికి 16 గంటల సమయం పట్టిందన్నారు. అదే కోర్టు నిబంధనలు లేకుంటే అంతకు నాలుగు రెట్లు జనం వచ్చేవారన్నారు. రాజమహేంద్రవరం నుంచి విజయవాడకు రావటానికి ఇక ఎన్ని రోజులు పట్టేదో అన్నారు. కోర్టు నిబంధనలు ఉల్లంఘించకుండా చంద్రబాబు నాయుడు కారులోనే ఉండి ప్రజలు, కార్యకర్తలకు చిరునవ్వుతో అభివాదం చేశారని తెలిపారు. చంద్రబాబుకు మద్దతుగా ప్రజలు ర్యాలీ చేస్తే వైఎస్సార్సీ నేతలకు ఇబ్బంది ఏంటని? ప్రశ్నించారు.

చంద్రబాబును, లోకేష్‌నుచూస్తే వైఎస్సార్సీ నేతలు ఎందుకంత వణికిపోతున్నారని వ్యాఖ్యా నించారు.. లోకేష్ ఢిల్లీ వెళ్తే వైఎస్సార్సీ నేతలు గల్లీల్లో పెడబొబ్బలు పెడుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు బెయిల్‌పై బయటకొస్తే వైఎ ≫2

# పొట్టి శ్రీరాములుకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

### అవతరణ దినోత్సవాన్ని మార్చేసిన మాజీ సిఎం: మంత్రి సత్యనారాయణ



పొట్టిశ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి కొట్టు

**తాడేపల్లిగూడెం, నవంబరు 1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములుకు చంద్రబాబు తీరని ద్రోహం చేసాడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఘాటుగా విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం వద్ద శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి మంత్రి కొట్టు పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. జోహార్ అమరజీవి పొట్టి శ్రీరాములు అంటూ నినదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 68 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలర్పించిన మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములుకు తెలుగుజాతి యావత్తు రుణపడి ఉంటుందన్నారు. పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంచేసి సాధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని కూడా మార్చేసిన ఘనుడు చంద్రబాబు అని మంత్రి కొట్టు ధ్వజమెత్తారు. అమరజీవి త్యాగనిరతిని గాలికి వదిలేసి రాష్ట్రం రెండు ముక్కలైపోవడానికి చంద్రబాబు కారకుడు అయ్యాడన్నారు.

అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం కూడా నవంబర్ ఒకటో తేదీని కాకుండా జూన్ రెండోతేదీకి మార్చేసాడని ఆరోపించారు. ఈ విధంగా అమరజీవికి తీరని ద్రోహం చేసిన చంద్రబాబు పొట్టి శ్రీరాములుకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. 2019 లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తిరిగి నవంబర్ 1వ తేదీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించారని డిప్యూటీ సిఎం కొట్టు గుర్తు చేసారు. తద్వారా ప్రాణత్యాగం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని తెలుగుజాతి మరిచిపోకుండా చిరస్థాయిగా గుర్తు పెట్టుకునే విధంగా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. మానవతా దృక్పథంతో వైద్యం కోసం కోర్టు కండిషన్ బెయిల్‌ఇస్తే ఏదో ఘనకార్యం సాధించినట్లు, జాతిని ఉద్ధరించినట్లు చంద్రబాబు ఊరేగడం, తెలుగుదేశం నాయకులు హడావుడి చేయడం చాలా హాస్యాస్ప ≫2

# భారీ రోడ్డు ప్రమాదం

### తాడేపల్లిగూడెం జాతీయ రహదారిపై లారీ, కారు ఢీ

### నుజ్జునుజ్జయిన కారు, డ్రైవర్ దుర్మరణం

### ఆరుగురు 'నిట్' విద్యార్థులకు తీవ్ర గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం

### హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లిన డిప్యూటీ సిఎం కొట్టు, జిల్లా ఎస్పీ రవిప్రకాష్

**తాడేపల్లిగూడెం,నవంబరు 1,ప్రభాతవార్త:** పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎపి నిట్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు గాయపడ్డారు. కారు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. తాడేపల్లిగూడెం శాసనసభ్యుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ విజయవాడ నుంచి వస్తుండగా ఏలూరు దాటిన తర్వాత ఈ ప్రమాద సమాచారం తెలియగానే ఆయన ఇంటికి కూడా వెళ్లకుండా నేరుగా హుటాహుటిన ఆసుపత్రికి తరలివచ్చారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఎన్.ఐ.టి. విద్యార్థులను పరామర్శించారు. ప్రమాదం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు ఆదేశాలు జారీ చేసారు. ఖర్చుకు వెనుకాడకుండా విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైతే వేరే ఆసుపత్రులకు తరలించాలని, వైద్య నిపుణులను రప్పించాలని డిప్యూటీసిఎం కొట్టు ఆదేశాలుజారీచేసారు. తాడేపల్లిగూడెం మామిడాల చెరువు ప్రాంతానికి చెందిన ఆదిత్య అనే కారుడ్రైవర్ ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ కారులో ప్రయాణిస్తున్న ఏపీ నిట్ లో చదువుతున్న గుంటూరు చెందిన ఫస్ట్ ఇయర్ విద్యార్థి గాజులపాటి హర్షవర్ధన్ చందు, అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన థర్డ్ ఇయర్ విద్యార్థి పెనుకుమాడు విష్ణువర్ధన్, నిడదవోలుకు చెందిన సెకండ్ ఇయర్ విద్యార్థి జగత శ్రీనివాస్, గుంటూరు బుర్రిపాలెం ప్రాంతానికి చెందిన సాత్విక్, నెల్లూరుకు చెందిన సెకండియర్ విద్యార్థి నవీన్ కుమార్, గుంటూరుకు చెందిన సెకండ్ ఇయర్ విద్యార్థి నంబూరు ఈశ్వర్ ఈ ప్రమాదంలో గాయపడ్డారు. వీరిలో తలకు తీవ్ర గాయమైన నవీన్ కుమార్‌ను మరింత మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి తరలించారు.

వీరంతా కారులో వెళుతుండగా తాడేపల్లిగూడెం బైపాస్ రోడ్‌లో హైవే పై కమ్మ కళ్యాణ మండపం సమీపంలో ఆడి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది. కారు ఆగి ఉన్న ధాన్యం లోడు లారీని ఢీకొట్టి డివైడర్‌ను కొట్టి అవతల లైన్‌లోకి పల్టీలు కొట్టడంతో కారు నుజ్జు నుజ్జయిపోయింది. అయితే వీరంతా అటువైపునకు కారులో ఎందుకు వెళ్తున్నారని వివరాలు తెలియాల్సి ఉంది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎపి నిట్ విద్యార్థులను తొలుత తాడేపల్లిగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రికితరలించి ప్రాథమిక వైద్యం అందించారు. అనంతరంమెరుగైన వైద్యం ≫2

## ఎందరో త్యాగాల ఫలితం ఎపి ఆవిర్భావం 3లో

### స్వాతంత్ర్యయోధులు, సాహితీవేత్తలకు పుట్టినిల్లు ఎపి: గవర్నర్

# హమాస్‌ను సాగనంపి గాజాలో బహుళజాతి దళాలు

### అమెరికా-ఇజ్రాయెల్ వ్యూహం

**గాజా, నవంబరు 1:** గాజాలో వివిధ రకాల పరిష్కారాలపై అమెరికా పలు సమీకరణలను పరిశీలిస్తోంది. తాజాగా గాజాను హమాస్ పట్టు నుంచి విడిపించిన తర్వాత ఎటువంటి వ్యూహం అనుసరించాలనే దానిపై అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ సెనెట్ కేటాయింపుల కమిటీ విచారణలో వెల్లడించారు. జనసాంద్రతతో కిక్కిరిసిన గాజాలో హమాస్‌ను కొనసాగించడం సాధ్యం కాదని, అలాగని ఇజ్రాయెల్‌కు గాజాలో పాలనపై ఆసక్తిలేదని ఆయన కమీటి ఎదుట చెప్పారు. ఈ రెండింటికి మధ్యే మార్గంగా ఉండే సమీకరణలను కూడా చాలాజాగ్రత్తగా పరిశీలిస్తున్నామని చెప్పారు. గాజాలో పాలనకు ఒక దశలో పాలస్తీనా అథారిటీ సరిగ్గా సరిపోతుందనిపిస్తోందని, కానీ అది అక్కడ మనుగడ సాగించగలదా అనేదే ప్రశార్థకమని చెప్పారు.

సెనెట్ కమిటీ ఎదుట మాట్లాడుతూ, 'మీరు ఒక దశలో సాధ్యం కాకపోతే ఆ ప్రాంతంలోని పలు దేశాలను గాజాలోని తాత్కాలిక పాలన ఏర్పాట్లో భాగస్వామిని చేయవచ్చు. అంతర్జాతీయ సంస్థలను కూడా భద్రత, పాలనలో సహకరించడానికి ఆహ్వానించవచ్చు' అని బ్లింకెన్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో మల్టీనేషనల్ ఫోర్సు (బహుళజాతి దళాలను) అక్కడ ఏర్పాటు చేయవచ్చనే వాదన బలంగా వినిపిస్తోంది. అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ గురువారం ఇజ్రయెల్‌లో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని అధికారులు ధ్రువీకరించినట్లు పేర్కొంది. హమాస్ దాడులు చేశాక ≫2

# గ్రామీణ వికాసమే లక్ష్యం



బుధవారం 'స్వాతంత్య్ర ఉద్యమంలో ఆంధ్రులు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

>> కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. వివక్ష,అవినీతికి తావులేకుండా 40 నెలలుగా తమ పాలన కొనసాగుతోందన్నారు. కులం, మతం, ప్రాంతం, వర్గం పార్టీలనే తేడా చూడకుండా సేవలందిస్తున్నామన్నారు. ప్రతి గ్రామం రూపు రేఖలు మార్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ క్రమంలో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. గతంలో చదువులు,ఆరోగ్యం కోసం ఆస్తులు అమ్ముకునే పరిస్థితులు ఉన్నాయన్నారు.విద్య ప్రతి ఒక్కరి హక్కుగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ప్రతి పేదవాడు చదువుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. పేదలకు అమ్మఒడి పథకం తీసుకుని వచ్చామన్నారు. రైతుభరోసా పథకం, ఆరోగ్య, పెన్షన్ల పెంపు తీసుకున్నా ఇవన్నీ అన్ని వర్గాల పేదల సంక్షేమానికి కీలకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీల ప్రగతి కోసమన్నారు. 30 లక్షల కుటుంబాలకు ముందుగా చెప్పుకున్నట్లే ఇళ్ల స్థలాల పట్టాలు అక్క చెల్లెమ్మల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నా మన్నారు. ఇందుకు కొందరు అడ్డంకిగా మారుతున్నారు. పేదలు ఎప్పటికి పేదలుగా మిగిలిపోవాలని ఆలోచిస్తున్నారన్నారు. అయినప్పటికీ వారి ఇళ్ల స్థలాల పట్టాలను ఇస్తున్నామన్నారు. గ్రామ, వార్డు వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ తీసుకున్నా వాటిలో కూడా దాదాపు 82శాతం ఉద్యోగాలు ఎస్సీ,ఎస్టీలు,బీసీలు మైనార్టీలకు దక్కా యన్నారు. పూర్తి ఫీజు రీఎంబర్సుమెంటు ద్వారా చదువుల కోసం ఏ ఒక్కరు కూడా అప్పులు పాలు కాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతిపథకం కూడా ఎవ్వరికి మిస్ కాకుండా,అవినీతికి తావులేకుండా పక్షపాతం లేకుండా అమలుజరుగుతోందన్నారు. చివరకు నాకు ఓటు వేయక పోయినా పర్వాలేదు వారికి మంచి జరగాలనే ఉద్దేశంతో, ప్రతి ఒక్కరికి పథకాలు అందడానికి గ్రామ,వార్డు,వాలంటీరుల వ్యవస్థ ఏర్పాటు చేసామన్నారు. అక్కఋన్నింటి చేయూత పథకం,ఏ పథకమైనా పేదలు కూడా పారిశ్రామికంగా వారి కాళ్ళమీద వారు నిలబడడం, ఆ దిశలోనే అడుగులు ముందుకు వేస్తూ ఊతమిచ్చే విధంగా పథకాలన్నీ చేపట్టా మన్నారు. అవన్నీ కూడా గ్రామ స్థాయి నుంచే మొదలు కావాలనే లక్ష్యంగానే చర్యలు చేపట్టామన్నారు. చిన్న వ్యాపారాలు చేసుకునే వారు నష్టపోకుండా చూసామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఇప్పటికి 65 ఏళ్ళైనా రాష్ట్రంలో 32 లక్షల నిరుపేద కుటుంబాలున్నాయి. గతంలో పిల్లల చదువులు, ఆరోగ్యం కోసం ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ప్రభుత్వం నుంచి వారికి హక్కుగా దక్కాల్సిన సేవలను కూడా నోచుకోని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇప్పుడు పేదలు రాష్ట్రంలో తలెత్తుకుని తిరిగే పరిస్థితులు కల్పించామన్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా దాదాపు 25లక్షల మహిళలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. వారికి ఉపాధి కల్పన దిశలో అమూల్, హెచ్‌యుఎల్, ఐటీసీ, రిలయెన్స్, అల్లానా గ్రూపులతో అవగాహన ఒప్పందాన్ని చేసుకున్నామన్నారు. ఏటా రూ.18,750లు చొప్పున మహిళలకు మొత్తం రూ.75వేల సహాయం చేస్తామన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ మహిళల్లో 45-60 ఏళ్ళవారికి ఆర్థిక చేయూతను ఇచ్చే దిశగా ఈ పథకం ఏర్పాటు చేసామన్నారు. ఐజిస నేస్తం ద్వారా ఉన్నత వర్గాలకు చెందిన మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఆరోగ్యశ్రీలో 3500 వరకు సేవలను అందు బాటులోకి తీసుకుని వచ్చామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యస్థాయి పరిశ్రమలకు అండగా నిలిచిందన్నారు. ఈ ఎంఎస్ఎంఈ రంగానికి పెండింగ్‌లో వున్న పారిశ్రామిక రాయితీ రూ.1100కోట్లు ఇచ్చామన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ఆ మహిళలకు సహాయం అందిస్తున్నామన్నారు. వారి రుణాలు నాలు గేళ్లలో పూర్తిగా చెల్లిస్తా మన్నారు. ఇవన్నీ ఒక వైపు చేస్తూనే వారి భవితకోసం పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడి యంను ప్రవేశపెట్టామన్నారు. విద్యా విధానంలో నూతన విధానాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాల్లోను ఇంటర్నెట్, డిజిటలైజేషన్ వంటి సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చా మన్నారు.పాఠశాలలు,ఆస్పత్రుల్లో మౌలిక వసతుల కల్పన కోసం నాడు,నేడు కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు.దానికి కూడా బ్యాంకర్లు సహాయం కావాలని విజ్ఞప్తి చేసారు.ప్రతి పాఠశాలల్లో 10 రకాల సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. మంచినీరు, టాయిలెట్లు, ప్రహరీలు,లైట్లు,కిచెన్,ఇంగ్లీషు ల్యాబ్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తొలి దశలో 15,715 పాఠశాలల్లో మార్పులు చేసామన్నారు. ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.వాటిలో ఏఎన్ ఎంలు, ఆశా వర్కర్లు అందుబాటులో ఉంటా రన్నారు.ఈ కార్యక్రమంలో ఉషాశ్రీచరణ్ వనిత, ఆర్కే రోజా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,ప్రత్యేక కార్యదర్శి రజత్‌భార్గవ్, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీ రోడ్డు ప్రమాదం

>> కోసం పట్టణంలోని యూనియన్ హాస్పటల్స్‌కు తరలించారు. అవసరమైన వారికి యుద్ధప్రాతిపదికన ఎక్స్‌రేలు, స్కానింగ్ తీయించి యూనియన్ హాస్పటల్స్ ఛైర్మన్ డాక్టర్ తోపరాల కళ్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య సిబ్బంది అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు సమాచారం తెలియగానే డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ, జిల్లా ఎస్పీ రవి ప్రకాష్ హుటాహుటిన ఆసుపత్రికి తరలి వెళ్లారు. గాయపడిన విద్యార్థులను పరామర్శించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి కొట్టు ఆదేశించారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ విచారం వ్యక్తం చేసారు. విద్యార్థులు ఎవరికీ ప్రాణాపాయం లేదని, వారికి అవసరమైన మెరుగైన వైద్యం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, వారు కోలుకునేంత వరకు నిరంతరం పర్యవేక్షిస్తామని ఆయన తెలియజేసారు. తాడేపల్లిగూడెం ఆర్డీఓ కె.చెన్నయ్య, డీఎస్పీ రాజ్‌కుమార్‌లు ఆసుపత్రికి వచ్చి విద్యార్థులను పరామర్శించారు. తాడేపల్లిగూడెం టౌన్ సిఐ నాగరాజు, పట్టణ, రూరల్ ఎస్.ఐ.లు గరగ జ్యోతిప్రసాద్, బోనగిరి రాజులు ఉన్నారు. మంగళశారం రాత్రి 11 గంటల వరకు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఆసుపత్రి వద్దనే ఉండి పరిస్థితిని స్వయంగా సమీక్షించారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:01/11/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 725146
2nd Prize Rs.7000/- 20286
3rd Prize Rs.3500/-
04233 16247 44037 53716 65294
74595 77481 89170 95738 99121
4th Prize Rs.200/-
0914 2232 2577 2936 4297 5334 6053
7484 7491 7662
5th Prize Rs.100/-
0198 0632 0816 2182 2633 2867 5110
5368 5595 6568
6th Prize Rs.50/-
0005 1362 3002 4872 6488 7620 8863
0182 1496 3079 5220 6512 7649 9026
0368 1517 3327 5252 6537 7663 9148
0410 1626 3492 5301 6646 7920 9244
0416 1751 3665 5352 6716 8091 9263
0533 1814 3856 5400 6850 8176 9422
0630 1840 4118 5483 6888 8232 9689
0733 1997 4234 5496 7026 8369 9722
0855 2087 4248 5510 7034 8387 9792
0995 2100 4364 5868 7056 8444 9876
1013 2297 4384 6101 7179 8464
1065 2300 4441 6159 7199 8687
1104 2306 4623 6313 7233 8702
1114 2417 4664 6467 7246 8790
1220 2686 4835 6482 7256 8801

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 886201
2nd Prize Rs.7000/- 06092
3rd Prize Rs.3500/-
10639 18377 31626 35266 41957
55633 60961 73079 76907 97505
4th Prize Rs.200/-
0193 1892 2529 2939 3086 3871 3881
7435 8123 9417
5th Prize Rs.100/-
0378 4483 4612 5198 6851 7018 7952
8099 8389 8464
6th Prize Rs.50/-
0065 2029 3379 4712 6127 7388 8787
0092 2259 3382 4745 6217 7474 8860
0185 2299 3475 4749 6264 7482 8913
0201 2408 3500 4767 6299 7743 8978
0349 2541 3512 4825 6367 7925 9250
0573 2556 3558 4897 6389 7931 9404
0589 2569 3590 4917 6391 7967 9695
0796 2691 3640 5237 6499 7970 9795
0951 2741 3828 5277 6695 8053 9903
1024 2778 3851 5582 7068 8122 9991
1523 2827 4187 5619 7091 8147
1571 3076 4225 5648 7289 8168
1620 3115 4281 5689 7293 8283
1641 3222 4307 5701 7386 8317
1821 3256 4451 5921 7387 8686

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:01/11/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 225277
2nd Prize Rs.7000/- 47679
3rd Prize Rs.3500/-
01753 18220 23886 31470 41925
43015 59950 64090 78173 82723
4th Prize Rs.200/-
1270 1684 1987 2040 2297 2835 3953
6128 8121 9913
5th Prize Rs.100/-
1012 3077 4225 5062 5419 6748 7813
8229 8869 9606
6th Prize Rs.50/-
0083 1360 2688 4352 5904 7424 9354
0224 1473 2976 4356 6067 7526 9406
0338 1506 3360 4370 6213 7553 9540
0350 1597 3362 4413 6267 7692 9545
0476 1812 3487 4790 6438 7912 9557
0519 1831 3500 4941 6456 7971 9611
0596 1912 3731 5172 6495 8181 9621
0621 1954 3830 5219 6502 8446 9744
0751 1990 3917 5271 6540 8514 9976
0834 2032 4026 5550 6757 8905 9983
0882 2087 4059 5567 6854 8979
1010 2101 4154 5730 6899 9125
1186 2276 4176 5790 7053 9206
1222 2547 4231 5866 7059 9273
1317 2657 4326 5889 7289 9303

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 763932
2nd Prize Rs.7000/- 33010
3rd Prize Rs.3500/-
14577 23841 28329 34560 62941
71982 88610 89494 96996 98181
4th Prize Rs.200/-
0114 0313 2916 3757 3822 4295 6313
6756 7475 9798
5th Prize Rs.100/-
2443 2662 3783 4721 4995 6443 6984
7399 8801 9204
6th Prize Rs.50/-
0007 1732 2799 4429 5605 7291 8623
0012 1738 2987 4486 5683 7333 8682
0046 1756 3058 4680 5847 7436 8687
0077 1789 3303 4690 5875 7494 8724
0207 1873 3500 4742 5959 7495 8795
0637 1903 3601 4790 6035 7622 9061
0822 1981 3608 4920 6046 7653 9081
0939 2083 3616 4997 6089 7980 9238
1067 2111 3621 5078 6107 8002 9357
1068 2284 3782 5149 6123 8041 9546
1103 2353 3903 5477 6430 8186
1264 2450 4134 5516 6549 8196
1484 2575 4262 5531 6591 8290
1678 2604 4290 5544 6703 8365
1708 2766 4420 5592 6939 8533

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:01/11/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 555234
2nd Prize Rs.7000/- 52359
3rd Prize Rs.3500/-
07754 16731 36994 37678 46629
53042 62713 67533 72709 77915
4th Prize Rs.200/-
1918 2149 3701 6384 6562 7042 7642
9654 9759 9918
5th Prize Rs.100/-
0085 0458 1545 2803 7213 7956 8086
8603 9581 9664
6th Prize Rs.50/-
0140 1087 2674 3984 5603 7381 9479
0205 1243 2767 4092 5738 7451 9504
0253 1358 2778 4150 5749 7485 9509
0301 1468 2878 4571 5917 7681 9522
0389 1500 2940 4618 5922 7712 9657
0490 1520 3095 4649 6037 7887 9660
0556 1571 3212 4829 6172 8416 9679
0615 1728 3262 4988 6316 8538 9800
0709 1831 3297 5023 6498 8662 9861
0741 1851 3299 5053 6601 8706 9898
0744 1909 3336 5162 6636 8798
0790 1931 3521 5225 6720 9072
0836 2036 3659 5302 6931 9395
0856 2050 3782 5358 6993 9407
1016 2317 3849 5563 7173 9462

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 371716
2nd Prize Rs.7000/- 84854
3rd Prize Rs.3500/-
05073 06741 17002 24762 44022
80565 83657 87514 96413 98247
4th Prize Rs.200/-
1749 2960 3212 5459 6857 7257 7926
8420 8658 9170
5th Prize Rs.100/-
0317 2626 2794 5706 5718 7027 7600
7968 8076 8436
6th Prize Rs.50/-
0044 2414 3641 5585 6782 7990 9191
0807 2423 3766 5608 6909 8006 9270
0866 2487 3912 5623 6943 8078 9279
1142 2499 4005 5704 7023 8278 9364
1150 2601 4114 5816 7223 8316 9378
1160 2651 4187 5937 7236 8343 9424
1222 2706 4440 6004 7304 8359 9572
1226 2841 4472 6016 7319 8366 9643
1446 2987 4632 6196 7560 8582 9939
1633 3123 4798 6234 7592 8831 9992
1715 3133 4836 6307 7723 8947
1881 3224 4871 6494 7737 9083
2152 3355 5297 6502 7738 9093
2164 3368 5475 6596 7741 9128
2357 3381 5555 6671 7742 9157

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:01/11/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 944333
2nd Prize Rs.7000/- 39873
3rd Prize Rs.3500/-
25216 34574 45374 45403 49403
73318 90729 91664 93064 97118
4th Prize Rs.200/-
1062 2303 2974 5614 5631 5893 6172
6822 7370 8115
5th Prize Rs.100/-
0263 0755 1445 1806 4267 4918 5134
6165 6874 7757
6th Prize Rs.50/-
0277 1405 2675 3564 5058 7098 9279
0431 1480 2682 3872 5283 7129 9292
0465 1523 2727 3873 5289 7215 9313
0505 1625 2783 3898 5494 7281 9315
0584 1818 2893 3934 5542 7531 9349
0594 1903 2963 3986 5551 7613 9466
0642 1990 2966 4018 5572 7896 9478
0668 2037 2968 4239 5770 8077 9814
0787 2117 3134 4276 5785 8138 9844
1034 2149 3188 4378 5809 8452 9957
1061 2318 3248 4477 5964 8513
1067 2402 3312 4480 5998 8557
1138 2544 3329 4634 6098 9105
1193 2587 3340 4866 6232 9107
1233 2649 3440 4905 6254 9135

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 347982
2nd Prize Rs.7000/- 67234
3rd Prize Rs.3500/-
12438 21573 28207 30550 39581
42340 49076 58648 62776 85942
4th Prize Rs.200/-
0689 1118 1809 2962 3414 4690 6349
6556 6916 7342
5th Prize Rs.100/-
0582 2237 3227 3772 4230 5162 6987
7541 9700 9876
6th Prize Rs.50/-
0010 1239 3027 4641 6505 7950 9390
0087 1371 3231 4723 6596 8150 9495
0199 1482 3487 4779 6629 8181 9798
0277 1500 3575 4942 6861 8572 9805
0291 1673 3765 5056 6914 8599 9829
0315 1675 3790 5411 6921 8632 9843
0411 1704 3812 5514 6937 8678 9865
0447 1943 3834 5516 7147 8736 9918
0463 2064 3932 5566 7335 8761 9924
0598 2284 4078 5696 7408 8781 9954
0677 2380 4080 5769 7596 8789
0678 2454 4340 6044 7762 8864
0796 2697 4412 6084 7900 8975
0877 2797 4597 6333 7913 9200
0972 2825 4615 6499 7914 9255

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:01/11/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 624327
2nd Prize Rs.7000/- 33116
3rd Prize Rs.3500/-
02570 03568 38908 39090 69669
75460 80197 83062 84796 94242
4th Prize Rs.200/-
1207 1947 3543 4662 5550 5964 6179
6690 6939 8091
5th Prize Rs.100/-
1105 1226 1232 2646 3428 3472 5413
9502 9599 9800
6th Prize Rs.50/-
0160 1467 3529 4641 6448 7306 9392
0184 1502 3573 4684 6498 7589 9395
0204 1505 3660 4723 6550 7631 9402
0292 1538 3691 4762 6615 7747 9414
0577 1789 3766 4800 6636 7799 9465
0585 1805 3781 4876 6655 7811 9545
0593 1913 3810 5281 6673 7998 9657
0708 2114 3952 5500 6686 8088 9716
0892 2320 4010 5672 6727 8168 9792
0997 2469 4024 5753 6771 8250 9811
1009 2881 4048 5944 6786 8295
1076 2988 4241 5983 6816 8492
1263 3179 4366 6308 6988 8714
1275 3265 4474 6430 7008 9012
1327 3339 4612 6443 7200 9319

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 236308
2nd Prize Rs.7000/- 46740
3rd Prize Rs.3500/-
09064 20789 46115 49720 62270
70735 74464 75903 76291 85801
4th Prize Rs.200/-
1039 1705 4350 5745 6120 6307 6520
7374 7931 8615
5th Prize Rs.100/-
1419 1420 3749 6202 6850 6972 7913
8868 8991 9113
6th Prize Rs.50/-
0056 1618 3111 4597 6568 8030 9199
0182 1681 3112 4681 6966 8086 9259
0494 1712 3253 4744 6981 8151 9308
0535 1834 3257 4983 7132 8272 9359
0637 1992 3262 5052 7231 8331 9369
0661 2058 3291 5616 7238 8519 9520
0898 2144 3299 5673 7261 8521 9740
1196 2183 3346 5836 7318 8605 9776
1340 2210 3470 5845 7470 8637 9801
1393 2257 3533 5953 7686 8777 9812
1411 2765 3591 6116 7755 8875
1437 2841 3677 6290 7785 8940
1546 2850 4281 6427 7861 9024
1582 2882 4384 6447 7999 9101
1593 3099 4446 6523 8019 9169

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:01/11/23

SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 948237
2nd Prize Rs.7000/- 83157
3rd Prize Rs.3500/-
15605 26528 37702 48432 59112
61225 61807 72648 83811 94319
4th Prize Rs.200/-
0531 0600 1114 1770 2756 4275 8998
9037 9082 9344
5th Prize Rs.100/-
0969 2354 3753 3940 4251 5287 5642
7461 8417 9708
6th Prize Rs.50/-
0054 1468 2964 4358 5724 7493 8518
0116 1602 2996 4439 5751 7537 8572
0137 1642 3081 4466 6127 7586 8831
0182 1655 3201 4498 6183 7666 8855
0269 1805 3229 4590 6232 7759 8987
0305 1810 3278 4699 6312 7877 9060
0351 1858 3316 4896 6471 7927 9164
0384 1914 3318 4944 6511 8011 9433
0464 2028 3366 5057 6567 8032 9516
0692 2195 3750 5093 6569 8130 9877
1012 2413 3946 5300 6644 8349
1055 2497 4214 5315 6716 8398
1129 2708 4225 5398 7003 8408
1227 2782 4280 5423 7170 8461
1313 2790 4285 5520 7395 8485

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 558885
2nd Prize Rs.7000/- 69669
3rd Prize Rs.3500/-
14235 25431 36600 47247 47686
58473 69458 71689 82321 93275
4th Prize Rs.200/-
2322 2504 3408 3827 7929 7955 8866
9285 9433 9683
5th Prize Rs.100/-
0665 1404 2803 2829 4862 5077 6902
6978 9284 9814
6th Prize Rs.50/-
0014 1575 2913 4228 5765 7229 8642
0377 1761 3003 4237 5862 7374 8806
0416 1777 3091 4608 5878 7572 8987
0429 1824 3384 4611 5891 7606 9037
0575 1849 3493 4622 6151 7610 9111
0633 1869 3531 4638 6237 7840 9129
0648 1917 3554 4648 6309 8055 9194
0771 1924 3625 4977 6418 8094 9685
0829 1929 3741 5025 6434 8109 9726
0832 1941 3785 5262 6441 8162 9770
0857 2104 3850 5283 6541 8316
0938 2154 3931 5409 6818 8336
1092 2256 3943 5474 6884 8406
1150 2396 4121 5618 7036 8425
1226 2622 4125 5716 7093 8500





వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్, అచీవ్‌మెంట్ అవార్డుల గ్రహీతలతో గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం జగన్, వైఎస్ విజయమ్మ

# కళలకు పెద్దపీట

>>మన రంగస్థలానికి, మన అభ్యుదయవాదానికి, మన హేతువాదానికి, సాటి మనుషులకు చేస్తున్న సేవలకు ఇలా పలు రంగాల్లో విశిష్టసేవలందిస్తున్న గొప్ప వ్యక్తులకు ఈ ఏడాది మన వారసత్వానికి తమకు భూజాల మీద మోసిన వారు.వీరంతా మనజాతి సంపద,ఈ రోజు సమాజం ఇచ్చిన గుర్తింపు ఆధారంగా ఇచ్చిన గుర్తింపు ఆధారంగా వారంతా అవార్డులు అందుకుంటున్న వారేనన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్స వాల్లోభాగంగా బుధవారం స్థానిక ఎ1 కన్వెషన్ హాలులో వరుసగా మూడవ ఏడాది వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు (జీవనసాఫల్య), అచీవ్‌మెంట్ (సాఫల్య) అవార్డుల ప్రధానోత్స వకార్యక్రమం జరి గింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్‌తో కలిసి ఈ అవార్డులను సిఎం జగన్మోహనరెడ్డి ఆయా రంగాల్లో ప్రతిభావంతులకు అందజేసారు, వివిధ రంగాల్లో విశేష సేవలు చేసిన 27మందికి ప్రభుత్వం అవార్డులను ప్రకటించింది.వారికి 23మందికి జీవనసాఫల్య అవార్డులను, మిగిలిన వారికి సాఫల్య పురస్కారాలను వీరిలో నలుగురికి సాఫల్య అవార్డులకు,23 మంది జీవన సాఫల్య అవార్డులకు ఎంపికయ్యారు. అన్ని రంగాల్లో లబ్ధప్రతిష్టుల వ్యక్తిగత అభ్యర్ధన, జిల్లా కలెక్టర్లు నామినేషన్స్ చేసిన నామినేషన్స్ ద్వారా ఎంపిక చేసారు వ్యవసాయరంగంలో పంగి వినీత(సాఫల్య పురస్కారం) వైవి మల్లారెడ్డి అనంతపురంలు కళలు,సాంస్కృతిక రంగంలో శ్రీకాకుళంకు చెందిన రంగస్థల కళాకారుడు యడ్లగోపాలరావు, తిరుపతికి చెందిన కలంకారీ కళాకారుడు తలిసెట్టి మోహన్, బాపట్లకు చెందిన హరికథా కళాకారుడు కోట సచ్చిదానందశాస్త్రి, శ్రీకాకుళంకు చెందిన తప్పెటగుళ్ళు కళాకారుడు కోస సన్యాసి,కాకినాడు ఉప్పాడ హ్యాండ్‌లూమ్స్‌కు, కృష్ణా జిల్లాకు చెందిన ప్రఖ్యాత చిత్రకారుడు ఎస్వీ రామారావు, నేపథ్యగాయని రావు బాలసరస్వతి,ప్రకాశం జిల్లాకు చెందిన చిత్రకారుడు, రచయిత తల్లావర్జుల శివాజీ,అనంతపురానికి చెందిన చింగిచెర్ల కృష్ణారెడ్డి, ప్రకాశం జిల్లాకు చెందిన నాదస్వరం దంపతులు కలీసాహెబ్ మహబూబ్,షేక్ మహబూబ్ దంపతులకు జీవన సాఫ్యల పురస్కారాలు లభించాయి. తెలుగు భాష- సాహిత్యంలో ఖదీర్‌బాబు, మహెజబీన్‌లకు సాఫల్య,బేతవోలు రామబ్రహ్మం, నామిని సుబ్రహ్మణ్యనాయుడు, అట్టాడ అప్పలనాయుడులకు జీవన సాఫల్యపురస్కారాలు లభించాయి. క్రీడల్లో కరణం మల్లేశ్వరి, పుల్లెల గోపీచంద్‌లకు, వైద్యరంగంలో ఇండ్ల రామసుబ్బారెడి (మానసిక వైద్యం) ఇసి వినయ్‌కుమార్‌రెడ్డి(ఇఎన్‌టీ)లకు. మీడియా రంగంలో గోవిందరాజు చక్రధర్, హెచ్చార్కే,సమాజసేవలో బెజవాడ విల్సన్, శ్యాంమోహన్, విజయవాడ నిర్మల హృదయభవన్, గోపరాజు సమరంలకు జీవన సాఫల్య అవార్డులు లభించాయి. వీరందరికి అవార్డులను నవంబర్1న విజయవాడలో రాష్ట్ర అవతరణ దినోత్స వాల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్ స్వయంగాఅందజేసారు. జీవన సాఫల్య పురస్కారంగా అవార్డికి రూ.10లక్షలు, జ్ఞాపిక,ఇతరాలు సాఫ్యల పురస్కార గ్రహీతకు రూ.5లక్షల అవార్డు, జ్ఞాపిక ఇతరాలు అందజేస్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాననీయ గవర్నర్,తన అమ్మ (శ్రీమతి వైఎస్ విజయమ్మ), ఎందరో మహానుభావుల మధ్య, సామాన్యులుగా ఉన్న అసామాన్యులు మధ్య సమయం గడుపుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

ఎందరో మహానుభావులు అందరికి వందనాలంటూ సభికులకు సిఎం జగన్ అభినందనలను తెలిపారు. తన తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున, తెలుగు జాతి తరపున అందరికి వందనాలన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.దేశ అత్యున్నత అవార్డుల తరహాలోనే ఇకపై ఏటా జీవన సాఫల్య,సాఫల్య అవార్డులు ఇస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వం ఏటా వివిధ రంగాల్లో గొప్పవారిని, మంచివారిని దేశంలోని అత్యున్నత అవార్డులైన పద్మశ్రీ, పద్మభూషణ్, భారతరత్న వంటి అవార్డులిచ్చి సత్కరిస్తుందన్నారు. మనందరి ప్రభుత్వం కూడా ఇటువంటి కార్యక్రమమే చేపట్టిందన్నారు. రాష్ట్రంలో జాతీయ స్థాయి అవార్డులు కూడా ఇస్తే బాగుంటుందని పలు సూచనలు ఇచ్చిన నేపథ్యంలో వైఎస్సార్ అవార్డులను నెలకొల్పడం జరిగిందన్నారు. డా. వైఎస్సార్ రాజశేఖరరెడ్డి నిండైన తెలుగు దనంతో కూడిన హుందాతో వ్యక్తిత్వమన్నారు. మహానేత, నాన్నగారు డాక్టర్ వైఎస్సార్ పేరు చెబితే అందరికి కొన్ని విషయాలు గుర్తుకు వస్తాయన్నారు.. నిండైన తెలుగుదనం తన పంచకట్టులో కనిపిస్తుందన్నారు. వ్యవసాయం మీద మమకారం తన ప్రతి అడుగులోను కనిపిస్తుందన్నారు.. గ్రామం, పల్లెల మీద పేదల అభిమానం కూడా తనను చూస్తూనే కనిపిస్తాయి. ప్రతి ఒక్కరిని పెద్ద చదువులు చదివించాలన్న తపన, ప్రతి ఒక్కరి ప్రాణాన్ని నిలబెట్టాలన్నారు. ఆరాటం ఇవన్నీ కూడా నాన్నని చూస్తేనే కనిపించే విషయాలన్నారు.ఆయన ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన మహామనిషి అన్నారు.మీ అందరి కుటుంబ సభ్యుడిగా, మీ వాడిగా తెలుగుజాతిలో మాణిక్యాలను, మకుటాలను, మహానుభావుల్ని ఈ రకంగా సత్కరించడాన్ని దేవుడు నాకిచ్చిన అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సందర్భంగా మీ అందరికి మరొక్కసారి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను అని సిఎం వైఎస్ జగన్ తన ప్రసంగం ముగించారు. సిఎం జగన్ తల్లి,దివంగత వైఎస్సాఆర్ సతీమణి వైఎస్ విజయమ్మ, మంత్రులు ఆర్కే రోజా,ఉషాశ్రీచరణ్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, రజత్‌భార్గవ్,రాష్ట్ర ప్రభుత్వ కమ్యూనికేషన్స్ సలహాదారులు జీవీడీ కృష్ణమోహన్,ఐఅండ్‌పీఆర్ కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గాజాలో బహుళజాతి దళాలు

>>ఆయన ఇజ్రాయెల్ రావడం ఇది రెండోసారి. గాజాలో పోరాటం ఉగ్రరూపం దాల్చింది. ఇజ్రాయెలీ దళాలకు,హమాస్ మిలిటెంట్లకు మధ్య తీవ్ర ఘర్షణ జరిగిన విషయం విదితమే. ఉత్తర గాజా సొరంగాలను సైన్యం ధ్వంసం చేసింది. దీంతో పాటు వైమానిక దాడులూ కొనసాగుతున్నాయి. భూతల దాడుల సందర్భంగా జరిగిన ఘర్షణలో ఇద్దరు ఇజ్రాయెల్ సైనికులు మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు. గడచిన 24 గంటల్లో 300 వైమానిక దాడులు జరిగాయి. గాజా నగర శివార్లలోని జబాలియాలో శరణార్థ శిబిరం ఉన్న అపార్ట్‌మెంటుపై బాండుదాడి జరిగింది. ఈ ఘటనలో 50 మంది మరణించగా వందల మంది గాయపడ్డారు.

# క్షమాపణ చెప్పాలి

>> దంగా ఉందన్నారు. ఒక దొంగ వెళుతుంటే మిగిలిన దొంగలంతా ఆ దొంగ వెనకాల పడి వెళ్లినట్లుగా నిన్నటి దృశ్యాలు ఉన్నాయని డిప్యూటీ సిఎం కొట్టు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలుగుదేశం నాయకులకు ఎంతసేపు కేసులు నుంచి ఎలా బయటపడాలనే ఆలోచన తప్ప ప్రజల గురించి ఆలోచించే సమయం గానీ, స్వాతంత్ర్య సమరయోధులు, అమర జీవులు, త్యాగధనుల గురించి పట్టించుకునే తీరిక లేదని విమర్శించారు. తెలుగుజాతి ఉన్నంత కాలం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతి అజరామరంగా ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ ముప్పిడి సంతపకుమార్, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, దృశ్య కళల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మానికొండ వెంకటేశ్వరరావు, ఏఎంసి డైరెక్టర్లు గార్లపాటి వీరకుమార్, నున్న శ్రీనాగలక్ష్మి, తాడేపల్లిగూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవల్లి చెన్నా నాగేంద్రరావు, ప్రధాన కార్యదర్శి మండా బ్రహ్మాజీ, కోశాధికారి నున్న బాలత్రిపుర సుందరరావు, ఏకాంబరేశ్వరరావు, పులవర్తి నరసింహారావు, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు ఆలపాటి అచ్యుతలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పొన్నగంటి స్వర్ణకాంతి తదితరులు పాల్గొన్నారు.

# వణుకు మొదలు

>> స్సార్సీ నేతలు ఎందుకు వణుకుతున్నారని అన్నారు.. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి 52 రోజులు జైల్లో నిర్బంధించారని, బెయిల్ రాకుండా అనేక కుట్రలు చేశారని విమర్శించారు.. స్కిల్ కేసులో చంద్రబాబును అరస్టు చేసి ఇన్ని రోజులైనా ఒక్క ఆధారం సేకరించలేకపోయారని అన్నారు.. ఇపుడు మద్యంలో అక్రమాలంటూ చంద్రబాబుపై మరో అక్రమ కేసు పెట్టారన్నారు.. ప్రజా బలం ఉన్న నాయకుడు చంద్రబాబు అని, ఎన్ని కేసులు పెట్టినా టిడిపి జెండా దారంలోని నూలుపోగును కూడ పీకలేరన్నారు. మరో 5నెలల తర్వాత వైఎస్సార్సీ నేతల్ని ప్రజలు రాష్ట్రంనుంచి తరిమి కొట్టడం ఖాయమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో బాబు

>> కారు. టిడిపి నాయకులు,ఐటీ ఉద్యోగులు భారీగా తరలివచ్చారు. జై బాబు,జైజై చంద్రబాబు అంటూ నినాదాలతో హోరెత్తించారు. నిజమైన లీడర్,లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన విజనరీ అంటూ విమానాశ్రయం ప్రాంతం దద్దరిల్లేలా నినాదాలుచేశారు. వుయ్ ఆర్ విత్ చంద్రబాబు, మేముసైతం బాబుకోసం, సైకో పోవాలి, సైకిల్‌రావాలిఅంటూ ఐటీఉద్యోగులు గర్జన చేశారు. భారీ ఎత్తున అభిమానులు, కార్యకర్తలు వెంట రాగా బేగంపేట ఏయిర్ పోర్టు నుంచి కార్లు,బైకులు వాహనాల శ్రేణుల మధ్య ఊరేగింపుగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.

## కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తే.. జైలు నుంచే పరిపాలన : సౌరభ్ భరద్వాజ్

**న్యూఢిల్లీ,నవంబర్1:** ఢిల్లీ మద్యాం కుంభకోణం కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ని ఈడి అరెస్ట్ చేస్తే. ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం జైలునుంచే పని చేస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ అన్నారు.కేజ్రీవాల్‌నుఅరెస్ట్ చేస్తారన్న వార్తల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నవంబర్ 2న ఈడీ అధికారుల కేజ్రీఆల్‌ని అరెస్ట్ చేయాలని చూస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా విచారణ కోసంరేపు ఉదయం రావాలని ఈడీ అధికారులు ఆదేశించినట్లు తెలిపారు. కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం అరెస్టు చేసే అవకాశం ఉందని ఆప్ మంగళవారం ఆందోళన వ్యక్తం చేసింది. మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ , మరో ఇద్దరు సీనియర్ నేతలు ఇప్పటికే జైలులోఉన్నారు. కేజ్రీవాల్ జైలుకు వెళితే పార్టీ వ్యూవహం ఏంటంటే ప్రశ్నకు స్పందించిన భరద్వాజ్ అంతర్గతంగా చర్చించి నేతలు భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తారని చెప్పారు. పార్టీ నేతలంతా జైలులో ఉంటే, అప్పుడు, ప్రభుత్వం పార్టీ జైలునుంచి పనిచేస్తాయి. బిజెఇ కోరుకుంటోంది అదే. ఉచిత విద్య, ఉచిత నీరు, ఆసుపత్రులు, మొహల్లా క్లినిక్‌లు నిలిపివేయాలని వారు కోరుకుంటూన్నరు. అయితే అరవింద్ కేజ్రీవాల్ ఎట్టిపరిస్థితుల్లో బిజెపి కుట్రలు సాగనివ్వరు. బీజేపీకు ఎవరు అడ్డంగాఉన్న వాళ్లను ఏదో విధంగా జైలుకు పంపుతారు. ఢిల్లీ విద్యాశాఖమంత్రి అతిషి మాట్లాడుతూ బిజెపి కూటమి నేతల అరెస్టులే టార్గెట్‌గాపనిచేస్తోంది. జార్ఖండ్ ముఖ్య మంత్రి హేమంత్ సోరెన్ ఓడించలేకపోయారు కాబట్టి వారు ఆయన్ను తరువాతి టార్గెట్ చేస్తారు. తదనంతరం కేరళ సిఎం పినరాయి విజయన్, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చేస్తారు అని ఆరోపించారు. ఢిల్లీ మద్యపానం కేసుకు సంబంధించి ఏప్రిల్ 16 కేజ్రీవాల్‌ను సీబీఐ ప్రశ్నించింది. అప్పటి నుంచి అప్పటినుంచి ఆరోపణలు ఎదుర్కొంటున్న చాలామందినేతలు అరెస్టుఅయ్యారు

## వారం - వర్జ్యం

తేది : 02-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
పంచమి రా.9.52, మృగశిర ఉ.7.54,
వ.మ.1.28-3.10,
దు.ఉ.9.56-10.42
2) మ.2.31-3.17
శుభసమయం ఉ.5.30-5.50, స్వాతి కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వారఫలం

**మేషం :** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి. వస్తు లాభం.

**వృషభం :** సంఘంలో గౌరవం లభిస్తుంది. పలుకుబడి పెరుగుతుంది. వాహన సౌఖ్యం.

**మిథునం :** కాంట్రాక్టులు దక్కుతాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**సింహం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**కన్య :** నూతన విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు

**తుల :** ముఖ్య నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఆప్తులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**వృశ్చికం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు పొందుతారు. సభలలో పాల్గొంటారు.

**ధనుస్సు :** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**మకరం :** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తీరి ఊరట చెందుతారు. వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కుంభం :** గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. రాజకీయ ప్రచారాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎందరో త్యాగాల ఫలితం ఎపి ఆవిర్భావం

## స్వాతంత్ర్యయోధులు, సాహితీవేత్తలకు పుట్టినిల్లు ఎపి: గవర్నర్ నజీర్



వైఎస్సార్ సాఫల్య అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న గవర్నర్ జస్టిస్ నజీర్

**విజయవాడ, నవంబరు1, ప్రభాతవార్త ప్రతినిధి:** త్యాగధనులు, స్వాతంత్ర్య సమరయోధులు, సాహిత్యవేత్తలు, కళాకారులకు ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అనేకమంది కళాకారులు ఉన్నారన్నారు. ఎన్నో కళలు ఉన్నాయన్నారు. జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు తదితరుల త్యాగాలు మరువలేని వన్నారు. మధురమైన తెలుగు భాష కలిగిన ఆంధ్రప్రదేశ్ ప్రజల సంస్కృతి, సంప్రదాయం ఎంతో విశిష్టత కలిగినవన్నారు. వైఎస్సార్ జీవన సాఫల్య, వైఎస్సార్ సాఫల్య అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ తెలుగువారి కీర్తి ప్రతిష్టలు ఎల్లలు దాటాయన్నారు. ఆయా శతాబ్దాల్లో తెలుగు రాజులు సాగించిన వీరోచిత పాలన, పరాయిదేశాల వారిని ఎదుర్కొన్న ఘటనలు మరువలేనివన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకోసం ఎందరో మహానుభావులు త్యాగాలు చేసారన్నారు.

వారి త్యాగాలకు తగినట్లుగా, వారు ఆశించిన రీతిగా ప్రభుత్వం రాష్ట్రాభ్యున్నతికి కృషి జరుగుతుందన్నారు. రాష్ట్రావతరణకు సుదీర్ఘకాలం అమరణ దీక్షను చేసి అశువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అమరత్వం స్ఫూర్తిదాయమన్నారు. వైద్య వృత్తిని చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విశేష కృషిచేసారన్నారు. ఆయన వ్యవసాయం, విద్యారంగాల అభ్యున్నతికి చేపట్టి అమలుచేసిన కార్యచరణ ఎన్నటికి మరువలేనిదన్నారు. ఆరోగ్యశ్రీ, 108 అత్యవసరవైద్యసేవల కార్యక్రమం మరువలేనివన్నారు. ఆయన జలయజ్ఞం కార్యక్రమంద్వారా సాగునీటి వనరుల ఏర్పాటుకు అంకితభావంతో కృషి చేసారన్నారు. ఆయన పేరిట వివిధ రంగాల్లో అసమాన సేవలు అందించిన వారికి పురస్కారాలను, నగదు బహుమతిని అందించడం అభినందనీయమన్నారు. ఈ అవార్డులు అందుకున్న వారందరికి అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఆయా రంగాల్లో ఎంతో కాలం నుంచి గుర్తింపు పొందని వివిధ రంగాలకు చెందిన విశిష్ట వ్యక్తులను ప్రభుత్వం ఇప్పుడు గుర్తించడం అభినందనీయమన్నారు.

రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సంక్షేమాన్ని అందించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ వేదికపై నుంచి వైఎస్సార్ జీవన సాఫల్య, సాఫల్య అవార్డులను పొందిన వారికి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అవా ర్డులను అందజేసారు. రాష్ట్రంలో విద్యా, వైద్య, వ్యవసాయ రంగాల్లో అనేక సంస్కరణలను చేపట్టి నట్లు తెలిపారు, రాష్ట్రంలో పాలనా సౌలభ్యంకోసం 26 జిల్లాలు చేసామన్నారు. 76 రెవెన్యూడివిజన్లు 108 పోలీస్ సబ్‌డివిజన్లు ఏర్పాటు చేసారు. గవర్నర్ ప్రసంగానికి ముందు సభావేదికపై నున్న అమరజీవులు పొట్టి శ్రీరాములు, వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలకు నివాళులర్పించారు. రాజ్‌భవన్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ కార్యక్రమాల్లోను గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాముల చిత్రపటానికి నివాళిని అర్పించారు.

# తిరుమల సమాచారం



## తాతయ్యగుంట గంగమ్మకు పురందేశ్వరి సారె

**తిరుపతి, నవంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి బుధవారం ఉదయం తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మకు సారేను సమర్పించారు. లోకం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అధ్యక్షురాలుగా నియమితులైనఆమె తొలిసారిగా బుధవారం తిరుపతికి చేరుకున్నారు.

తిరుపతి పుణ్యక్షేత్ర నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మకు పసుపు, కుంకుమ, పట్టుచీర, పూలు, పండ్లు, గాజులు తీసుకుని సారేను భక్తితో తలపై పెట్టుకుని ఆలయం వద్దకు విచ్చేశారు. బిజెపి తిరుపతి జిల్లా నాయకులు గుండాల గోపీనాధరెడ్డి, డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు, పొనగంటి భాస్కర్, తొండమ నాటి సుబ్రమణ్యంరెడ్డి , ఆలయ వర్గాలు స్వాగతం పలికాయి. అనంతరం సారేనె తలపై పెట్టుకుని గంగమ్మ ఆలయంలోనికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు. ఆలయ వర్గాలు గంగమ్మదర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సిఐడి చీఫ్, ఎఎజిపై హైకోర్టులో పిటిషన్

### విచారణ వచ్చే వారానికి వాయిదా



**విజయవాడ, నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సిఐడి చీఫ్ సంజయ్, అదనపు ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డిపై చర్యలకు ఆదేశించాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. స్కిల్ స్కామ్ కేసు దర్యాప్తులో ఉండగా ప్రెస్‌మీట్లు పెట్టారంటూ తెలుగుదేశం సానుభూతి పరునిగా ఉన్న ఒక స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు సత్యనారాయణ ఎపి హైకోర్టులో పిటిషన్ వేసారు. ప్రెస్‌మీట్లు పేరుతో ప్రజాధనం దుర్వినియోగంచేసారని ఆయన తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. ఆర్టీఐ ద్వారా వివరాలు అడిగినా ఇవ్వట్లేదని తెలిపారు. కోర్టు అనుమతితో మరో సారి ఆర్టీఐ ద్వారా వివరాలు అడగాలని, ప్రజాధనం ఎంతవృధా అయిందో తెలపాలని హైకోర్టు ఆదేశించింది. అనంతర తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం వచ్చే వారానికి వాయిదా వేసింది. చంద్రబాబు స్కిల్ స్కామ్‌లో చోటు చేసుకున్న పరిణామాలపై సిఐడి చీఫ్ సంజయ్, ఎఎజి పొన్నవోలు సుధాకరరెడ్డి జాతీయ మీడియాకు ఢిల్లీలో ప్రెస్‌మీట్ పెట్టి వివరించారు. దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ అంశంపై సిఐడి ఎపి హైకోర్టులో కౌంటరు దాఖలు చేయాల్సి వుందని సమాచారం!

## పురాతన మండపాలను తొలగిస్తే ఊరుకోం

### పురావస్తుశాఖ అనుమతి తప్పదంటున్న పురందేశ్వరి

**తిరుపతి, నవంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం కొన్నివందల సంవత్సరాలనాటి పురాతన మండపాలను ఇష్టానుసారంగా తొలగిస్తోందని, పురావస్తుశాఖ అనుమతిలేకుండా తొలగించడం మంచిదికాదని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ధ్వజమెత్తారు. ఇప్పటికే టిటిడి పురాతన నిర్మాణాలను తొలగించిందని మండిపడ్డారు. గతంలో తిరుమలలోని పార్వేటి మండపాన్ని తొలగించి యధావిధిగా నిర్మిస్తామని చెప్పారని, ఆ తరువాత ఇష్టానుసారంగా నిర్మించారని విమర్శించారు.

ఇప్పుడు అలిపిరిలో మండపాన్ని తొలగిస్తామని చెబుతున్నారని, 75సంవత్సరాలు పూర్తిచేసుకున్న మంటపాలను తొలగించాలంటే కేంద్రపురావస్తుశాఖ అనుమతి, పర్యవేక్షణ తప్పనిసరి అని చెప్పారు. అలిపిరి మంటపాన్ని 500 సంవత్సరాల క్రిందటే నిర్మించారని, దాన్ని ఏమిచేయాలన్నా పురావస్తు శాఖ అనుమతి తీసుకోవాలని అన్నారు. ఇష్టానుసారం వ్యవహరిస్తే బిజెపి చూస్తూ ఊరుకోదని, ప్రతిఘటిస్తుందని హెచ్చరించారు. బుధవారం ఉదయం రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలుగా తొలిసారి అలిపిరి వద్ద మండపాన్ని సందర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. అనంతరం తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరయ్యారు.

## బెయిలు షరతుల ఉల్లంఘనపై రేపు హైకోర్టు తీర్పు

**విజయవాడ, నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు మధ్యంత బెయిల్ షరతులు ఉల్లంఘించారన్న అంశంపై సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై ఏపీ :హైకోర్టు లో బుధవారం విచారణ ముగిసింది. నేడు ఈ అంశంపై వాదోపవాదాలు విన్న ఏపీ హైకోర్టు ఈ అంశంపై శుక్రవారం(ఈ నెల3న) తీర్పు వెలువరించనున్నట్లు తెలిపింది. మధ్యంతర బెయిల్ మంజూరు సమయంలో హైకోర్టు విధించిన షరతులను అనుసరించి చంద్రబాబు మీడియాతో మాట్లాడటంపై సిఐడి హైకోర్టు న్యాయమూర్తి ఎదుట అభ్యంతరం తెలిపింది. ఇందుకు సంబంధించి సిఐడి న్యాయవాదులు కోర్టుకు వీడియో క్లిపింగ్‌లు అప్పగించారు. కోర్టు ఆర్డర్ ఉన్నా మీడియాతో మాట్లాడారని ధర్మాసనం దృష్టికి తీసుకుని వచ్చారు. ర్యాలీలు నిర్వహించవద్దని కోర్టు ఆదేశాలున్నా, రాజమహేంద్రవరం నుంచి 13గంటల పాటు ర్యాలీగా విజయవాడ వచ్చారని కోర్టుకు తెలిపారు. అయితే చంద్రబాబుకు మాట్లాడే పౌరహక్కు ఉందని ఆయన తరపు న్యాయవాదుల వాదించారు. సిఐడి చెబుతున్న షరతులు ఆయన హక్కులుగా హరించేవిగా ఉన్నాయన్నారు.

## శివయ్య సన్నిధిలో సంకటహార చతుర్థశి పూజలు

### అంజంజి వినాయకునికి హోమాలు, అభిషేకాలు



అంజంజి వినాయకుని ఆలయం వద్ద హోమాల్లో పాల్గొన్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, నవంబరు 1 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఒక్కొక్క దేవునికి ఒక్కొక్క రోజు ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మహిమాన్వితుడైన అంజంజి వినాయకుని ఆలయం వద్ద ప్రతి నెల సంకటహార చతుర్థశి పూజలసందర్భంగా ప్రత్యేకంగా హోమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఆలయంలో 'సంకటహార చతుర్థశి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం ఎదురుగా భారీ ఎత్తున హోమాలు ఏర్పాటు చేసారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో గతంలో సంకట హార చతుర్థశిపూజల్ని ఆలయంవరకు నిర్వహించే వారు. అయితే శ్రీకాళహస్తీశ్వరాయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత భక్తులమనోభావాలకు అనుగుణంగా పలు పూజలు, సేవలను ఆర్జిత సేవలకు ప్రకటించి భక్తులు పూజలు జరుపుకునే అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో ప్రతి నెల నిర్వహించే సంకటహార చతుర్థశిని ఆర్జిత సేవగా ప్రకటించి భక్తులకు భాగస్వామ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేదపండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంజంజివినాయక ఆలయం ప్రసిద్ధి చెందినది. శ్రీకాళహస్తిని సుమారు 35 సంవత్సరాల పాటు పరిపాలించిన పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో మొదటి పూజలు నిర్వహించిన తరువాత ప్రచారం చేపట్టేవారు. ఈ నేపథ్యంలో ఈ ఆలయానికి ఎంతో ప్రాశస్త్యం వచ్చింది. ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత సంకట హార చతుర్థశి పూజలను అర్జిత సేవగానే కాకుండాభారీ ఎత్తున హోమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం పూజల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తో పాటు సభ్యులు రమాప్రభ, శ్రీదేవి ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి, అర్చకులు గోవిందశర్మ, సురేష్‌శర్మ, భాస్కర్ ముదిరాజ్, వెంకటసుబ్బయ్య, ఆలయాధికారులు పాల్గొన్నారు.

## చాలా సంతోషంగా ఉంది - రాఘవేంద్రరావు ట్వీట్

**అమరావతి, నవంబరు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** కొన్ని కోట్ల మంది గుడ్ విషెస్, ప్రేయర్స్‌తో బయటకు వచ్చినందుకు సంతోషంగాఉందంటూ ప్రముఖ సినీ దర్శకుడు కె.రాఘవేంద్రరావు టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నుద్దేశించి బుధవారం ట్వీట్ చేశారు. భగవంతుడు మీకు మంచి ఆరోగ్యం, ఆయుష్షు ఇవ్వాలని కోరుకుంటూ నూతన ఉత్సాహంతో మీతో కలిసి అడుగు ముందుకు వేయటానికి సిద్ధంగా ఉన్నామంటూ రాఘవేంద్రరావు ట్వీట్ చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## పద్మావతి అమ్మవారికి మంత్రి చెల్లుబోయిన తులాభారం



**తిరుపతి, నవంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారికి బుధవారం సాయంత్రం రాష్ట్ర సమాచార పౌరసంబంధాల, వెనుకబడిన తరగతుల శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తులాభారం మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం తిరుచానూరుకు చేరుకున్న మంత్రి అమ్మవారి ఆలయం వద్ద టిటిడి ఆలయ ఎఇఒ రమేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్ స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని తులాభారం మొక్కులు తీర్చుకున్నారు. మంత్రితో బాటు తిరుపతి జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి బాలకొండయ్య, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి కృష్ణయ్యఉన్నారు. అనంతరం తిరుమలకు వెళ్లారు.

## మద్యం సొమ్ము ఖజానాకా! తాడేపల్లికా?

### టిడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు డిమాండ్



**అమరావతి, నవంబరు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి కుట్రతో, కక్షసాధింపుతో చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపారని, ఆ కేసుని నిరూపించలేక, ఇటుప్రజల్లో, అటు న్యాయస్థానంలో తీవ్రంగా అవమానపడ్డారని టిడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశిరావు పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై బయటకు వస్తారని ముందే పసిగట్టిన జగన్, టిడిపి అధినేతపై మొన్నటికి మొన్న హడావుడిగా మరో తప్పుడు కేసు నమోదుచేశారని ఆయన పేర్కొన్నారు.

బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఎమ్మెల్యే సాంబశివరావు మీడియాతో మాట్లాడారు.. రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మిస్తూ వైఎస్సార్సీ నేతలు, మంత్రులతో మద్యం వ్యాపారం చేయిస్తూ, ఆడబిడ్డల మానప్రాణాలను తన మద్యం మాఫియాతో బలిచేస్తున్న జగన్‌రెడ్డి సిగ్గులేకుండా చంద్రబాబుపై తాజా మద్యం కేసు పెట్టించారన్నారు.. జగన్ ఏరికోరి తెలంగాణ బ్యాచ్‌కుచెందిన ఐఆర్‌టిఎస్ అధికారి వాసుదేవ రెడ్డిని ఎపి బేవరేజెస్ కార్పొరేషన్ ఎండిగా, డిస్టిలరీస్, కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించింది చంద్రబాబుపై కేసుపెట్టటానికే అని విమర్శించారు. చంద్రబాబును ఏదోవిధంగా పలుచన చేయాలనే వాసుదేవరెడ్డి స్టేట్‌మెంట్ ఆధారంగా జగన్‌రెడ్డి టిడిపి అధినేతపై తప్పుడు కేసుపెట్టించారని దుయ్యబట్టారు.. మద్యాన్ని రాష్ట్రంలో లేకుండా చేస్తామని ఎన్నికల ముందు చెప్పిన జగన్‌రెడ్డి నేడు అదే మద్యంపైవచ్చే ఆదాయంతో ప్రభుత్వాన్ని నడిపే దుస్థితికి వచ్చారన్నారు. అలాంటి వ్యక్తి మద్యం టెండర్లలో చంద్రబాబు తప్పుచేశారని చెప్పటం వాసుదేవరెడ్డి లాంటి తప్పుడు వ్యక్తి మాటల ఆధారంగా చంద్రబాబుపై కేసుపెట్టటం నిజంగా హాస్యాస్పదం అన్నారు.

నాలుగేళ్లలో కల్తీమద్యం అమ్మకాలతో రూ.24వేల కోట్లను దిగమింగిన జగన్‌రెడ్డి నేడు మద్యం టెండర్లలో చంద్రబాబు తప్పుచేశారని అనటం సిగ్గుచేటన్నారు. టిడిపి ప్రభుత్వంలో అమలైన మద్యం పాలసీ అటు ప్రభుత్వానికి, ఇటు వినియోగదారులకు మేలుచేసిందే తప్ప ఎక్కడా అవకతవకలకు అవకాశమివ్వలేదన్నారు.

కాగా నేడు మద్యం అమ్మకాలపై వచ్చే సొమ్ములో ఖజానాకు చేరుతున్నది ఎంతో, తాడేపల్లికి చేరుతున్న ఎంతోతేలాలంటే తక్షణమే జగన్ ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో సంప్రదించి సిబిఐ విచారణ కోరాలని ఎమ్మెల్యే సాంబశివరావు డిమాండ్ చేశారు.

## బ్రహ్మోత్సవాల తరువాత రికార్డుస్థాయిలో హుండీ ఆదాయం

### నిన్న ఒక్కరోజే రూ.5.19 కోట్ల రాబడి

### అక్టోబరు నెల హుండీకి రూ.108.62కోట్లు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలుజరిగినా ఆరోజులకంటేఅధికంగా మంగళవారం ఒక్కరోజు హుండీ ఆదాయం 5.19కోట్లు రూపాయలు లభించింది. బ్రహ్మోత్సవాలు జరిగిన సెప్టెంబరు 18నుండి 26వతేదీ వరకు, తిరిగి అక్టోబర్ 15నుండి 23వతేదీ వరకు కూడా రోజువారీగా ఇంత అధికమొత్తంలో హుండీ ఆదాయం 4కోట్లు రూపాయలు దాటలేదు. అక్టోబరు చివరిరోజు భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీ కానుకల లెక్కింపు 5.19కోట్లు రూపాయలు రికార్డు స్థాయిలో చేకూరింది. కాగా అక్టోబరు నెలలో 108.62 కోట్ల రూపాయలు హుండీ ద్వారా ఆదాయం లభించింది. నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరిగిన తొమ్మిదిరోజులు ఆదాయం 26.61కోట్లురూపాయలు లభించింది. ఇక అక్టోబరు నెలలో ప్రతిరోజూ సరాసరి 4కోట్లు రూపాయల వరకు హుండీకి ఆదాయం చేకూరగా 31వతేదీ రోజు 5.19కోట్లు రూపాయలు లభించడం విశేషం.

శ్రీవేంకటేశ్వరస్వామిని సంతృప్తికరంగా దర్శించుకుంటున్న సామాన్యభక్తుల సంఖ్యకు రెట్టింపుగా, స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డు సృష్టిస్తోంది. 2023నూతన సంవత్సరంలో టిటిడి చరిత్రలో నెలనెలకో ప్రత్యేకత సంతరించుకుంటోంది. ఇది వరకు తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే నమోదుకాని హుండీ ఆదాయం గడచిన ఆరునెలలుగా అత్యధికంగా రెట్టింపవుతోంది. కోట్లాది మంది హిందు భక్తులు దేశవిదేశాల్లో స్థిరపడి వున్నవాళ్లంతా ఏడుకొండలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని, కులదైవాన్ని దర్శించుకోవడం అర్థమవుతుంది. అక్టోబర్ నెలలో 21,12, 273మంది వరకు భక్తులు తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించుకోగా కానుకలద్వారా హుండీకి ఆదాయం 108.62కోట్లు రూపాయలు లభించడం ప్రత్యేకత. అక్టోబర్ నెలకు సంబంధించి హుండీ ఆదాయం గణాంకాలుపరిశీలిస్తే 31వతేదీ హుండీ ఆదాయం 5.19కోట్లు రూపాయలు, అక్టోబర్ 3వతేదీ హుండీ ద్వారా 4.77కోట్లు రూపాయలు, 1వతేదీ 4.67కోట్లు, 12న 4.28కోట్లు, 7న 4.80కోట్లు వరకు ఆదాయం లభించింది. ఇక మిగిలిన రోజుల్లో వరుసగా సరాసరి 3.50కోట్ల రూపాయల వరకు ఆదాయం చేకూరింది.

## వెంకన్న ఆశీస్సులతోనే గత ఎన్నికల్లో విజయంసాధించా

### మొక్కులు తీర్చుకునేందుకు స్వామివారి దర్శనం

### తెలంగాణ మాజీ స్పీకర్ పోచారం



**తిరుమల, నవంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతోనే గత ఎన్నికల్లో విజయం సాధించానని, మళ్లీ ఇప్పుడు ఎన్నికల్లో స్వామి వారి ఆశీస్సులకోసం వచ్చానని తెలంగాణా అసెంబ్లీ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి విశ్వాసం వెలిబుచ్చారు. కుటుంబంతో కలిసి మొక్కులు తీర్చుకోవడంతో ఆనందంగా ఉందన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి మహిమాన్వితమైన దేవుడని, ఆయన అనుగ్రహం, కరుణాకటాక్షాలు ఉంటే ఎంతటి కష్టమైనా తొలగిపోతుందన్నారు. తరచుగా స్వామివారి దర్శనానికి వస్తుంటానని, ఇప్పుడు కూడా మొక్కులు తీర్చుకునేందుకు కుటుంబంతో వచ్చానని తెలిపారు. స్వామివారి చెంత రాజకీయాలు గురించి మాట్లాడబోనని పోచారం స్పష్టం చేశారు.

బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రేపు డయల్ యువర్ ఇఒ



**తిరుమల, నవంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం, వసతి, లడ్డూప్రసాదాలు తదితర వాటిపై కలిగిన అనుభవాలు, మెరుగు పరచాల్సిన అంశంపై సూచనలు చేసేందుకు నిర్వహించే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం (రేపు)శుక్రవారం 3వతేదీ ఉదయం జరగనుంది. ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరగనున్న ఈ కార్యక్రమానికి భక్తులు 0877-2263261 నంబర్‌కు కాల్‌చేసి ఇఒ ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

వార్త

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాల మీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.

- థామస్ కార్లైల్

# ఉపాధిని ఉరితాడుగా మార్చొద్దు!

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ధైర్యాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్నిఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెదరడు ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బనైనా తట్టుకోలేడు. తనకుతానుగా సమిధైపోతాడు. అందుకే మానవజీవన పోరాటంలో విశ్వాసం అనేది ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతిని దేశంలో అన్నంపెట్టే రైతన్నలే ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు లేరనే నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు. దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఆత్మాహుతులైపోతున్నారు. ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడం లేదు. రైతుల సంక్షేమమే పాలకుల ధ్యేయమని ఎంతగా చెప్తున్నా, మరెన్ని కార్యక్రమాలు చేపడుతున్నా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా తెలంగాణలో రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలు కొంతవరకు ఊరట కలిగించినా కరెంటుకష్టాలు దాదాపు తొలగించినా ఇవేమీ రైతుల ఆత్మహత్యలను ఆపలేకపోతున్నాయి. అంతకుముందు కూడా రైతులకు సంబంధించి ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పరికరాలు, తదితర ముడిపదార్థాలు సబ్సిడీ రేట్లకు అందించే కార్యక్రమాలు ఎన్నో జరిగాయి. స్ప్రింకర్లు, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం సాగించేందుకు ప్రోత్సాహకాల కింద వందల, వేల కోట్లల్లో సబ్సిడీ ఇచ్చారు. అయినా రైతు ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా మరింత దిగజారిపోతున్నది. రోజురోజుకు రైతులు అప్పుల సుడిగుండంలో దిగబడిపోతున్నారు. ఈసారి తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి అంత ఆశాజనకంగా లేదు. వాతావరణంలో సంభవిస్తున్న మార్పులు వ్యవసాయంపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. మానవ ప్రేరేపిత చర్యల వల్ల పర్యావరణ విధ్వంసం చోటుచేసుకోవడంతో ఆ పరిణామాలు మానవాళిపై పడుతున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ రంగం కోలుకోలేకుండాపోతున్నది. ఈ యేడాది నాలుగు నెలలు వర్షాలు పడితే కుండపోత, కుంభవృష్టి, లేదంటే అనావృష్టి అన్నట్లుగా సాగింది. అదనులో పడాల్సిన వర్షాలు కురియకపోవడంతో రైతులుపడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. తెలంగాణ రాష్ట్రంలో జూన్ నుంచి సెప్టెంబరు వరకు 734 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, పదిశాతం అధికంగానే కురిసినా ఎనిమిది జిల్లాల్లో లోటు వర్షపాతమే ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ముఖ్యంగా ఈ యేడాది సముద్రాల ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటు చేసుకున్న క్రమంలో నైరుతి రుతుపవనాలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనా వేశారు. అసలు నైరుతిరుతుపవనాలు రావడమే ఆలస్యమైందని చెప్పొచ్చు. జూన్ మొదటివారం వరకు రావాల్సిన నైరుతిరుతుపవనాలు మూడోవారానికి కాని విస్తరించలేదు. ఇక జులైలో గోదావరి పరివాహక ప్రాంతంలో భారీగా వర్షాలు ముంచెత్తాయి. చెరువులు, కుంటలు, మధ్యతరహా ప్రాజెక్టులన్నీ నీటితో కళకళలాడాయి. ఇంకొకవైపు కృష్ణాపరివాహక ప్రాంతంలో వానలు లేక వెలవెలపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో కరవు పరిస్థితులు నెలకొన్నట్టు వార్తలు అందుతున్నాయి. ఏదిఏమైనా ప్రభుత్వ విధానాల ఆచరణలో జరుగుతున్న అవకతవకలకు ప్రకృతి సహకరించకపోవడంతో రైతుల బతుకులు ఛిద్రమవుతున్నాయనేది కాదనలేని వాస్తవం. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా గిట్టుబాటు కావడం లేదు. పెరిగిన పెట్టుబడి ధరలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు పొంతన లేకుండాపోతున్నది. ఈ యేడాది ఖర్చులు మరింతగా పెరిగిపోయాయి. కూలీల రేట్లు, ఎరువుల ధరలు అందుకోలేనంతగా పెరిగాయి. దీంతో నష్టాలుభరిం చలేక రైతుల్లో నిరాశానిస్పృహలు వ్యక్తమవుతున్నాయి. ఈ కనీస మద్దతు ధర ఏ ప్రాతిపదికపై నిర్ణయిస్తారో ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థంకానీ నిగూఢ రహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధరను నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని వ్యవసాయ ఉత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లో భానుప్రతాప్ సింగ్ కమిటీ అధికా రికంగా ప్రకటించింది. పూర్వాపరాల్లోకి వెళ్లితే 1967లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా' కమిటీ సిఫార్సు మేరకు వ్యవసాయ ఉత్పత్తుల ధరల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులకు అను గుణంగా డాక్టర్ సేన్ కమిటీ సూచనల మేరకు 'వ్యవసాయ ఉత్పత్తుల వ్యయాల ధరల కమిషన్'ను ఏర్పాటు చేశారు. మద్దతు ధరను నిర్ణయించడంలో కీలకపాత్ర వహించేది ఈ కమిషనే. ఏదిఏమైనా ఈ విధానం అమలులో ఉన్న లోపాల కారణంగా రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధర లభించడం లేదనేది వాస్తవం. ఒకపక్క అభివృద్ధిచెందిన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు లెక్కకు మించిన ప్రోత్సాహకాలతో ఆయా దేశాల రైతులు ఉత్పత్తుల్లో మునిగి తేలుతుంటే మన దేశంలో ప్రోత్సాహకాల కొరత, కాలం చెల్లిన వంగడాలు, పాత పద్ధతులతో వ్యవసాయరంగం కుదేలైపోతున్నది. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. వారికి ఉన్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

> నాలుకను అదుపులో ఉంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది.


సత్యసాయి బాబా

> మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక కార్యరూపంలో సాధించి చూపెట్టు.


స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### బాలలతో భిక్షాటన

మానవ జీవితంలో వైవాహికబంధం ఎంతో ప్రాముఖ్యతగలది. అందులో సంతానాన్ని కలిగి ఉండడం చాలా సంతోషకరం. పిల్లలసౌభాగ్యం అందరిలో కొందరికి ఉండకపోవచ్చు. ఇందులో పేద, ధనికఅనే తేడా ఉండదు. అయితే పేద, మధ్యతరగతిలోని కొందరు వాళ్ల పిల్లలను భిక్షాటన చేయిస్తున్నారు. అందుకు ప్రసిద్ధ దేవాలయాలు, రద్దీ ప్రాంతాలు, రోడ్లు ఎంచుకుంటున్నారు. ఆ చిన్నారులకు స్వాతంత్ర్య సమరయోధుల, దేవతామూర్తుల రూపాల్లో వేషధారణ చేస్తున్నారు. ఇక్కడ నాలుగు నుంచి పది ఏళ్లలోపు బాలలు ఉండడం బాధాకర విషయం. తల్లిదండ్రులకు పనిపాట, చేతకాక రోడ్లపై చిన్నారులను నిల్చోబెట్టి అడుక్కునేలా చేస్తున్నారు. పండుగలు, పర్వదినాలు, బ్రహ్మోత్సవాల సమయాల్లో ఇదికన్పిస్తుంది. తాజాగా ఇలాంటి దృశ్యమే విజయవాడలో కనకదుర్గా ఆలయానికెళ్లే దారిలో కెనాల్ రోడ్డులో కన్పించింది. ఇలా చేయడం వల్ల పిల్లల శ్వాసకోశ, ధ్వని, వాయుకాలుష్య, ఇతరవ్యాధులబారినపడే ప్రమాదం ఉంది. ఇటువంటి వాటిని స్థానిక పోలీసులు, సామాజిక కార్యకర్తలు సర్కారు దృష్టికి తీసుకెళ్లాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### వ్యసనాలకు గురవుతున్న యువత

సృష్టిలో తెలివైన వాడు మానవుడు. కానీ వ్యసనాల బారిన పడి కష్టాలు కొనితెచ్చుకుంటున్నాడు. పొగతాగడం, మద్యం, డ్రగ్స్ ఒక్కటేమిటి అన్ని చెడు అలవాట్లకు బానిసై జీవితాన్ని అంధకారంలోకి నెట్టుకుంటున్నాడు. స్నేహితులతో పార్టీ పేరుతో సరదాగా ప్రారంభించి క్రమేణా నెలకొకసారి, వారానికి ఒకసారి తరువాత ప్రతిరోజూ మద్యం తీసుకొని కుటుంబం, సంఘంలో చులకన అవుతూచివరికి సమాజానికి పట్టిన చీడపురుగులవుతున్నాడు. మహానుభావుల అడుగుజాడల్లో నడుస్తూ అందరికి ఆదర్శంగా జీవించాలి.

-ఆర్ వెంకటేష్ చరణ్, బెంగళూరు

### పెరుగుతున్న వాహనాల తనిఖీలు

ఎన్నికలసమయంలో పోలీసుసిబ్బంది డబ్బు, మద్యం అక్రమ రవాణా నివారించడానికి గాను అనేక చోట్ల వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుంది. ఇదినిత్యం కొనసాగాలి. దీనివల్ల అక్రమరవాణా నివారించవచ్చు. వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు, వాహన లైసెన్స్, ట్రాన్స్ పోర్ట్ నిబంధనలు పాటించనివారికి జరిమానా విధించాలి. ఎన్నికల సమయంలోనేకాకుండా ట్రాన్స్ పోర్ట్అధికారులు వాహనాల తనిఖీలను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### ఏదీ ప్రయాణీకుల భద్రత?

ఈ మధ్య తరచుగా రైల్వేప్రమాదాలు జరగడంతో ఎంతో మంది ప్రయాణికులప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రమాదాలుమానవ తప్పిదమా లేక సాంకేతిక లోప నిర్లక్ష్యమా? వందే భారత్ లాంటి అత్యంత ఆధునిక రైళ్ల ప్రవేశపెట్టిన సంతోషం తరచు జరిగే రైల్వే ప్రమాదాలతో ఆవిరైపోతుంది. ప్రమాదాలు జరగకుండా అట్టహాసంగా చెప్పుకున్న కవచ్ ఎందుకు అన్ని రైళ్లకు వినియోగానికి తీసుకురాలేదో అర్థంకాదు. రైల్వేశాఖ వారు చాలా వరకు రాయితీలు ఆపివేయడంతో ఆదాయం పెంచుకున్నారు. మరి భద్రత గురించి తీవ్ర చర్యలు తీసుకోవడం లేదు. తరచు ప్రమాదాలు జరగడంతో కారణం ఎక్కడ ఉందో సరిగ్గా తెలుసుకొని తిరిగిజరగకుండా చూసే ఎలాంటిప్రయత్నాలు లేవు. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్య ఎందుకు లేదు? అధికారుల్లో సాంకేతిక పరిజ్ఞానం లేదా? రైల్వేశాఖను పూర్తి ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే ప్రమాదాలతో ఇంకా ఎంతో మంది ప్రయాణికులు ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వస్తుంది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ జిల్లా

### ప్రకృతి వ్యవసాయమే మేలు

ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఏ.ఓ) అందించిన పక్కా సమాచారం ప్రకారం ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఆహారంలో ఉన్నపోషకాలలో మూడింట ఒకవంతుకన్నా తక్కువ పోషకాలు మాత్రమే రసాయన వ్యవసాయంలో పండించిన ఆహారంలో ఉంటాయని పలు పరిశోధనల్లో తేలింది. ఎందుకంటే రసాయన వ్యవసాయం చేసేభూముల్లో మట్టిగట్టిపడిపోతుండటం, భూమి బండబారిపోతుండడంతోపంట మొక్కలవేర్లు కేవలం10 నుంచి 20సెంటీమీటర్ల వరకే చొచ్చుకు వెళ్ల గలుగుతుండడంతో పోషకాలవిలువ, లభ్యత కూడా ఆ మేరకు తగ్గిపోతున్నది. అదే ప్రకృతి వ్యవసాయ భూముల్లో పంటల వేర్లు రెండు మీటర్ల వరకు చొచ్చుకు వెళ్లడం వలన ఆ మేరకు పోషకాల సాంద్రత తోపాటుఉత్పాదకత కూడా పెరుగుతుంది. ఓల్డ్‌ఈజ్ గోల్డ్ అన్న తరహాలోప్రకృతి వ్యవసాయానికి జై కొట్టాలి.

-బుగ్గన మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### నాయకుల తీరు మారాలి!

నాయకులు అనేవారు సామాన్య, పేద ప్రజానీకానికి పెన్నిధిగా నిలవాలి గాని వారి పాలిట శాపంగా మారకూడదు. ఈరోజు మీరు అనుభవించే పదవులు, మంది మార్బలాలు శాశ్వతంకాదు. పదవిలో ఉన్నప్పుడే న్యాయబద్ధమైనపాలన ప్రజలకు అందిస్తే రేపు పదవిలో లేనప్పుడు కూడా వారు మిమ్మల్ని ఎంతో గౌరవిస్తారు.

-ఎన్. రామకృష్ణ, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఎన్నికలపై ప్రజల ధోరణిలో మార్పురావాలి

ఎన్నికల ప్రకారం ఏర్పడిన ప్రజాస్వామిక ప్రభుత్వాలైనా సక్రమంగా విజయవంతంగా పనిచేయాలంటే దేశంలో స్థిరమైన పౌరసమాజం ఒక అంకుశం మాదిరిగా నిరంతరం పని చేయవలసి ఉంది. కానీ ఇప్పటికే ఏర్పడి, కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న పౌరసమాజ వ్యవస్థ కార్యకలాపాలు అటు ప్రభుత్వానికి, ఇటు దేశ పౌరులకూ దిక్సూచిగా పనిచేయడానికి వీలైన వాతావరణం ప్రస్తుత పాలనా వ్యవస్థలో మృగ్యమైపోతోంది. భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, పౌరహక్కుల రక్షణ కోసం రాజ్యాంగం లిఖితపూర్వకంగా హామీపడింది.


డా.జి.వి. వెన్నెల

ప్రజలు అందించిన అధికారాన్ని స్వప్రయోజనాలకు వాడుకుంటూ ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే వారి పక్షాన గొంతెత్తాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉంది. పౌరసమాజం అంటే ప్రజలే. స్వాతంత్ర్యం ముందు నుంచీ పౌర సమాజం తన బాధ్యతను నిర్వర్తిస్తోంది. ప్రజలందరూ మెరుగైన పౌర సమాజం ధ్యేయంగా ప్రగతిశీలవైపు మళ్లేలా చేయడం ప్రధాన లక్ష్యంగా పౌర సమాజం పనిచేయాలి. రాజ్యాంగం పౌరులందరికీ కల్పించిన మానవ హక్కులు పని హక్కు, జీవించేహక్కు వంటి వాటి విషయంలో ప్రభుత్వాలు ఉల్లంఘనలకు పాల్పడకుండా చూసే వ్యవస్థ పౌరసమాజం, బడుగు, బలహీనవర్గాల ప్రయోజనాలు వెన్నుదన్నుగా నిలవడం, దగాపడిన ప్రజలకు అండగా ఉండటం, వీరి హక్కులను కాపాడడం కూడా పౌరసమాజం లక్ష్యంగా ఉంటుంది. ప్రగతిశీల సమాజం కోసం ప్రజా సంఘాలు, భావ సారూప్యత కలిగిన పౌర సంఘాలు భుజం, భుజం కలిపి నడవాలి. పౌర సమాజంలో అన్నివర్గాల ప్రజలు చెరోవైపు నిలుస్తున్నారు. అధికారంలోని వారు హక్కులను కాలరాయడం, పత్రికా స్వేచ్ఛపై దాడిచేసి భావస్వేచ్ఛను బజారుకీడుస్తున్నాయి. ప్రభుత్వం దాడి కన్నా ప్రమాదకరమైన ధోరణి పెట్టుబడిదారీ వ్యవస్థకు పొంచి ఉన్నది. అదే పౌర సమాజాన్ని శాసిస్తోంది. మెజారిటీ ప్రజల భావాలను, మైనారిటీగా ఉన్న పెట్టుబడిదారులు శాసించే స్థాయికి చేరింది. దేశంలో ఎదుగుతున్న పౌర సమాజాన్ని క్రమంగా నిర్వీర్యం చేసే ఎత్తుగడలూ, వ్యూహాలూ శరవేగంగా అమలులోకి వస్తున్నాయన్న గుర్తింపు నేటి అవసరం. ప్రజా బాహుళ్యానికి చెందిన సర్వ విభాగాలను ఈ స్పృహ ఆచరించవలసిన సమయమిది. అసలు పౌర సమాజం నిరంతరం జాగరూకమై ఉండవలసిన అవసరం ఉంది. ప్రజలు ప్రశ్నించే అవకాశాన్ని ఇవ్వకుండా ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారంగానే ఉద్యమకారులపై కేసులు బనాయించి ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నది. ప్రభుత్వం చెబుతున్నదే అభివృద్ధి అని, కాదని ధిక్కరిస్తే ఆగ్రహానికి గురి కావాల్సిందేననే తీరుగా పాలకులున్నారు. ప్రజల పక్షాన నిలబడి, పాలకులు స్వీయ లబ్ధికోసం చేసే పనులను ప్రజలు సమూహంగా ప్రశ్నించాలి. దేశంలో సమస్యలు పెరిగాయి. ప్రజలను తట్టిలేపాల్సిన సమయం వచ్చింది. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. వైరుధ్యాలు ఎక్కువయ్యాయి. ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, దేశ సమగ్రత, మహిళా సాధికారత, పర్యావరణం అన్నీ నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్‌ల ప్రయోజనాలకు దేశాన్ని తాకట్టుపెట్టారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యోగం లేక నిరుద్యోగులు, సంపాదన లేక చిరువ్యాపారస్తులు, గిట్టుబాటు కాని వ్యవసాయంతో రైతులు ఎదుగుబొదుగూ లేని కార్మికులు, నాణ్యత లేని విద్యావ్యవస్థతో విద్యార్థులు, భరోసా లేని అసంఘటిత రంగ వృత్తిదారులు, అధిక పన్నుల విధానాలతో నిండా మునిగిన చేనేతలు ఇలా అన్నిరంగాలలో దారిద్ర్యం తాండవిస్తుంది. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ప్రాంప్ట్ రిపేయిమెంట్ ఇన్సెంటివ్, పంట నష్టం ఇవ్వరు కానీ బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్లు రైటాఫ్ చేస్తారు. నోట్ల రద్దుతో ప్రజలను బజారుకీడ్చిన ఘనత మనది. జిఎస్టీతో అన్ని రంగాల ప్రజలను క్షోభకు గురిచేశారు.



ఇడి, సిబిఐ, ఎన్నికల కమిషన్ అన్నీ చెప్పుచేతల్లో పెట్టుకుని ఎమోషనల్ బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారు. ఎన్నికల ఈవెంట్ మేనేజ్‌మెంట్‌తో స్ట్రాటజిస్ట్‌లతో, పోల్ మేనేజ్‌మెంట్, ఎలక్షన్ ఇంజినీరింగ్, సోషియల్ ఇంజనీరింగ్‌తోపాటు డబ్బు, మద్యం విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ ఎవరికి ఎంత ఇచ్చారని ప్రజలతో చెప్పిస్తున్నారు. ప్రజాస్వామ్యం పరిహసించే విధంగా వీటిని పదేపదే ప్రసారం చేస్తూ ప్రజలు రాజకీయాలంటే ఈసడించుకునే విధంగా తయారవుతున్నారు. మరోవైపు పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవడం లేదు. నమోదు చేసుకున్నవారు కేవలం నలభై లేదా యాభై శాతం మందలి ఎన్నికల్లో పాల్గొంటున్నారు. ఒకప్పుడు కేవలం సంపన్న వర్గాలు కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేసేవారు. ఇప్పుడు అన్ని వర్గాలు కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసి తమ కులస్తుడిని బరిలో దింపాలని చూస్తున్నారు. ప్రభుత్వాలు పత్రికలు, మీడియా తమ చెప్పుచేతల్లో ఉండాలని కోరుకుంటాయి. వాటి లక్ష్యాలు వేరు. ప్రజలు దీన్ని గుర్తించాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో పౌరసమాజం, పత్రికలు కలిసి పని చేయాలి. కులవివక్ష, మతోన్మాదం, విలువల విధ్వంసం, దళితులపై హింస జరుగుతున్నది. వీటిని వెలికి తీసి ప్రజాక్షేత్రంలో నిలబెట్టాల్సిన బాధ్యత పౌరసమాజంపై ఉన్నది. సోషల్ మీడియాలో ప్రజల పాత్రపెరగాలి. అబద్ధాలు, అభూత కల్పనలు, అవాస్తవాలు, అశ్లీలత, అహింస, కల్పిత వార్తాల ద్వారా సమాజంలో చీలికలు తెస్తారు. ఎన్నికల ప్రకారం ఏర్పడిన ప్రజాస్వామిక ప్రభుత్వాలైనా సక్రమంగా విజయవంతంగా పనిచేయాలంటే దేశంలో స్థిరమైన పౌరసమాజం ఒక అంకుశం మాదిరిగా నిరంతరం పని చేయవలసి ఉంది. కానీ ఇప్పటికే ఏర్పడి, కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న పౌరసమాజ వ్యవస్థ కార్యకలాపాలు అటు ప్రభుత్వానికి, ఇటు దేశ పౌరులకూ దిక్సూచిగా పనిచేయడానికి వీలైన వాతావరణం ప్రస్తుత పాలనా వ్యవస్థలో మృగ్యమైపోతోంది. భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, పౌరహక్కుల రక్షణ కోసం రాజ్యాంగం లిఖితపూర్వకంగా హామీపడింది. అయితే వాక్, సభా స్వాతంత్ర్యానికి భంగం కలిగించే రీతిలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకుల నోటి నుంచి ప్రకటనలు వెలువడుతున్నాయి. ఈ ధోరణిని నాయకులు ఆచరణలో ప్రదర్శిస్తున్నారు. ఈ ధోరణులకు ముకుతాడు వేయాల్సిన బాధ్యత పౌరసమాజ వ్యవస్థదే. అధికార, అనధికార, పాలక, ప్రతిపక్షాల నుంచి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు పారదర్శకంగా, జవాబుదారీతనంతో నడుచుకునే విధంగా చేయడంలో కూడా పౌరసమాజ వ్యవస్థదే కీలకపాత్ర. పౌర సమాజ సంఘాలు, పత్రికలు, మేధావులు అభ్యుదయాన్ని కాంక్షించాలి. కానీ నేటి పరిస్థితి, పాలకవర్గాల ధోరణులు దీన్ని మరో కోణంలో వాడుకుంటున్నాయి. ప్రజలను కులం, మతం, ప్రాంతం రొంపిలోకి దింపి పబ్బం గడుపుకుంటున్నారు. ఇది ప్రమాదకర ధోరణి. ప్రజలలో చైతన్యం తీసుకురాకుండా సివిల్‌సొసైటీ నేడు వివిధ స్థాయిల్లో అదిరింపులు, బెదిరింపులు ఎదుర్కొంటోంది. దేశం నలుమూలల్లో ప్రభుత్వస్థాయిలో రహస్యంగా డజన్లకొద్దీ సామాజిక కార్యకర్తలను, మానవ హక్కుల పరిరక్షణా సంస్థల నాయకుల్ని, సివిల్ సొసైటీ కార్యకర్తల్ని (డాక్టర్ పన్సారే, ప్రొఫెసర్ కల్బుర్గీ, దభోల్కర్, గౌరీ లంకేశ్, స్టాన్‌స్వామి)హతమార్చిన హంతకుల ఆచూకీ తెలియకుండా జాగ్రత్తపడ్డాయి. ఇంతకుముందెన్నడూ లేనంత స్థాయిలో పాలక శక్తులు పౌరజీవనంలో ప్రతికోణంలోనూ ప్రజల ఆహార అలవాట్లు, మత విశ్వాసాలలో, వస్త్రధారణలో జోక్యం చేసుకునే విధానానికి తెరలేపి, సెక్యులర్ వ్యవస్థ మౌలిక ప్రయోజనాలనే దెబ్బతీస్తున్నాయని గ్రహించాలి. ఈ విషయంలో స్వామి వివేకానంద, పండిత మదన్‌మోహన్ మాలవీయ సమతుల్యమైన ధోరణి ప్రస్తుతపాలనా విధానాలకు విరుద్ధంగా ఉందనిచెప్పాలి. పౌర ప్రజాసంఘాలమధ్య కలిసిపోదాం కలుపుకుపోదాం అన్నధోరణిఉండాలి. భావస్వరూప్యత కలిగిన వ్యక్తులు, సంఘాలు, సంస్థలు, పార్టీలు ఏకతాటిపైకిరావాలి. ●

(రచయిత: కంటోన్మెంట్ అభ్యర్థి)

# ప్రపంచశాంతి ఉంటేనే మానవ మనుగడ

డా.కోలాహలం రామ్ కిశోర్

యుద్ధం అనేది మానవ నాగరిక చరిత్రలో వినాశకరమైనది. అనేకుల జీవితాలలో ఎవరూ తీర్చలేని విషాదాన్ని నింపే విపత్తు. ఇరుపక్షాల మధ్య లేదా బహుపక్షాల మధ్య తలెత్తే సమస్యలను ప్రశాంతంగా సహేతుకంగా ఆలోచించి, విజ్ఞతతో, కొంత త్యాగాలతో పట్టువిడుపులతో వ్యవహరిస్తే ఎలాంటి సమస్యకైనా సాధ్యమైనంత తక్కువ నష్టాలతో పరిష్కారాలు వెతకవచ్చు. కానీ మానవ స్వార్థపూరిత అతి ఆశ, అంతా తనకే చెందాలనే ఇరుకు మనస్తత్వం, బలమైన సైనిక శక్తి, వినాశనకరమైన ఆయుధాలతో, అహంకారం పెరిగి చిన్న విషయాలు కూడా యుద్ధాలు తలెత్తడానికి మూలకారణాలవుతాయి. మనం ప్రశాంతంగా జీవిస్తూ, ఆర్థికంగా వస్తుసంచాయన్ని పెంచుకుంటూ సంపన్నం అవుతున్నప్పుడు ప్రపంచంలో ఏదో మూల స్వార్థపూరిత, అసూయాశక్తుల నుండి యుద్ధ భయం వెంటాడుతూనే ఉంటుంది. ఫలితంగా యుద్ధాల నేపథ్యంలో జరిగేది, ఒరిగేది మాన, ప్రాణాల హననం. సంపద విధ్వంసం, బాధిత కుటుంబాల విషాదం. విజేతల మోముపై అహంకార వికటాట్టహాసం తప్ప మరొకటి కనిపించదు. బాధిత కుటుంబాలలో తీరని దుఃఖాల జాడను వదిలివేస్తుంది. ఈ కథనంలో యుద్ధాల మూల కారణాలను అన్వేషణ చేస్తే వ్యక్తులు, సమాజాలు, దేశాలపై మరీ ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా తీవ్ర సంక్షోభాలు సంభవిస్తాయి. ప్రాదేశిక వైరుధ్యాలు చాలా కాలంగా యుద్ధాలకు ఆజ్యం పోస్తున్నాయి. భూమిపై లభించే వనరుల తోపాటు, భూగర్భంలో లభించే వనరులు, వ్యూహాత్మక స్థానాల కోసం అన్వేషణ, దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచుతుంది. కాశ్మీర్ ప్రాంతంపై భారత్, పాకిస్థాన్ మధ్యజాతుల ఆధిపత్య ధోరణుల వల్ల తలెత్తే ఘర్షణలే ఇందుకు ఉదాహరణ. అలాగే పాలస్తీనా ఇజ్రాయెల్ మధ్య ఆయిల్ రాజకీయాలు, జెరుసలేంపై ఆధిపత్యం కోసం సంఘర్షణ కొనసాగుతుంది. రాజకీయ లేదా మత విశ్వాసాల వంటివి కూడా సైద్ధాంతిక అసమానతలు తరచుగా సంఘర్షణకు దారితీస్తాయి. యునైటెడ్ స్టేట్స్, సోవియట్ యూనియన్ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ఒక ప్రధాన చారిత్రక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. విరుద్ధమైన రాజకీయసిద్ధాంతాలు, ఆచరణల సంఘర్షణే దీనికి ప్రధాన కారణం. ఆర్థిక అసమానతల వల్ల కీలకమైన వనరులను పొందేందుకు లేదా ఆర్థిక ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు దేశాలను యుద్ధ క్షేత్రంలోకి నెట్టివేస్తాయి. ఉదాహరణకు 20వ శతాబ్దంలో పైకి ఎన్నికారణాలను, కారకాలను పేర్కొన్నప్పటికీ జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలు, చాలా వరకు ఆర్థిక వైరుధ్యాల వల్లే సంభవించాయి. జాతీయ వాదం, కొన్ని అంశాలలో ఏకీకృతం అయితే, ఇతర దేశాల పట్ల శత్రుత్వాన్ని కూడా పెంచుతుంది. యుద్ధం అత్యంత విషాదకరమైన పరిణామం. మానవ ప్రాణాలను కోల్పోవడం, సైనికులు, పౌరులు ఒకే విధంగా బాధపడతారు. అమాయకుల జీవితాలు తరచుగా ఎదురు కాల్పుల్లో చిక్కుకుంటాయి. వందల వేల మంది ప్రాణాలను బలిగొన్న సిరియా అంతర్యుద్ధం, వియత్నాం యుద్ధం, కొరియా యుద్ధం, రష్యా ఉక్రెయిన్, పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రపంచం దీనినే చూపిస్తుంది. యుద్ధాలు భయంకరమైన ఆర్థిక పరిణామాలను కలిగి ఉంటాయి. అవి అన్ని రకాల వనరులను హరించివేస్తాయి. విద్య, వైద్య వాణిజ్య వ్యాపారానికి సంకెళ్లను వేస్తాయి. అభివృద్ధికి తిరోగమన మార్గాన్ని కలిగిస్తాయి. యుద్ధాల వల్ల ఆర్థిక నష్టం, విలువైన మానవ వనరుల నష్టం, ప్రపంచ ఉన్నత నాగరికతా వ్యవస్థలపై చూపే ప్రభావం కొన్నిసార్లు అంచనాలకు కూడా అందదు. యుద్ధాలు తరచుగా రాజకీయ అస్థిరతకు దారితీస్తుంది. దేశాలను పునర్నిర్మించడం సవాలుగా మారుతుంది. ఈ రోజు ప్రపంచ శాంతి అత్యవసరం. దేశాల మధ్య ద్వంద్వ యుద్ధాలు ప్రపంచ యుద్ధాలుగా రూపొందకుండా చూడాల్సిన బాధ్యత అంతర్జాతీయ సంస్థలపై, ఐక్యరాజ్య సంస్థలపై, రాజకీయ దేశాధినేతలపై ముఖ్యంగా ప్రపంచ పౌరుల ప్రజాభిప్రాయవేదికలపై, మీడియా సంస్థలపై ఎక్కువగా ఉంది. ●

# నానాటికి పత్రికా స్వేచ్ఛ నీటిమాటేనా?


రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియారంగానికి కష్టకాలం దాపురించింది. మీడియాకు స్వేచ్ఛ, జర్నలిస్టులకు రక్షణ ఎండమావులే అవుతున్నాయి. గత కొన్నేళ్లలో ప్రపంచంలోని పలు దేశాలలో దాదాపు వెయ్యిమంది జర్నలిస్టులు విధి నిర్వహణలో హత్యకు గురయ్యారు. మనదేశంలోనూ హత్యలకు, చిత్రహింసలకు, దాడులకు గురవుతున్న సంఘటనలు లేకపోలేదు. మే 3వ తేదీ ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం, నవంబరు 2న జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం. నవంబరు 16న భారత పత్రికా దినం. ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితుల్లో మార్పు రాకపోవడం విచారకరం. జర్నలిస్టుల రక్షణకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. నవంబరు 2వ తేదీ దినం విషయానికి వస్తే అంతర్జాతీయ భావ ప్రకటనా స్వేచ్ఛ పరస్పర మార్పిడి (ఇంటర్నేషనల్ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ ఎక్ఛేంజ్-ఐఎఫ్‌ఇఎక్స్)అనే ఒక ప్రపంచ పౌర సంస్థల యంత్రాంగం ప్రతి యేడాది నవంబరు 2న జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం 2011లో నిర్ణయించింది. ఆ తేదీని ఎందుకు ఎంచుకున్నారంటే 2009 నవంబరు 23న ఫిలిప్పీన్స్‌లోని మాగుయిండానా ప్రాంత గవర్నర్ ఎన్నికల్లో ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు కొందరితోపాటు, వార్తా సేకరణకై పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు కూడా వెళ్లారు. వారి వాహన శ్రేణిపై విరుచుకుపడిన సాయుధ ముఠా, వారందరినీ అభ్యర్థి మద్దతు దారులుగా భావించి కిడ్నాప్ చేసి కాల్చిచంపింది. ఈ దారుణకాండలో 58 మంది మరణించగా వారిలో 34 మంది జర్నలిస్టులే ఉన్నారు. 2013లో ఐఎఫ్‌ఇఎక్స్ సభ్యులు, భావ ప్రకటనా స్వేచ్ఛను కోరుకునే పౌర సమాజ కార్యకర్తల వినతి, పరిస్థితి తీవ్రత మేరకు 2013 డిసెంబరులో ఐక్యరాజ్య సమితి 70వ వార్షికోత్సవం సందర్భంగా జనరల్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించి నవంబరు రెండవ తేదీని జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం పాటించాలని నిర్ణయించింది. అదే సంవత్సరం నవంబరు రెండున మాలీ దేశంలో వార్తల సేకరణకు వెళ్లిన ఇద్దరు ఫ్రెంచి జర్నలిస్టులు ఘిస్‌లైన్ డ్యూపాంట్, క్లాడె వెర్లోన్‌లను హత్య చేశారు. అప్పటి నుంచి జర్నలిస్టుల మీద నేరాలు చేసిన వారెవరినీ వదలవద్దంటూ ఐఎఫ్‌ఇఎక్స్ సంస్థ ప్రతి యేటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. యేటా ఆ రోజు ఐరాస సభ్యదేశాలు తమ దేశాలలోని జర్నలిస్టుల కేసులను సమీక్షించాలని, దోషులకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని నివేదికలు ప్రకటించాలని యునెస్కో సభ్యదేశాలకు లేఖలు రాయటమే కాకుండా ప్రతిసంవత్సరం ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు ఉండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి. రెండవ తరగతి బ్రిటిష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామి కార్యం, స్వకార్యం నెరవేర్చుకొనేవి. తరువాత దేశ మీడియాలో ఆ గీత చెరిగిపోయింది. ప్రజల కోసం ప్రజల సమస్యల మీద కేంద్రీ




కరణ లేదు. ఎవరు అధికారంలో ఉంటే వారి భజన చేస్తూ లాభార్జనే ప్రధాన వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరుకులుగా మార్చివేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను పణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాకపత్రికలు, ఛానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యంకావడం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తమకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపారసంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ ఉండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ ఉంటనేం లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడిదారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండాపోతోంది. సంపాదన అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ముకోవడానికి ఏమాత్రం వెనుకాడటం లేదు. ఈకారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో ఉన్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేతల్లోకి తీసుకొనేందుకు ప్రయత్నించేవారు. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బతీసేందుకు, తద్వారా వాటిమూతకు ప్రయత్నాలు జరగడం నిత్యకృత్యమే. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు దానిని అడ్డుపెట్టుకొని లాభాలు సంపాదించడం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవడం గతంలో జరుగుతున్నదే. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించడంతో పత్రికాస్వేచ్ఛ హరించుకుపోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నాయన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్షిప్ విధించింది. ఇప్పుడు అవే పార్టీలు వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపుతున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాకపోవడం లేదా కనిపించీ కనిపించకుండా ఒక మూలన పడవేయడమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపివేయడం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డుకుంటున్నాయి. మనదేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తుతున్నాయి. నిజం మూడు అడుగులు వేసేలోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు ఉంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడుతున్నాయి. ఏది నిజమో, ఏది కాదో తెలుసుకోలేని గందరగోళంలో జనాన్ని పడవేసేందుకు, నిజాన్నికూడా ఒక పట్టాన నమ్మకుండా చేసే కుట్ర దీనిలో ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్నసూత్రంతో పనిచేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటులోకి రావడంతో గోబెల్స్‌లు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు. మనదేశంలో 1956లో ఏర్పాటుచేసిన తొలిప్రెస్ కమిషన్ సిఫార్సులమేరకు 1966 నవంబరు 16న ప్రెస్‌కౌన్సిల్ ఏర్పడింది. ఆరోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతియేటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన, జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియా ఉండాలనేలక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించేవారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియాసంస్థలనూ సరైన దారిలో పెట్టడంలో ప్రెస్‌కౌన్సిల్ చేష్టలుడిగి ఉంది. ఘటనలపై విచారణలు జరపడం, సిఫార్సులు చేయడం, సుభాషితాలు చెప్పడంతప్ప దానికి ఎలాంటి అధికారాలు లేవు. దేశంలో ప్రెస్‌కౌన్సిల్ నేడు ఏమీచేయలేని స్థితిలో ఉంది. ●




# మరాఠా కోటా ఇచ్చేందుకు మా ప్రభుత్వం సుముఖంగా ఉంది

## మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే

**ముంబయి, నవంబరు 1:** మరాఠా సామాజిక వర్గానికి రిజర్వేషన్లు ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అనుకూలమేనని, ఆ రాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండేచెప్పారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఆ సామాజిక వర్గానికి చెందిన నాయకులు కొందరుగత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అఃలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కోటా కోసం నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న కార్యకర్త మనోజ్ జరంగే పాటిల్ తన దీక్షను విరమించాలని ఈ సందర్భంగా నేతలు ఓ తీర్మానం చేశారు. దానిపై సిఎం ఏక్‌నాథ్‌శిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపి చీఫ్ శరద్ పవార్, శివసేన యూబిటి నేత ఉద్ధవ్ ఠాక్రే తరఫున హాజరైన అనిల్ పరాబ్‌లు సంతకాలుపెట్టారు. చట్టపరంగా రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రభుత్వానికి కొంత సమయం కావాలని, అంతవరకు మరాఠా సామాజికవర్గం నేతలు సంయమనం పాటించాలని శిండే అన్నారు. ఈ విషయంపై జరంగే కూడా ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. అంతకుముందు జరంగే మీడియాతో మాట్లాడుతూ తమకు ప్రత్యేకంగా కోటా ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని, కుంబీ కులంలో చేర్చితే సరిపోతుందని చెప్పారు. మరాఠాలు కుంబీ కులానికి చెందిన వారని, ఆ కులం ఒబిసి కేటగిరీ కిందకి వస్తుందని వ్యాఖ్యా నించారు. రిజర్వేషన్లఅంశాన్ని పరిష్కరించేందుకు షిండే ప్రభుత్వం ఓ విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ లక్షల మంది ధృవపత్రాలను పరిశీ లించింది. వారిలో కేవలం 11,530 మంది మాత్రమే కుంబీలుగా ధృవపత్రాలు కలిగి ఉన్నారని ఆ కమిటీ నివేదిక పేర్కొంది. మరాఠా కోటా ఆందోళనల నేపథ్యంలో మహారాష్ట్ర వ్యాప్తంగా కొన్ని రోజులుగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు వాటిలోకి దూరి పరిస్థితిని మరింత జటిలం చేయవద్దని సిఎం షిండే సూచించారు. అల్లర్ల కారణంగా మరాట్వాడా ప్రాంతంలోని అయిదు జిల్లాల్లో ఇప్పటికే ఆర్టీసి బస్సు సర్వీసులను నిలిపివేశారు. ఆందోళనకారులు ఇద్దరు ఎమ్మెల్యేల నివాసాలకు నిప్పు పెట్టిన నేపథ్యంలో బీడ్‌లో కర్ఫ్యూ విధించి వ్యక్తులు గుమిగూడటాన్ని అధికారులు నిషేధించారు. ఇదిలా ఉండగా మరాఠా సామాజిక వర్గ ప్రజలకు అధికారులు కొత్తగా కుంబీ కుల ధృవీకరణ పత్రాలను అందచేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో వారు ఒబిసి ప్రయోజనాలు పొందే అవకాశం లభించినట్లయింది.

# కొన్ని దశాబ్దాలుగా చేయలేని పనులు 9 యేళ్లలో చేశాం: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబర్1:** కొన్ని దశాబ్దాలుగా పనులను భారత్- బంగ్లాదేశ్‌లు గత 9 ఏళ్లలో చేశాయని మోడీ అన్నారు. ఇరుదేశాల మధ్య సహకారం కొత్త శిఖరాలకు చేరుకుందని తెలిపారు. భారత్ సహకారంతో బంగ్లాదేశ్‌లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ బుధవారం బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో కలిసి పర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. 'భారత్-బంగ్లాదేశ్ మధ్య సహకారం విజయవంతమైంది. కొన్ని దశాబ్దాలుగా చేయాలనేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను గత 9 ఏళ్లలో ఇరు దేశాలు కలిసి చేశాయి. ఇది ఎంతో సంతోషించదగిన విషయ్మం అని ప్రధాని అన్నారు. భారత్ సహకారంతో బంగ్లాదేశ్ పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో అఖౌరా అగర్తలా క్రాస్ బోర్డర్ రైల్ లింక్, ఖుల్నా-మొంగ్లా పోర్ట్ రైలు లైన్, మైత్రి సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. అఖౌరా -అగర్తలా క్రాస్ బోర్డర్ రైలై లింక్ ప్రాజెక్ట్ పొడవు 12.24 కి.మీ.భారత్‌లో 6.78 కి.మీ. బంగ్లాదేవ్‌లో 5.46 కి.మీ. మేర దీని నిర్మాణం జరిగింది. భారత ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ కోసం రూ. 392 కోట్లు ఖర్చు చేసింది. ఖుల్నా- మొంగ్లా పోర్ట్ రైలు లైన్ నరపాజెక్ట్ వ్యయం388.92 మిలియన్ డాలర్లు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఖుల్నా రైల్వే నెట్‌వర్క్‌ను బంగ్లాదేశ్‌లో రెండో అతిపెద్ద ఓడరేవు మొంగ్లా వరకు పొడిగించారు. దీని పొడవు65 కి.మీ. ఇక మైత్రి సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా బంగ్లాదేశ్‌లోని ఖుల్నా డివిజన్‌లో ఉన్న రాంపాల్ వద్ద 1320 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పవర్‌ప్లాంట్‌ను నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను బంగ్లాదేశ్ ఇండియా ఫ్రెండ్‌షిప్ పవర్ కంపెనీ లిమిటెడ్ (బిఐఎఫ్‌పిసిఎల్) చేపట్టింది.

# అమెరికాలో పంది గుండె అమర్చిన మరో వ్యక్తి మృతి

**వాషింగ్టన్,నవంబర్1:** అమెరికాలో పంది గుండె అమర్చిన మరో వ్యక్తి కన్నుమూశాడు.ఫౌసెట్ (58) కు సెప్టెంబరు 20న జన్యుపరంగా మార్పులు చేసిన



పంది గుండెను వైద్యులు శస్త్రచికిత్స చేసి అమర్చారు. 40 రోజల తర్వాత ఆ గుండె వైఫల్యం చెందడంతో లారెన్‌సన్ మృతిచెందినట్లు యూనివర్సిటీ ఆఫ్ మేరీ ల్యాండ్ స్కూల్ ఆఫ్ మెడిసన్ వెల్లడించింది. తొలుత నెల రోజుల పాటుఅది మెరుగ్గానే పనిచేసిందని ఆ తరువాత నుంచి క్షీణించడం మొదలైందని పేర్కొంది. లారెన్స్ ఫౌసెట్ శస్త్ర చికిత్స పూర్తయిన తరువాత అతడి ఆరోగ్యం కుదుటపడినట్లు కనిపించింది. ఫిజియో థెరపిలో పాల్గొన్నాడు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ భార్యతోకార్డ్ ఆడేవాడు. ఇటీవల అతని గుండె వైఫల్య సంకేతాలు చూపించింది. వైద్యులు తీవ్రంగా శ్రమించినా లారెన్స్ అక్టోబరు 30న తుది శ్వాస విడిచాడని ఆయనకు చికిత్స చేసి ఆస్పత్రి ఒక ప్రకటన విడుదల చేసింది.జంతువుల అవయవాలు మార్పేప్రక్రియ వైద్య పరిభాషలోజెనో ట్రాన్స ప్లాంటేష్ అంటారు. అవయవాలు తక్కువగా అందుబాటులోఉన్న నేపథ్యంలో ఈ మార్గాన్ని ఎంచుకుంటారు. ఈ శస్త్రచికిత్స జరిగినప్పు మానవుల్లో రోగనిరోధక శక్తి కారకాలు కొత్తగా అమర్చిన జంతుఅవయాలపై దాడి చేస్తుంటాయి. అయితే శాస్త్రవేత్తలు జన్యుపరమైన మార్పు చేసి అమరుస్తారు అయినా ఫలిచండంలేదు. గతేడాది డేవిడ్ బెనన్నట్ (57) అనేవ్యక్తి కి పంది గుండెను అమర్చారు అతడు సుమారు రెండు నెలలు మాత్రమే జీవించాడు.

# రచయిత్రి నందిని దాస్‌కు బ్రిటిష్ అకాడమి బుక్ ప్రైజ్

**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత్‌లో జన్మించిన రచయిత్రి నందినిదాస్‌కు అరుదైన గౌరవం లభించింది. గ్లోబల్ కల్చరల్ అండర్‌స్టాండింగ్‌లో ప్రతిష్టాత్మక బ్రిటిష్ అకాడమి బుక్ ప్రైజ్ 2023ను ఆమె గెలుచుకున్నారు. కోర్టింగ్ ఇండియా, ఇంగ్లండ్, మొఘల్ ఇండియా అండ్ ఆర్జిన్స్ ఆఫ్‌యూరప్ అనే పుస్తకానికి గాను ప్రముఖ అంతర్జాతీయ నాన్‌ఫిక్షన్ ప్రైజ్ ఆమెకు దక్కింది. అవార్డు కింద 25,000 జిబిపి విలువైన బహుమతి నందినిదాస్‌కు అందచేయనున్నారు. లండన్‌లో బ్రిటిష్ అకాడమిలో జరిగిన వేడుకలో ఈ యేడాది విజేతను వెల్లడించారు. నందినిదాస్ బ్రిటన్‌లో విద్యావేత్తగా పేరొం దారు. యూని వర్సిటీ ఆఫ్ ఆక్స్ ఫర్డ్‌లో ఇంగ్లీష్ ఫ్యాకల్టీలో పనిచే స్తున్న



నందిని 17 వశతాబ్దం ప్రారంభంలో భారత దేశంలోకి తొలి ఆంగ్ల రాయబారి సర్ థామస్ రో రాక నుంచి మొఘల్, బ్రిటిష్ సామ్రాజ్యం యొక్క మూలాలపై నూతన దృక్పథాన్ని ఆవిష్క రించడానికి ప్రయత్నించింది. భారత, బ్రిటిష్ రాజకీయ ప్రముఖులు, అధికారులు, వ్యాపారుల సమకాలీన మూలాలను ఉపయోగించడం ద్వారా ఆమె కథకు అసమానమైన తీక్షణతను ఆపాదించిందని ప్రైజ్ జ్యూరీ ఛైర్ ప్రొఫెసర్ చార్లెస్ ట్రిప్ పేర్కొన్నారు.

# అయోధ్యలో రాముడికి 8 అడుగుల బంగారు సింహాసనం

**అయోధ్య, నవంబరు 1:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మిస్తున్న రామ మందిరం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శిల్పకారులు ఆలయానికి తుది మెరుగులు దిద్దుతున్నారు. వచ్చే యేడాది జనవరి 22న ఆలయంలో దేవతామూర్తులను ప్రతిష్ఠించనున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ్ ట్రస్ట్ తెలిపింది. ఈ నేపథ్యంలో రామ మందిరానికి సంబంధించి మరో ఆసక్తికర విషయాన్ని ట్రస్టు సభ్యుడు అనిల్ మిశ్రా వెల్లడించారు. గర్భగుడిలో శ్రీరాముడి విగ్రహాన్ని బంగారు పూత పూసిన ఎనిమిది అడుగుల ఎత్తు, నాలుగు అడుగుల వెడల్పుతో ఉన్న పాలరాతి సింహాసనంపై ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ సింహాసనానికి రాజస్థాన్‌లో శిల్పకారులు తుది మెరుగులు దిద్దుతున్నారని, డిసెంబరు 15 నాటికి ఇది అయోధ్యకు చేరుకుంటుందన్నారు.

# శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ దాడి

## జర్నలిస్టు కుటుంబంలో 19 మంది దుర్మరణం

**జెరూసలేం, నవంబరు 1:** హమాస్ నెట్‌వర్క్‌ను భూస్థాపితం చేయడమే లక్ష్యంగా గాజాలో ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ సైన్యం ఓవైపు వైమానిక దాడులతో విరుచుకుపడుతూనే భూతల పోరు సాగిస్తోంది. ఈ క్రమంలోనే గాజా శివార్లలోని జబాలియాలో శరణార్థ శిబిరం ఉన్న అపార్ట్‌మెంటుపై బాంబు దాడి జరిగింది. కాగా ఈ ఘటనలో ప్రముఖ మీడియా సంస్థ అల్‌జజీరాకు చెందిన ఓ జర్నలిస్టు 19 మంది కుటుంబసభ్యులను కోల్పోయినట్లుతెలుస్తోంది. ఈ మేరకు అల్‌జజీరా తమ కథనంలో వెల్లడించింది. గాజా బ్యూరోలో బ్రాడ్‌కాస్ట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న మహ్మద్ అబు అల్ ఖుమ్‌సన్ కుటుంబంలో 19



మంది శరణార్థ శిబిరంలో ప్రాణాలు కోల్పోయారని ఆ కథనం పేర్కొంది. ఖుమ్‌సన్ తండ్రి, సోదరుడు, ఇద్దరు సోదరీమణులు, ఎనిమిది మంది మేనళ్లులు, మేనకోడళ్లు, ఇతర కుటుంబసభ్యులు ఈ దాడిలో మరణించినట్లు తెలిపింది. ఇది ఇజ్రాయెల్ దళాలు జరిపిన 'మారణహోమం' అంటూ అల్‌జజీరా ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. కాగా ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో ఈ మీడియా సంస్థకు చెందిన మరో జర్నలిస్ట్ తన భార్యాపిల్లలను కోల్పోయిన విషయం విదితమే. ఈ శరణార్థ శిబిరంపై జరిగిన దాడిలో 50 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు పాలస్తీనా అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో హమాస్ కమాండర్ ఇబ్రహీమ్ బియారీ కూడా మరణించినట్లు ఇజ్రాయెల్ మిలిటరీ అధికార ప్రతినిధి వెల్లడించారు. అక్టోబరు 7 నాటి హమాస్ దాడిలో బియారీ కీలక పాత్ర పోషించినట్లు పేర్కొంది. అయితే ఈ వార్తలను హమాస్ తోసిపుచ్చింది. ఆ శిబిరంలో తమ నేతలెవరూ లేరని పేర్కొంది. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపుదాడి తర్వాత, గాజాలోని హమాస్ నెట్‌వర్క్‌పై ఐడిఎఫ్ విరుచుకుపడింది. ఈ యుద్ధం ఆరంభం నుంచి ఇప్పటి వరకు గాజా స్ట్రిప్‌లో హమాస్‌కు చెందిన 11వేలకుపైగా లక్ష్యాలపై తాము దాడుల చేశామని ఇజ్రాయెల్ ఆర్మీ వెల్లడించింది. మరోవైపు గాజాలో ఇజ్రాయెల్ భూతల దాడులు విస్తరిస్తోంది. ఈ క్రమంలో జరిగిన ఘర్షణల్ల 9 మంది సైనికులు మరణించినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. మరో ఇద్దరు జవాన్లు తీవ్రంగా గాయపడినట్లు పేర్కొంది. దీంతో ఈ యుద్ధంలో ఇప్పటి వరకు ఇజ్రాయెల్ వైపు 326 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు.

### ఇజ్రాయెల్‌తో సంబంధాలను తెంచుకున్న బొలీవియా!

ఇజ్రాయెల్‌తో వివిధ దేశాల దౌత్య సంబంధాలను, హమాస్‌తో యుద్ధం తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. తాజాగా బొలీవియా దేశం ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను తెంచుకుంది. మరో రెండు లాటిన్ అమెరికా దేశాలు కూడా తమ రాయబారులను వెనక్కి పిలిపించాయి. 'ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను తెంచుకోవాలని బొలీవియా నిర్ణయించుకొంది. ఇజ్రాయెల్ సైన్యం గాజాలో దూకుడుగా చేస్తున్న సైనిక చర్యను ఖండిస్తూ ఈ నిర్ణయం తీసుకొన్నాం' అని ఆ దేశ ఉప విదేశాంగ శాఖ మంత్రి ఫ్రెడ్డీ మమానీ ప్రకటించారు. అంతేకాకుండా గాజా పట్టీకి మానవతా సాయాన్ని పంపిస్తామని బొలీవియా మినిస్టర్ ఆఫ్ ప్రెసిడెన్సీ మారియా నెలా ప్రకటించారు. తక్షణమే ఇజ్రాయెల్ దాడులను ఆపేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ దాడుల్లో వేల మంది ప్రాణాలు కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు కొలంబియా, చిలీ కూడా గాజాలో ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ తమ రాయబారులను వెనక్కి పిలిపిస్తున్నట్లు ప్రకటించాయి. చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ట్విట్టర్‌లో స్పందిస్తూ, ఇజ్రాయెల్ పాల్పడుతున్న అంతర్జాతీయ మానవ హక్కుల ఉల్లంఘనలను ఏమాత్రం సహించలేమన్నారు. వామపక్ష ప్రభుత్వాలున్న లాటిన్ అమెరికా దేశాలు మొదటి నుంచి పాలస్తీనా పట్ల సానుభూతితో ఉన్నాయి. మరోవైపు మంగళవారం చైనాకు చెందిన అలీబాబా, బైడు కంపెనీలు తమ ఆన్‌లైన్ డిజిటల్ ప్రపంచ పటాల్లో మార్పులు చేశాయి. అయితే కొత్తగా అందుబాటులోకి తెచ్చిన మ్యాప్‌ల్లో ఇజ్రాయెల్ పేరును వెల్లడించకపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆ మ్యాప్‌లలో ఇజ్రాయెల్ అంతర్జాతీయ సరిహద్దులు, పాలస్తీనా భూభాగాలను పేర్కొన్న ఈ సంస్థలు, ఇజ్రాయెల్ మ్యాప్ వద్ద ఆ దేం పేరును మాత్రం పేర్కొనలేదు. ఈ విషయాన్ని తొలుత అమెరికాకు చెందిన వాల్‌స్ట్రీట్ జర్నల్ గుర్తించింది. అయితే గాజాలో దాడులను చైనా వ్యతిరేకిస్తున్న వేళ ఈ మ్యాప్‌లు బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది.

### ఇజ్రాయెల్ - హమాస్ పోరు తర్వాత తొలిసారి బైడెన్-జిన్‌పింగ్ భేటీ!



అమెరికా, చైనా మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకోనుంది. ఈ నెలాఖరులో అగ్రరాజ్య అధినేత జో బైడెన్ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమావేశం కానున్నారు. ఈ భేటీని అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ధ్రువీకరించింది. కాగా ఇజ్రాయెల్-హమాస్ పోరు నేపథ్యంలో ఈ దేశాధినేతల భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. నవంబరు చివర్లో శాన్‌ఫ్రాన్సిస్కో వేదికగా ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార మండలి శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సదస్సులో భాగంగానే బైడెన్, జిన్‌పింగ్ భేటీ జరగనున్నట్లు శ్వేతసౌధం మీడియా కార్యదర్శి జీన్ పెర్రీ వెల్లడించారు. 'జిన్‌పింగ్‌తో భేటీ కోసం తాను ఎదురుచూస్తున్నట్లు బైడెన్ తెలిపార' అని పెర్రీ పేర్కొన్నారు. అయితే వీరిద్దరి మధ్య ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం అంశం చర్చకు వస్తుందా? లేదా అన్నదానిపై వైట్‌హౌస్ స్పష్టతనివ్వలేదు. ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అమెరికా పూర్తి మద్దతు ప్రకటిస్తున్న విషయం విదితమే. ఇటీవల బైడెన్ టెల్ అవీవ్‌కు వెళ్లి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో సమావేశమయ్యారు. మరోవైపు డ్రాగన్ పాలస్తీనీయులకు మద్దతుగా వ్యాఖ్యలుచేసింది. 'ఇజ్రాయెల్‌కు తమ దేశాన్ని రక్షించుకునే హక్కు ఉంది. కానీ అది అంతర్జాతీయ మానవతా చట్టాల పరిధికి లోబడి మాత్రమే ఉండాలి' చైనా ఇజ్రాయెల్‌కు సూచించింది. అంతేకాకుండా పాలస్తీనాను స్వతంత్ర దేశంగా మార్చడమే ఈ యుద్ధానికి ఏకైక పరిష్కారమని ఇటీవల చైనా పునరుద్ఘాటించింది. మరోవైపు శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగే అపెక్ సదస్సుకు భారత్ ప్రధాని నరేంద్ర మోడీని కూడా బైడెన్ ఆహ్వానించారు. అయితే ఈ సదస్సుకు మోడీ స్థానంలో కేబినెట్ స్థాయి మంత్రి హాజరయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

### గాజా.. ఇది వేలాది మంది చిన్నారుల శ్మశాన వాటిక

ఇజ్రాయెల్ జరుపుతోన్న దాడుల్లో గాజాలో రోజుకు సరాసరి420 మంది చిన్నారులు మరణిస్తే లేదా గాయాలపాలవుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇజ్రాయెల్- హమాస్ మధ్య జరుగుతోన్న యుద్ధం రోజురోజుకి భీకరంగా మారుతోంది. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న ప్రతి దాడుల్లో నిత్యం వందల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. యుద్ధం మొదలైన పక్షం రోజుల్లోనే ఇరువైపుల మరణాల సంఖ్య 10వేలు దాటినట్లు అంచనా గాజాలోనే ఈ సంఖ్య 8వేలు దాటింది. ఈ భీకర పోరులో అభం శుభం తెలియని చిన్నారులు బలవుతుండటం యావత్ ప్రపంచాన్ని కలచివేస్తోంది. రోజుకు సరాసరి 420 మంది చిన్నారు మరణించడమో, గాయాల పాలవు తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇలా వేలమంది చిన్నారుల మరణంతో 'గాజ్జా చిన్నారుల శ్మశాన వాటికగా మారిందని ఐరాస చిన్నారు విభాగం యునిసెఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ యుద్ధంలో పక్షం రోజుల్లోనే చిన్నారు మరణాలు సంఖ్య పదులు, వందలలోన మొదలై వేల సంఖ్యకు చేరుకోవటం ఆందోళనకరం ఇప్పటి వరకు 3450 మందికి పైగ ఆ చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. సరాసరి రోజుకు 420 మంది ప్రాణాలు కోల్పోవడం/గాయపడటం భయంకరమైన విషయం ఈ సంఖ్య క్రమంగా పెరగడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. గాజా.. వేలమంది చిన్నారుల శ్మశాన వాటికగా మారింది. ప్రతి ఒక్కరికీ ఆదో ప్రత్యక్షనరకమని గాజలో చిన్నారు పరిస్థితి,మరణాలపై ఆందోళ వ్యక్తం చేస్తూ యునిసెఫ్ ఓ ప్రకటన విడుదల చేసింది. బాంబులు, మోర్టార్లకంటే ఎక్కువగా గాయలతో, మంచి నీళ్ల కోసం ఇక్కడి చిన్నారులు తీవ్ర ముప్పు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. గాజాలో 10 లక్షల కంటే ఎక్కువ మంది చిన్నారు. నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో సాధారణంగా వినియోగించే మంచినీటిలో 5శాతం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉంది. చిన్నారు మరణాలు, ముఖ్యంగా గుక్కెడు నీటికోసం చంటిపిల్ల ఆరాటం పెను ముప్పుగా మారింది.డీ హైడ్రేషన్‌తోనూ పిల్లలు చనిపోయే ప్రమాదం పొంచివుంది. గాయాలపాలవుతున్న చిన్నారుల విషయానికొస్తే.. ఇప్పటివరకు 6300 మంది పిల్లలు తీవ్రంగా గాయపడానదరు. ఓవైపు గాయాలు, మరోవైపు మానసిక భయాలు వారిని వెంటాడుతున్నాయి. సుమారు 8 లక్షలకు పైగా చిన్నారులకు ఆరోగ్యరక్షణ అవసరం. వారి భవిష్యత్తు మరో పీడలకు అని యనిసెఫ్ వెల్లడించి. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు మరిణించిన వారిలో 70శాతం మంది చిన్నారులు, మహిళలే ఉన్నట్లు తెలిపింది.

### గాజాలోని విదేశీయులకు ఊరట.. రఫా సరిహద్దు క్రాసింగ్ తెరిచిన ఈజిప్టు

ఇజ్రాయెల్ ప్రతీకార దాడులతో గాజా నగరం మురుభూమిని తలపిస్తోంది. ఇప్పటి వరకు



ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో గాజాలో 8,525 మంది మృతి చెందినట్లు హమాస్ ఆధీనంలోని ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఈ క్రమంలోనే గాజాలోని రఫా సరిహద్దు క్రాసింగ్‌ను ఈజిప్ట్ తెరిచింది. దీంతో విదేశీ పాస్‌పోర్టు కలిగిన వ్యక్తులు ఈ సరిహద్దు ఉగండా ఈజిపన్టలోకి ప్రవేశిస్తున్నారు. మరోవైపు బాంబు దాడుల్లో గాయపడి, అత్యవసర చికిత్స అవసరమైన 81 మంది గాజా వాసులకు తమ దేవంలో చికిత్స అందించనున్నట్లు ఈజిప్ట్ ఒక ప్రకటనలో తెలిపింది. అంబులెన్స్‌ల ద్వారా వారిని తీసుకొచ్చినట్లు వెల్లడించింది. గాజాలో 44 దేశాలకు చెందిన వారు నివస్తున్నట్లు సమాచారం. వీరిలో ఐక్యర్యాసమితి సహా 28 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఉన్నారు. గాజాపై ఇజ్రాయే దాడులు ప్రారంభమైన నాటి నుంచే రఫా సరిహద్దు క్రాసింగ్ తెరవడం ఇది రెండోసారి కొద్ది రోజులక్రితం మానవతా సాయం కింద ఆమెరికా అందించే సామాగ్రిని గాజాకు తరలించేందుకు ఈ సరిహద్దులను తెరిచారు. గాజాలో పరిస్థిలు రోజు రోజుకు దిగజారుతున్న నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న విదేశీ పౌరులు, ఇతర దేశాల పౌరసత్వం కలిగినవారు సురక్షితం ప్రాంతాలకు వెళ్లేందుకు వీలుగా రఫా సరిహుద్ద కాంగ్రెస్‌ను ఈజిప్ట్ తెరిచినట్లు అంతర్జాతీయ వార్తా కథనాలు పేర్కొన్నాయి. మరోవైపు గాజాలో కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఇంటర్నెట్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. గత ఐదు రోజుల్లో గాజాలో ఇది రెండో అతిపెద్ద అంతరాయమని మానవతా సాయం అందించే సంస్థలు తెలిపాయి. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో తమ సహాయక చర్యలకు ఇవి తీవ్ర అంతరాయం కలిగిస్తాయని మానవతా సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. గాజాలోపౌరులకు మానవతా సాయం కింద బుధవారం సహాయక సామానగ్రి అత్యవసరాలో కూడిన 200 ట్రక్కులు ఈజిప్ట్‌నుంచి గాజాకు చేరుకున్నాయి.

# జడ్జికి మరణశిక్ష విధించండి

## కోర్టును ఆశ్రయించిన వ్యక్తి

## అతడికి 6 నెలలు జైలుశిక్ష విధించిన కోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** తన పిటిషన్‌ను కొట్టివేసిన న్యాయమూర్తికి మరణశిక్ష విధించాలని కోరుతూ ఒక వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. పరిశీలించిన ధర్మాసనం, న్యాయమూర్తిని కించపరచడంతో పాటు కోర్టు ధిక్కారానికి పాల్పడినందుకు ఆ వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష, రూ.2,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించకపోతే మరో ఏడు రోజులు జైల్లో ఉంచాలని ఆదేశించింది. పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌కు చెందిన నరేష్ శర్మ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్‌దాఖలుచేశారు. తనతోపాటు భారత ప్రజలపై తీవ్ర నేరాలకు పాల్పడిన కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ, ముంబై, బెంగళూరు పోలీసులు, సర్‌దొరాబ్జీ టాటా ట్రస్ట్, సర్ రతన్ టాటా ట్రస్ట్, కేంద్ర మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్‌లపై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్ చేశాడు. కాగా, ఢిల్లీ హైకోర్టు సింగిల్ జడ్జి ఈ పిటిషన్‌ను కొట్టివేయడంతో పాటు ఆ వ్యక్తికి జరిమానా విధించారు. ఈ నేపథ్యంలో అతడు డివిజన్ బెంచ్‌కు అపీల్ చేశాడు. తనకు పరువు నష్టం కలిగించడంతో పాటు దేశద్రోహ నిర్ణయం తీసుకున్న ఆ న్యాయమూర్తికి మరణశిక్ష విధించాలని పిటిషన్‌లో కోరాడు. ఆ మహిళాజడ్జిపై పోలీస్ కేసు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశాడు. మరోవైపు ఈ పిటిషన్‌ను పరిశీలించిన ద్విసభ్య ధర్మాసనం అపీల్ చేసిన వ్యక్తికి ఆగస్ట్‌లో షోకాజ్‌నోటీస్ జారీ చేసింది. హైకోర్టు మహిళా న్యాయమూర్తిపై నిరాధార ఆరోపణలు చేయడంతోపాటు ఆమెను దెయ్యంతో పోల్చినందుకు అతడిపై కోర్టు ధిక్కార చర్యలు ఎందుకు తీసుకోకూడదు అని ఆ నోటీస్‌లో ప్రశ్నించారు. ఐఐటి కాన్పూర్, ముంబైతోపాటు అమెరికాలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఇంజనీరింగ్ చదివిన అపీల్‌దారుడు నరేష్ శర్మకు భారత రాజ్యాంగం, భారత చట్టాలపై గౌరవం లేకపోవడంపై జస్టిస్ సురేష్ కుమార్ కైట్ నేతృత్వంలోని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దిగజార్చడం, అనాగరిక పద్ధతిలో పిటిషన్ దాఖలు చేయడంపై మండిపడింది. అంతేగాక సిట్టింగ్ జడ్జిని కించపరిచే పదజాలం వాడినందుకు, కోర్టు ధిక్కారానికి పాల్పడినందుకు ఢిల్లీ హైకోర్టు ధర్మాసనం నరేష్ శర్మకు ఆరు నెలలు జైలు శిక్ష , రూ.2,000 జరిమానా విధించింది. ఆ జరిమానా చెల్లించకపోతే మరో ఏడు రోజుల జైలులో ఉంచాలని అక్టోబర్ 31న తీర్పు ఇచ్చింది.



# డబ్ల్యుహెచ్‌వోలో బంగ్లా ప్రధాని కుమార్తెకు కీలక పదవి

**న్యూఢిల్లీ, నవంబరు 1:** ప్రపంచ ఆరోగ్య సంస్థలో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా కుమార్తె సైమావాజెద్ కీలక పదవి చేపట్టనున్నారు. డబ్ల్యుహెచ్‌వో ఆగ్నేయ ఆసియా ప్రాంత తదుపరి రీజినల్ డైరెక్టర్‌గా వాజెద్ నామినేట్ అయ్యారు. ఈ మేరకు బుధవారం జరిగిన డబ్ల్యుహెచ్‌వో రీజినల్ కమిటీ 67వసమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ పదవికి సైమా వాజెద్‌తో పాటు డబ్ల్యుహెచ్‌వో సీనియర్ అధికారి డా.శంభుప్రసాద్ ఆచార్య కూడా పోటీపడ్డారు. ఆయనను నేపాల్ ప్రతిపాదించింది. ఈక్రమంలోనే ఢిల్లీలో బుధవారం జరిగిన రీజినల్ కమిటీ సమావేశంలో దీనిపై ఓటింగ్ చేపట్టారు. ఇందులో వాజెద్‌కు అనుకూలంగా 8 ఓట్లు వచ్చాయి. ఆచార్యకు రెండు ఓట్లు వచ్చాయి. దీంతో వాజెద్‌ను నామినేట్ చేస్తున్నట్లు కమిటీ తీర్మానించింది. వచ్చే ఏడాది జనవరి 22,27 మధ్య జెనీవాలో జరిగే 154వ డబ్ల్యుహెచ్‌వో ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశంలో ఆమె ఎన్నికను ఆమోదించనున్నారు. 2024 ఫిబ్రవరి 1 నుంచి వాజెద్ రీజినల్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తమ ప్రకటనలో వెల్లడించింది. అయిదేళ్లపాటు ఆమె ఈ పదవిలో కొనసాగనున్నారు. తన ఎంపికపై సైమా వాజెద్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆమె ఆటిజం, న్యూరోడెవలప్‌మెంట్ డిజార్డర్ వంటి వ్యాధులపై బంగ్లా జాతీయ అడ్వైజరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఈ రీజినల్ కమిటీలో బంగ్లాదేశ్, నేపాల్‌తోపాటు భారత్, భూటాన్, ఉత్తరకొరియా, ఇండోనేషియా, మాల్దీవులు, మయన్మార్, శ్రీలంక, థాయ్‌లాండ్, తైమోర్ లెస్తే సభ్య దేశాలుగా ఉన్నాయి.

# భారత నావికాదళం బ్రహ్మోస్ క్షిపణి పరీక్ష విజయవంతం

**న్యూఢిల్లీ, నవంబరు 1:** బంగాళాఖాతంలోని యుద్ధనౌక నుంచి సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్‌ను భారత నావికాదళం బుధవారం విజయవంతంగా పరీక్షించింది. కార్యాచరణ సంసిద్ధత కోసం జరిపిన టెస్ట్ ఫైరింగ్ సకాలంలో లక్ష్యాన్ని విజయవంతంగా చేరుకుంది. ఇండియన్ నేవీకి చెందిన తూర్పు కమాండ్‌లోని బంగాళా ఖాతంలో ఫైరింగ్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఆర్‌క్లాస్ డిస్ట్రాయిర్ షిప్, దాని ఆయుధాలు పూర్తిగా దేశీయంగా తయారై ఆత్మనిర్భర్ భారత్‌కు, సముద్రంలో భారతనేవీ ఫైర్ పవర్‌కు సంకేతంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా చైనా పిఎల్‌ఎ నేవీనుంచి ఎదురయ్యే ప్రతికూలతలతో సహా అన్ని సవాళ్లను ఇవి సమర్థవంతంగా ఎదుర్కొనున్నాయి. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఉన్నతాధికారుల సమాచారం ప్రకారం, భారత్, రష్యాసంయుక్త వెంచర్‌గా సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులను ఉత్పత్తి చేస్తున్నాయి. వీటిని జలాంతర్గాములు, నౌకలు,విమానాలు, ల్యాండ్ ప్లాట్‌ఫాం నుంచి 2.8 మ్యాక్ వేగంతో, దాదాపు మూడు రెట్ల ధ్వని



వేగంతో ప్రయోగించవచ్చు. పిలిప్పీన్స్‌కు కూడా భారత్ ఎగుమతి చేస్తోంది.





కార్తీక మాసం త్వరలో ఆరంభం కానుంది ఇందుకోసం వశిష్ట ఎన్టీఆర్ స్నాన ఘట్టం కొండాలమ్మ గుడి వద్ద స్నాన ఘట్టం మనం చేయాలని పేరుకుపోయిన మట్టిని తొలగించి స్నానమాచరించే వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని మునిసిపల్ చైర్మన్ బర్రె శ్రీ వెంకటరమణ ఆదేశించారు వార్డు కౌన్సిలర్ జయరాజు కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ప్రభాతవార్త నరసాపురం

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## నర్సాపురం ఆర్డీవోను కలసిన డాక్టర్ చినిమిల్లి
### వై ఎన్ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్



ప్రభాతవార్త నరసాపురం : నర్సాపురం కొత్త ఆర్డీవోగా పదవీ బాధ్యతలు చేపట్టిన డా. ఏం. అచ్యుత్ అంబరీష్ ను స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛాన్ని అందచేశారు. 'నర్సాపురం ఆర్డీవోగా ఎవరు వచ్చినా కళాశాలకు ఎక్స్ అఫిషియో ప్రెసిడెంట్ గా ఉంటారని, కళాశాల కార్యక్రమాలలో పాల్గొని, కళాశాల అభివృద్ధికి మీ సహాయ సహకారాలు అందచేయాలని ' ఈ సందర్భంగా ఆయనను కోరారు.

## ఘనంగా వేంపాటి సత్య నారాయణ మూర్తి శత జయంతి వేడుకలు

కైకలూరు నవంబర్ 1 (ప్రభాతవార్త) కైకలూరు పట్టణంలోని ఎస్టీ కాలనీ నందు స్వాతంత్ర సమరయోధులు, మానవత్వం మూర్తి భవించిన వేంపాటి సత్యనారాయణ మూర్తి శత జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించి 40 మంది పేదలకు దుప్పట్లు,టవల్స్, భోజనం ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారి కుమారులు వేంపాటి గోవింద చంద్రశేఖర్, విష్ణు రావులు మాట్లాడుతూ ఒక వైద్యుని గా, మానవత్వం మూర్తీభవించిన మూర్తిగా అందరి మన్ననలు, ప్రేమను పొందిన స్వాతంత్ర్య సమరయోధులు, అజాతశత్రువు, కర్మయోగి, శాంతమూర్తి మరియు ధన్యజీవి డాక్టర్ వేంపాటి సత్య నారాయణ మూర్తి శత జయంతి వేడుకలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వేంపాటి భానుకిరణ్, కట్టా వీర రాఘవులు, షేక్ భాషా, సమయం ఏసు బాబు, కాల్దరి సూర్య నారాయణ,



బుడాసాహెబ్ ట్రస్ట్ ట్రస్టీ బాబు,బందాసత్యనారాయణ ప్రసాద్ , మేస్త్రి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విషయంలో నిజమే గెలిచింది

నరసాపురం ప్రభాతవార్త : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్ట్ చేసి 52 రోజులు రిమాండ్ అనంతరం బెయిల్ పై బయటకు వచ్చిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ కేకు కట్ చేసిన డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి , రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు మరియు పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు.డా. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నిజం గెలిచిందని, ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు ని 52 రోజులు రిమాండ్ లో ఉంచినందుకు జగన్మోహన్ రెడ్డి భవిష్యత్తు లో తగినంత మూల్యం చెల్లించు కోక తప్పదన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి తాయారు, మాజీ కౌన్సిలర్ బోరా చిన్నాయమ్మ, పుప్పాల ఉమా మహేశ్వరి, బండి స్వర్ణలత, రంగి నీడి భరణి,



సుంకర రాజకుమారి, దేవి, రాధిక, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం ఆంధ్ర రాష్ట్రం : మంత్రి కారుమూరి

అత్తిలి – నవంబర్ 1( ప్రభాత వార్త ): పొట్టి శ్రీరాములు త్యాగం వల్లే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి లో కాలువ గట్టున ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆయన పూల మాల వేసి నివాళులు అర్పించారు .ఆంధ్ర రాష్ట్రం కోసం మనం ఏమిచేస్తున్నావో ఆలోచించాలన్నారు .ఆంధ్ర ప్రదేశ్ విడిపోయిన తర్వాత ముఖ్యమంత్రి ఐన జగన్ మహాత్ముడు కలలు గన్న గ్రామ స్వరాజ్యం తెచ్చారని అన్నారు .ప్రజలకు అన్ని శాఖలు చేరువలో ఉండేలా సచివాలయ వ్యవస్థ తెచ్చారని తెలిపారు .పార్టీ కుల , మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని చెప్పారు. ఏఎంసీ చైర్మన్ భరణి ప్రసాద్ , మండల వైసిపి అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ , జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ , సర్పంచ్ గంటా విజేత నాగరాజు , కంకటాల సతీష్ , రంభ సూరిబాబు , కోరుకొల్లు వెంకట్రావు , మద్దాల శ్రీనివాస్ , అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు, సన్నిధి సూర్యనారాయణ గుప్తా , దిరిశాల నాగబాబు , చిటికన వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు .




## ఆమోదంపొందిన లేఔట్లు జిల్లావెబ్సైటు లో ఉంటాయి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం నవంబర్ 1 ప్రభాతవార్త : జిల్లాలో ఆమోదం పొందిన లేఔట్లను ప్రజల పరిశీలన నిమిత్తం జిల్లా వెబ్ సైట్ లో ఉంచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులు, డిపిఓ, జిల్లాలోని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశమై లేవట్లపై సమీక్షించారు. అక్రమ లేఔట్లను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. ఆగస్టు 31, 2019 నాటికి ఉన్న లేఔట్లలో అనుమతి పొందినవి, అనుమతి లేనివి, ఎల్.అర్ స్కిన్ కింద క్రమబద్ధీకరించుటకు అనువుగా ఉన్న వాటి సమాచారాన్ని పక్కాగా సమర్పించాలన్నారు. అనుమతి పొందిన లేఔట్లను గ్రామాల వారీగా ప్రజలు పరిశీలించుకునేందుకు అణువుగా జిలా వెబ్సైట్లో ఉంచాలన్నారు. ఎలుడా పరిధిలో గుర్తించిన 625 లేవుట్ల సమాచారాన్ని వెంటనే ప్లానింగ్ సెక్రటరీ లతో తనిఖీ చేయించి నివేదిక సమర్పించాలన్నారు. దీని ద్వారా ప్రజల నుండి వచ్చే విజ్ఞాపనలపై సరైన సమాధానం ఇవ్వడానికి అనువుగా ఉండటంతో పాటు గ్రీవెన్స్ తగ్గుతాయన్నారు. అర్బన్ టౌన్ ప్లాన్ లాగా గ్రామాల్లో ప్లాన్ లేదని, సమిత్వ గ్రామ కంతము సంబంధించి సర్వేలో విలేజ్ ప్లాన్ లో డ్రెయిన్లు, రోడ్లు అప్రూవ్ చేయాల్సి ఉందన్నారు. దీనికంటే ముందుగా అప్రూవల్ లేఔట్లను గుర్తిస్తే సమిత్వ సర్వేకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. తొలుత జిల్లాలోని మున్సిపాలిటీల వారీగా అప్రూవ్డ్, అనుమతి లేని లే ఔట్స్ పై సమాచారాన్ని తెలుసుకున్నారు.ఈ సమావేశంలో ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విసి చంద్రశేఖర్, ప్లానింగ్ ఆఫీసర్ సురేఖ, డిపిఓ జీవీకే మల్లికార్జునరావు, భీమవరం టౌన్ ప్లానింగ్ అధికారి గౌర్, తణుకు, పాలకొల్లు, నరసాపురం, ఆకివీడు, తాడేపల్లిగూడెం టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతివారికి విశ్వాఖర్మ యోజన అందాలి :కలెక్టర్ ప్రశాంతి

భీమవరం నవంబర్ 1 ప్రభాతవార్త :గ్రామ గ్రామాన అర్హులైన ప్రతి ఒక్కరికి పీఎం విశ్వకర్మ యోజన పథకం ప్రయోజనం అందేలా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పీఎం విశ్వకర్మ యోజన పథకం అమలు కమిటీ సభ్యులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరిని సంబంధిత కార్పొరేషన్ ల అధికారులు తప్పక గుర్తించి దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు అర్హత కలిగిన చేతివృత్తుల వివరాలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. పూలమాలలు కట్టే మహిళలు, లేసు అల్లికదారులు కూడా ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఇప్పటివరకు 3,388 దరఖాస్తులను ఆన్లైన్లో స్వీకరించడం జరిగిందని, గ్రామ్ ప్రధాన్ లాగిన్ లో 1,591 దరఖాస్తులను వెరిఫై చేయడం జరిగిందని, ఇంకా 1,797 దరఖాస్తు పరిశీలన జరగాలన్నారు. కొన్ని గ్రామపంచాయతీల సర్పంచుల పేర్లు తప్పుగా నమోదు కావడం, మిస్ మ్యాచ్ కావడం వలన లాగిన్ ఐడీలు క్రియేట్ కాలేదని, వాటిని సరిచేసి క్రియేట్



చేయడం జరుగుతుంది అన్నారు. అలాగే సర్పంచులు లేని పంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్ కు లాగిన్ ఐడి క్రియేట్ చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ల అధికారులు, డి ఆర్ డి ఏ అధికారులు పథక ప్రయోజనంపై విస్తృత ప్రచారం కల్పించడంతోపాటు, అర్హులైన ప్రతి ఒక్కరిని రిజిస్టర్ చేయించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

## ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్యలు రాకూడదు :జె సి సుందరామిరెడ్డి



భీమవరం నవంబరు 1 ప్రభాతవార్త : జిల్లాలో ధాన్యం సేకరణకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.సుందరామిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టరు ఛాంబర్లో ధాన్యం సేకరణ పై సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజరు, జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షులుతో జిల్లా జాయింటు కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింటు కలెక్టరు మాట్లాడుతూవచ్చే వారంలో ధాన్యం పంట రైతు చేతికి వస్తుంది కాబట్టి ఖరీఫ్ సీజను లో ధాన్యం కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉండాలని, అందుకు అనుగుణంగా జిల్లా రైస్ మిలర్లు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అందులో భాగంగా మిల్లర్లు అవసరమైన గోనె సంచులు మరియు బ్యాంకు గ్యారంటీలు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అలాగే గత రబీ పంట కాలంలో మిల్లర్లు ఇంకా కస్టమ్ మిలింగు రైస్ సుమారుగా 52,000 మెట్రిక్ టన్నులు ప్రభుత్వానికి ఇవ్వవలసి ఉన్నందున వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే అన్ని ఆర్ బి కెలో ధాన్యం కొనుగోలుకు కావలసిన మెటీరియల్ అందజేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా స్నేహపూరిత వాతావరణంలో అధికారులు, సిబ్బంది పనిచేయాలన్నారు. ఎక్కడా కూడా గోనె సంచుల కొరత రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజరు టి.శివ రామ ప్రసాదు, ఏయస్ వో యం రవి శంకర్,జిల్లా రైసు మిల్లర్స్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, తదితరులు పాల్గొన్నారు..

## పాట్నాకు చెందిన రూ.99 లక్షల విలువ కలిగిన నిషేధిత సిగరెట్ బాక్సులు స్వాధీనం

**ప్రభాతవార్త–ఏలూరు :** రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన సిగరెట్లను అక్రమ రవాణా చేస్తున్నట్లు వచ్చిన సమాచారంపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడి నిర్వహించి రూ.99 లక్షల రూపాయల విలువ కలిగిన సిగరెట్ బాక్సులను సీజ్ చేశారు. సంబంధించి విజిలెన్స్ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్ రాష్ట్రంలోని పాట్నా నగరానికి చెందిన నిషేధిత సిగరెట్ బాక్సులు గుంటూరు జిల్లాకు తరలిస్తున్నారని సమాచారం మేరకు విజిలెన్స్ ఎస్పి కరణం కుమార్ ఆదేశాల మేరకు ఏలూరు త్రి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల వట్లూరు గ్రామంలోని జాతీయ రహదారిపై విజిలెన్స్ అధికారులు, తూనికలు, కొలతల శాఖ అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో బిఅర్ 01 జిఎల్ 5036 నెంబర్ గల బొలెరో వాహనంలో పాట్నా నగరానికి చెందిన 99 లక్షల విలువ గల నిషేధిత సిగరెట్ బాక్సులు అక్రమ రవాణా జరుగుతున్నట్లు గుర్తించారు. దీంతో బొలెరో వాహనంలో అక్రమంగా రవాణా చేస్తున్న 49,500 సిగరెట్ల పెట్టెలను సీజ్ చేసి కేసు నమోదు నిమిత్తం ఏలూరు టైటాన్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ తనికీల్లో విజిలెన్సు ఏజి పి.శ్రీధర్, విజిలన్స్ ఎస్ఐ సీహెచ్. రంజిత్ కుమార్, త్రీ టౌన్ ఎస్సై మణి కుమార్,



జీఎస్టీ అసిస్టెంట్ కమీషనర్ టి.విజయ భాస్కర్, డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ జగదీశ్వరయ్య, లీగల్ మెట్రోలోజి అధికారి ప్రశాంత కుమార్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పొట్టిశ్రీరాములు త్యాగానిరతి చిరస్మరనీయం
### ఆంధ్రారాష్ట్ర అవతరణ వేడుకల్లో కలెక్టర్ ప్రశాంతి

భీమవరం నవంబర్ 1 ప్రభాతవార్త : తెలుగు రాష్ట్రాలు ఆర్థిక ప్రగతికి, పురోభివృద్ధికి స్వతంత్ర బాటలు వేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రశాంతి అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు భీమవరం కలెక్టరేట్ ఆవరణలో బుధవారం కనులపండుగగా జరిగింది. తొలుత జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు. రవి ప్రకాష్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన వేడుకలను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి తో కలిసి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, జిల్లా అధికారులు పుష్పమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంలో విద్యాశాఖ చే ఏర్పాటుచేసిన మా తెలుగు తల్లికి మల్లెపూదండ, ఆంధ్రప్రదేశ్ థీమ్ సాంగ్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు వంటి మహనీయుల త్యాగఫలితమే భాష ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిందని, అట్టివారిని ఘనంగా స్మరించుకోవడానికి గొప్ప విషయంగా భావించాలన్నారు. మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేయాలని పొట్టి శ్రీరాములు రెండు నెలల పాటు ఉపవాస ఉంటూ దీక్ష చేయగా కేంద్ర ప్రభుత్వం భాషా ప్రయుక్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించిందన్నారు. ఆయన చేసిన ప్రాణ త్యాగం వలన ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. త్యాగధనుల స్ఫూర్తితో అధికారులు ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదామన్నారు. ఆయన త్యాగాలను మరువలేనివని, ఆయన ఆశయాలను కొనసాగిద్దామన్నారు. 68 వ సంవత్సరంలోకి అడుగిడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథం వైపు పయనిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలలో విద్య, వైద్యం, రైతుకు ప్రాధాన్యతనిస్తూ చేపట్టడంతో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో ముందు ఉందన్నారు. అభివృద్ధి పథంలో జిల్లాను తీసుకెళ్లేందుకు అధికార యంత్రాంగం, సిబ్బంది కష్టించి పని చేయాలన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి ఆనాటి మద్రాసు రాష్ట్రంలో తెలుగు ప్రజలే అత్యధిక సంఖ్యలో ఉండడంతో ప్రత్యేక రాష్ట్రం కావాలనే ఉద్యమం మొదలైందన్నారు. తెలుగు భాష వారికి ప్రత్యేక పాలన ఉండాలని 1914లో మద్రాసులో ఉద్యమానికి తీర్మానం జరిగిందన్నారు. రాష్ట్రమంతా విస్తృతంగా పర్యటించిన పట్టాభిరామయ్య ఇచ్చిన నివేదిక నేపథ్యంలో 1952లో అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కొరకు 58రోజులు ఆమరణ నిరాహారదీక్ష



చేశారని తెలిపారు. ఆ విధంగా దీక్ష చేస్తూ ఆయన మృతి చెందడంతో ప్రత్యేక తెలుగురాష్ట్రం ఉద్యమం తీవ్రతరం అవడంతో, అట్టి పరిస్థితుల్లో లోక్ సభలో ప్రత్యేక తెలుగు రాష్ట్రానికి 1953లో చట్టం చేశారన్నారు. ఆ విధంగా కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం నవంబరు ఒకటిన ఆవిర్భవించిందన్నారు. టంగుటూరి ప్రకాశంపంతులు తొలిముఖ్యమంత్రిగా పని చేసి చరిత్రలో నిలిచారన్నారు. హైదరాబాదు, తెలంగాణ ప్రాంతాలను కలపడం ద్వారా భాష ప్రయుక్త రాష్ట్రంగా 1956లో తెలుగు ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని ఆయన వివరించారు. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం వచ్చేలా మహనీయులు చేసిన త్యాగాలను మననం చేసుకోవాలన్నారుఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్, జిల్లా ఏయస్పి ఏవి సుబ్బరాజు, జిల్లా రెవిన్యూ అధికారి కె. కృష్ణవేణి, ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, డిఎస్పీ బి.శ్రీనాథ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్ మాధుర్, జిల్లాలోని వివిధ శాఖలు అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివి

చాట్రాయి, నవంబర్1, ప్రభాతవార్త : ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్ర రాష్ట్రాన్ని విడగొట్టాలని తన ప్రాణాలను త్యాగం చేసిన మహా మనిషి పొట్టి శ్రీరాములు అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్ కొనియాడారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని నిర్వహించగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులైన మహనీయుడు పొట్టి శ్రీరాములనే చెప్పారు. తెలుగు జాతి కోసం పోరాడిన మహనీయులను మరవరాదని వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని జీవనం సాగించాలని ఆయన చెప్పారు. చాట్రాయి మండలం తుమ్మగూడెం ఉర్దూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి. వెంకట్రావు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించారు. 58 రోజులు పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులైన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. చనుబండ శివారు సూరంపాలెం గ్రామంలో ప్రధానోపాధ్యాయులు మత్తయ్య ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు.



## చింతలపూడి ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం కార్యక్రమం



లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 1: ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతలపూడి నందు బుధవారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా.వి. శ్రీనివాసరావు అధ్యక్షతన కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కె. హరిప్రసాద్ మరియు చరిత్ర అధ్యాపకులు డా. ఎ. సంతోష్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులకు తెలియజేస్తూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ అక్టోబర్ 1 1953 వ సంవత్సరములో జరిగినదని దాని ఏర్పాటుకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తొలి భాషా ప్రయుక్త రాష్ట్రముగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినారని తెలియజేసినారు అంతేకాక 1956 నవంబర్ 1న తెలంగాణ ప్రాంతముతో కలిపి నూతన ఆంధ్రప్రదేశ్ గా అవతరణ చెందినదని తెలియపరిచినారు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు మాట్లాడుతూ మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు తెలుగువారి యొక్క ఆత్మగౌరవానికి, ఆర్థిక వనరులకు జరిగే నష్టాన్ని భర్తీ చేసుకోవడం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు గారు చేసిన కృషి అనిర్వచనీయమని కొనియాడినారు అలాగే చరిత్ర అధ్యాపకులు మాట్లాడుతూ ఫజల్ అలీ కమిషన్ మరియు పెద్దమనుషుల ఒప్పందం మేరకు సువిశాలాంధ్ర ను ఆనాటి ప్రధానమంత్రి నెహ్రూ ఏర్పాటు చేసారని తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ యస్.జే.కె. నరేంద్ర కుమార్,యస్. మదన్మోహన్, జీ.జే.మౌనిక., ఎన్. కుమార్, బి.శ్రీనివాసరావు,డా. జి. శ్రీనివాస్,డా. బి సరస్వతి ,అంజాద్ అలీ,డి. శంకర్ పోలయ్య,టి.గోపి మరియు అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## చంద్రబాబు నాయుడు విడుదల సందర్భంగా ధర్మాజీగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వైద్య సిబ్బందికి పండ్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 1: గపాలెం మండలం ధర్మాజీగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు విడుదల సందర్భంగా ధర్మాజీ గూడెం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రోగులకు వైద్య సిబ్బందికి పండ్లు పంపిణీ చేయడం జరిగినది గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

## చింతలపూడి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో వివిధ కేసులు పట్టుబడిన వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను బహిరంగ వేలం



చింతలపూడి ప్రభాతవార్త నవంబర్ 1: ఈ ఎస్ అమర్ బాబు ఏలూరు వారి ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించడం అయినది మొత్తం 13 వాహనాలకు గాను 12 వాహనములు వేలంపాటలో వేలం అయినవి మొత్తం 98,000 రూపాయల ఆదాయం వచ్చింది.మరియు వివిధ కేసులలో సీజ్ చేసిన నాటు సారా ను మరియు లిక్కర్ ను ధ్వంసం చేయడం అయినది

## తెలుగు తమ్ముళ్ల సంబరాలు




కామవరపు కోట, అక్టోబర్ 31, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు పై కామవరపుకోట మండల తెలుగు పార్టీ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరిపారు. కొత్తూరు ట్రావెల్స్ బంగళా వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి, బాణాసంచా తేల్చడంతోపాటు స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మంగళవారం రాత్రి గ్రామ పురవీధుల్లో టీడీపీ యువత భారీ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బాణాసంచా పేల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ న్యాయం గెలిచిందంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగు వారు రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకోవాలి



అత్తిలి – నవంబర్ 1( ప్రభాత వార్త ):తెలుగు వారందరూ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని శాసన మండలి సభ్యులు లయన్స్ రాష్ట్ర అధ్యక్షులు వంక రవీంద్రనాథ్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పైడిపర్రు-తేతలి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు వందెద్దు రాజా కార్యాలయం వద్ద తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి శ్రీరాములు కు నివాళులు ప్రకటించారు. అమర జీవి పొట్టి శ్రీరాములు రాష్ట్రం కోసం ఎంతో దుర్భలమైన ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన విధానం పుస్తకాలలో చదువుతుంటే ఎంతటి వారి కైనా కన్నీటి పర్యంతం అవుతారని రవీంద్ర నాథ్ అన్నారు . రాష్ట్ర అభివృద్ధి కోసం అందరం కలిసి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం మూలంగా లయన్స్ సేవ చేయడానికి ఇతర రంగాల వారు ప్రవేశించాలని రవీంద్ర అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ వంక రాజకుమారి ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మాదిరెడ్డి బాపూజీ, జవ్వాది తమ్మయ్య నాయుడు, డాక్టర్ కుదారి ఆనంద్ , కుదారి రోజీ , మాదిరెడ్డి కృష్ణ కుమారి , పుచ్చల బాలాజీ, మారిశెట్టి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతోషం గడపగడపకు మన ప్రభుత్వంలో డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహరాజు



కాళ్ల నవంబర్ 1,(ప్రభాతవార్త) ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహారాజుఅన్నారు. మండలంలోని జువ్వలపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాలు పొందుతూ ఆనందంగా ఉన్న మహిళలంతా పివిఎల్ నరసింహారాజుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమలో అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కుటుంబాల వారిగా అందుతున్న సంక్షేమాన్ని వారికి వివరించి సీఎం జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో పేద మధ్య తరగతి పిల్లలు కూడా కార్పొరేట్ స్థాయిలో విద్యను అభ్యసించగలుగుతున్నారన్నారు. రాష్ట్రమంతా జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉంటున్నారన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో 32 లక్షల పేదవారికి ఇల్లు స్థలాలు ఇచ్చిన ఘనత ఆయన ఒక్కరికే చెందుతుందన్నారు ఉండేదని కాని నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో సంతృప్తి చెందిన ప్రజలు వైసీపీకి పట్టం కట్టే విధంగా మాట్లాడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కచ్చితంగా చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రరాజు కృష్ణంరాజు, కటారి లక్ష్మీపతిరాజు ముదుండి సురేష్ రాజు, జడ్పిటిసి పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీపీ పెన్మెత్స శిరీషవిశ్వనాథరాజు, ఎంపీటీసీలు మీసాల శ్రీను, చిన్నాపరపు రాంబాబు, గణేష్న రాంబాబు, పి రంగరాజు, వేగేశ్న రామరాజు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, మండలం సచివాలయ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇతర ప్రజా ప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు,కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నివాళులు



ఆగిరిపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త. :ఆగిరిపల్లి సమీపాన గల ఎన్నార్ఐ కళాశాలలో మంగళవారం ఉచిత నేతల పరీక్ష శిబిరం నిర్వహించారు. హెల్ప్ ఫౌండేషన్ నెహ్రూ యువ కేంద్రం తెనాలి నేత్రాలయ ఐ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్ వెంకట్రావు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ నేటి యువత అధిక సమయాన్ని ల్యాప్టాప్ మొబైల్ ఫోన్ వినియోగం వలన కంటి సమస్యలు చిన్న వయసులోనే వస్తున్నాయని ఇటువంటి వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినం చేసుకొని కంటిచూపు మెరుగుపరుచుకోవాలని కోరారు. ముందుగా స్వాతంత్ర సమరయోధుడు భారతదేశ మొదటి హోం శాఖ మంత్రి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నివాళులర్పించి ప్రిన్సిపాల్ నాగ భాస్కర్ మాట్లాడుతూ దేశం పట్ల పటేల్ కు ఉన్న నిబద్ధతకు ఉక్కుమనిషిగా కీర్తింపబడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షేక్ సయ్యద్ కంచర్ల బుల్లిబాబు సాంబశివరావు కాజా నాగసాయి శ్రీనివాస్ సలీం

## రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా మొడియం శ్రీనివాసరావు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొడియం శ్రీనివాసరావును రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కుర్సా ఉమామహేశ్వరరావు నియమించారు. తనపై ఉన్న నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్, రాష్ట్ర సహాయ ఇన్ఛార్జ్ సునీల్ థియోదర్లకు మొడియం శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ పదవి లభించడానికి సిఫార్స్ చేసిన బీజేపీ రాష్ట్ర, కేంద్ర నాయకుడు కావూరు సాంబశివరావు, కిరణ్కుమార్రెడ్డి, గారపాటి తపన చౌదరి, కోడూరి లక్ష్మీనారాయణ, భూపతిరాజు శ్రీనివాస వర్మ, కురసా ఉమామహేశ్వరరావు, బొల్లిన నిర్మల కిషోర్, విక్రమ్ కిషోర్లకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆదివాసీల ప్రతినిధిగా ఆదివాసీల సమస్యలను జాతీయ, రాష్ట్ర స్థాయి వేదికలపై ప్రస్తావించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తానని, ఆయన బుధవారం ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ తెలిపారు. జీలుగుమిల్లి నివాసి అయిన మొడియం శ్రీనివాసరావు బీఎస్సీ అగ్రికల్చరల్ వరకు ఉన్న తచదువులు చదివారు. ఎంఎ పట్టభద్రులు కూడా ఉన్నారు. వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగిగా, అధికారిగా బాధ్యతలు నిర్వర్తించి 2014 ఏప్రియల్లో పదవికి రాజీనామా చేసి, రాజకీయ రంగంలోకి ప్రవేశించారు. 2014లో బీజేపీలో చేరి వివిధ పదవులు పొంది, బీజేపీ పార్టీ అభివృద్ధికి, పార్టీ శ్రేయస్సు కోసం సేవలందించారు. మొడియం శ్రీనివాసరావును పలువురు బీజేపీ నాయకులు అభినందించారు. ప్రస్తుతం మొడియం శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటి ఉపాధ్యక్షుడిగా, ఏలూరు జిల్లా ఆదివాసీ ఐక్య కార్యాచరణ కమిటి చైర్మన్గా బాధ్యతలు నిర్వహిస్తూ ఆదివాసీల ప్రతినిధిగా ఆదివాసీల సమస్యలను జాతీయ, రాష్ట్ర స్థాయి వేదికలపై ప్రస్తావించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుంది.

## నేడు మద్దిలో కార్తీక మాస మహోత్సవాల నిర్వహణకు కోఆర్డినేషన్ మీటింగ్

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో ఈ నెల 14 నుంచి డిసెంబరు 12వ తేది వరకు జగరనున్న కార్తీక మాస మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 2వ తేదిన మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ఆర్డీవో కార్యాలయంలో కోఆర్డినేషన్ సమావేశం జరగనున్నదని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్డీవో అద్దయ్య అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## మీటర్ రీడర్ల సమస్యలు పరిష్కరించాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం సీఐటీయు ఆధ్వర్యంలో డీఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు టౌన్ కార్యదర్శి సుభాషిని మాట్లాడుతూ గత 25 ఏళ్ళుగా మీటర్ రీడర్స్ నిర్వహిస్తున్న విధుల్లోని సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యలను వివరించారు. దీనిపై డీఈ మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం కార్మిక నాయకులను, వర్కర్లను, కాంట్రాక్టర్ను పిలిపించి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్స్ జిల్లా అధ్యక్షుడు ఓగిరాల శ్రీనివాస్ నాగేశ్వరరావు, మల్లేశ్వరరావు, సిద్ధూ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పడిపూజ



నిడమర్రు, నవంబరు 1, ప్రభాతవార్త : మండలంలోని అడవికొలను గ్రామంలో మంగళవారం రాత్రి అయ్యప్ప స్వామివారికి పడి పూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గోలి విశ్వేశ్వరరావు 6 పాపాయమ్మ వారి కుమారుడు గోలి నాని – అన్నపూర్ణ కుమారుడు గోలి దీపక్ శివ సాయి మంగారామ్ ఆధ్వర్యంలో గురుస్వామి సలాది శివస్వామి, తోట శివ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన వెంట అడపా శ్రీను, పాపోలు కాశి, నిమ్మల బుజ్జి, నిమ్మల రమేష్, నిమ్మల సత్యనారాయణ, పాపోలు సుబ్బారావు, గోలి బాబి తదితరులు ఉన్నారు.

## పొట్టిశ్రీరాములు జయంతి నాడు సెలవు ప్రకటించాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి నాడు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామసత్యనారాయణ (సీహెచ్ఆర్) ప్రభుత్వాన్ని కోరారు. అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా బుధవారం జంగారెడ్డిగూడెం పట్టణంలోని శ్రీరాములు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీహెచ్ఆర్ మాట్లాడుతూ శ్రీరాములు విగ్రహాన్ని రాజధానిలో పెట్టి స్మృతివనం ఏర్పాటు చేయాలని కోరారు. కంచర్ల విష్ణు, తడికమళ్ళ మురళీ, టీవీఏ.తారకం, ఏలూరు ఫణికుమార్, చిన్ని మారుతీ, సాయికుమార్, యుగంధర్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత హత్య భర్తపై అనుమానం పోలీసులు గాలింపు





పెనుమంట్ర, (పెనుగొండ) ప్రభాతవార్త నవంబర్ 1:పెనుగొండ మండలం పెద్దింట్లమ్మ అడ్డపుంతలో వివాహిత హత్యకు గురైన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, స్థానిక వీఆర్వో తెలిపిన వివరాలు ప్రకారం మృతురాలు మండలంలోని దొంగ రావిపాలెం గ్రామానికి చెందిన పితాని నందిని (25) గా గుర్తించారు. అయితే మంగళవారం ఉదయం గ్రామ సమీపంలో ఉన్న పంట బోదెలో వీపుపై రక్తపు గాయాలతో గుర్తు తెలియని మహిళా మృతదేహం ఉన్నట్లు గ్రామస్తులు గుర్తించారు. సమాచారం అందుకున్న పెనుగొండ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతురాలు నందినిది దొంగరావి పాలెం గ్రామంగా గుర్తించారు. మృతురాలు శరీరంపై గాయాలు ఉండటంతో పదునైన ఆయుధంతో హత్య చేసి పంట బోదెలో పడేసినట్లు నిర్ధారణకు వచ్చారు. ఇదిలా ఉంటే మృతురాలు నందిని కి దొంగ రావిపాలెం కు చెందిన చివటం రాంప్రసాద్ తో గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం జరిగింది. వీరిద్దరికి 18 నెలలు వయసున్న బాబు ఉన్నాడు. మృతురాలు నందిని హత్యపై పోలీసులు ఆమె భర్త రాంప్రసాద్ పై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇతని కోసం పోలీసులు గాలిస్తున్నట్లు సమాచారం. వీఆర్వో లక్కవరపు ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అట్లతద్ది సందర్భంగా కాలువ శుభ్రం



పెనుమంట్ర, ప్రభాతవార్త నవంబర్ 1:మండలంలోని మార్టేరు గ్రామంలో శ్రీ విద్యా గణపతి ఆలయం వద్ద కాలవరేవులో అట్లతద్ది సందర్భంగా మహిళల కోసం ఆలయ కమిటీ వారు కాలువ రేవును శుభ్రం చేయడం జరిగింది. అదే విధంగా ఉయ్యాల ఏర్పాటు చేయడం, గోమాతను కూడా రేవు వద్ద పూజ నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకు మహిళలు ఆలయ కమిటీ వారికి ధన్యవాదములు తెలియజేసారు.

## ప్రణీత్ మృతి కి సంతాపం




పెనుమంట్ర, ప్రభాతవార్త నవంబర్ 1:మండలంలోని మార్టేరు మానవతా సభ్యులు, విద్యా వికాస్ స్కూల్ అధినేత శ్రీ సోమేశ్వర్ రావు మాస్టారు కుమారుడు బోడపాటి నరసింహ సాయి ప్రణీత్ హైదరాబాదులో ప్రమాదంలో సోమవారం మృతి చెందారు. మార్టేరు లో మంగళవారం వారి కుటుంబ సభ్యులుకు మానవత సభ్యులు కలసి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని ఉమ్మడి జిల్లా మానవత కార్యదర్శి కొత్త సత్యనారాయణ మూర్తి తెలియజేసారు. అలాగే పెనుమంట్ర మండల ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ గుడిమెట్ల రామరెడ్డి తదితరులు సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

## అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ఇళ్ళస్థలాలు



నిడమర్రు, నవంబరు 1, ప్రభాతవార్త : అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ఇళ్ళస్థలాలు పంపిణీ చేయడమే గాక ఇల్లు నిర్మించే ప్రయత్నం సీఎం జగన్మోహన్రెడ్డి చేస్తున్నారని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. బుధవారం మండలంలోని పెదనిండ్రకొలను గ్రామానికి సంబంధించి 216మంది లబ్ధిదారులకు ఇళ్ళస్థల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్ర అన్ని వర్గాల ప్రజల సమస్యలను దగ్గరుండి చూసి, అధ్యయనంతో ప్రజామేనిఫెస్టోను రూపొందించారన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముగ్గళ్ళ యాకోబు, జెడ్పీటీసీ కోడే కాశి, ఎమ్పీటీసీ నరసింహమూర్తి, తహసిల్దార్ సాయిరాజ్, కోడూరు రాంబాబు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతకు సబ్సిడీపై ఉపాధికి చేయూత



నిడమర్రు, నవంబరు 1, ప్రభాతవార్త : ప్రధానమంత్రి మత్స్యసంపద పథకంతో నిరుద్యోగ యువతకు సబ్సిడీపై ఉపాధికి చేయూతనిస్తుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. బుధవారం మండలంలోని బువ్వనపల్లిలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కార్యక్రమంలో భాగంగా రూ. 22లక్షలు విలువైన వ్యాన్ సబ్సిడీతో వాహనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ మత్స్యకార యువతకు చేయూతనిచ్చేందుకు, వీటిని సంబంధిత వర్గాల ఆర్థిక ఉన్నతికి తోడ్పాటు అందించే విధంగా సబ్సిడీ రూపంలో ప్రభుత్వం తరపున నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గం కల్పించే విధంగా చేయూతనిచ్చేందుకు ఈ వాహనాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోడే కాశి, పుప్పాల కన్నబాబు, తహసీల్దార్ బి.సాయిరాజ్, నిడమర్రు ఆర్బీకే అధ్యక్షుడు పోలిశెట్టి రమేష్, నిడమర్రు గ్రామ వైసీపీ అధ్యక్షుడు గుడిసె జాన్బాబు, వెంకటరత్నం, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ఘన స్వాగతం



నిడమర్రు, నవంబరు 1, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మధ్యంతర బెయిల్పై విడుదలై తన నివాసానికి వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యలో మంగళవారం రాత్రి ఉంగుటూరులో ఘన స్వాగతం లభించింది. ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు ఆయనకు స్వాగతం పలికారు. జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు, టీడీపీ, జనసేన శ్రేణులు పాల్గొన్నాయి.

## కుల మతాల పేరుతో దేశ సమగ్రతను దెబ్బ తీయవద్దు

అత్తిలి – నవంబర్ 1( ప్రభాత వార్త ): దేశంలో మతం,కులం పేరుతో దేశ సమగ్రతను దెబ్బతీయాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వేల్పూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బళ్ళ చిన వీరభద్రరావు అన్నారు. వేల్పూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం స్థానిక పార్వతి దేవి ఆలయ ప్రాంగణంలో యూనియన్ అధ్యక్షులు ఎర్ర మల్లికార్జున రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రజా రక్షణ బేరి కరపత్రాలు పంపిణీ చేశారు . వీరభద్రరావు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో నిరుద్యోగం, దారిద్ర్యం పెరిగిపోయిందని ఆయన తెలిపారు. దశాబ్దాలుగా పోరాడి ప్రాణా త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసి లేబర్ కోడెలను తీసుకువచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోయినా అధికార వైసీపీ, ప్రతిపక్ష టిడిపి, జనసేన ప్రశ్నించకుండా మౌనంగా ఉండడం దుర్మార్గమని వీరభద్ర రావు విమర్శించారు.ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికి దేశంలో ప్రజల మధ్య మత సిచ్చు పెట్టాలని ప్రయత్నిస్తున్న బిజెపితో అంట కాగాలని పోటీ పడుతున్నాయన్నారు. అసమానతలు లేని అభివృద్ధి కోసం ఈనెల 15వ తేదీన విజయవాడలో సిపిఎం నిర్వహిస్తున్న ప్రజా రక్షణ బేరి బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటాల నాగేశ్వరరావు,యాతం పెద్దరాజు,ఆనందం గంగాధరరావు,యాతం శ్రీను, దున్నే రుద్ర నాగేశ్వరరావు,మల్లాడి మాధవ కృష్ణ, గొల్లపల్లి రాజా, పిల్లి పరమేశ్వరరావు, గుడిమెట్లరాధాకృష్ణ,బొక్క నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బెయిల్ సందర్భంగా సంబరాలు.



ఆగిరిపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త :స్థానిక తెలుగుదేశం స్తూపం వద్ద చంద్రబాబు నాయుడుబెయులు పై వచ్చిన సందర్భంగా మంగళవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున వానసంచా కాల్చి సైకో పోవాలి సైకిల్ రావాలి నిజాం గెలిచింది అనే నినాదాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదల సత్య కుమార్ ముల్లంగి శ్రావణ్ కుమార్ విక్టర్ బాబు బెజవాడ శ్రీనివాసరావు పంగిడేశ్వర రావు రవీంద్ర గోపి తదితరులు పాల్గొన్నారు

## తిరుమలాపురంలో కరెంటు సమస్య పరిష్కారం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని తిరుమలాపురం గ్రామ రైతులు కరెంటు సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, వ్యవసాయానికి కరెంటు సక్రమంగా రావడం లేదని బుధవారం చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజాకు జంగారెడ్డిగూడెంలోని క్యాంపు కార్యాలయంలో విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే ఎమ్మెల్యే ఎలీజా విద్యుత్ శాఖ డీఈతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం పట్ల ఆ గ్రామ రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## సచివాలయం మూడు నాగిరెడ్డిగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష



చింతలపూడి ప్రభాకర్ నవంబర్ 1....చింతలపూడి మండలం సచివాలయం 3 నాగిరెడ్డి గూడెం లో బుధవారం చింతలపూడి మున్సిపల్ కమిషనర్ నల్ల రాంబాబు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ రాంబాబు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు రక్ష అని అన్నారు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసిన వాళ్ళు నడిపించారు అనంతరం ఎన్సీడీ సిడి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిలుకూరి జ్ఞానారెడ్డి సిడిపిఓ విజయనిర్మల వైద్య అధికారులు దీప్తి హారిక్ అనిల్ కుమార్ మనిషా ఎం పి హెచ్ ఈ ఓ పి.శ్రీనివాసరావు ఏఎన్ఎం లు సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి పలువురుపాల్గొన్నారు

## అమరజీవి పొట్టిశ్రీరాములుత్యాగధనుడు



బుట్టాయగూడెం, నవంబరు 1, ప్రభాతవార్త : ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగధనుడని కేఆర్.పురం ఐటీడీఏ పీఓ ఎం.సూర్యతేజ అన్నారు. ఐటీడీఏ కార్యాలయం వద్ద బుధవారం ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలు ఘనంగా జరిగాయి. తొలుత పీఓ సూర్యతేజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజన దర్బార్లో పలువురు ఆదివాసీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పీఓ సూర్యతేజకు వినతి పత్రాలు అందజేశారు.

## నేడు బుట్టాయగూడెం మండలంలో ఎమ్మెల్యే పర్యటన

బుట్టాయగూడెం, నవంబరు 1, ప్రభాతవార్త : బుట్టాయగూడెం మండలం కామయ్యకుంట, రాజానగరం గ్రామ సచివాలయం నూతన భవనాలు బుధవారం ఉదయం 8.30 గంటలకు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవం



అత్తిలి -నవంబర్ 1( ప్రభాత వార్త ): తణుకు మండలం వెంకట్రాయపురం ప్రాథమిక పాఠశాలలో, ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవం ప్రధానోపాధ్యాయుడు పెదపాటి గోపాలకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పొట్టి శ్రీరాముల ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగా 1953 అక్టోబరు 1 న ఆంధ్రరాష్ట్రం అవతరించగా 1956 నవంబర్ 1 న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడం లో ఆంధ్ర రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ గా అవతరించిందని ప్రధానోపాధ్యాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో పి సి కమిటీ చైర్మన్ దుర్గాదేవి, ఉపాద్యాయని, నాగోతు అమ్మాజీ, ప్రశాంతి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాల ముందు ఫ్లెక్సీలను తొలగించండి మహాప్రభో!



పెనుమంట్ర, నవంబరు–01, ప్రభాతవార్త: మండలంలోని జుత్తిగ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ఎదురుగా సినిమా ఫ్లెక్స్ ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేయడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. విద్యార్థులు పాఠశాలకు వెళ్లి తిరిగి వచ్చే సందర్భాలలో ఆకర్షణీయంగా ఉన్న ఫ్లెక్సీ వైపు చూడటం వల్ల రహదారిపై ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉన్నాయి. ఫ్లెక్సీలు ఏర్పాటు లో నిబంధనలను అతిక్రమించి పాఠశాల ముందు ఏర్పాటు చేయడంపై ప్రజలు తీవ్రంగా విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు విద్యా సంస్థల ముందు ఫ్లెక్సీల ఏర్పాటు నిషేధించాలని కోరుతున్నారు.

## 27వ వార్డులో బాబు షూరిటీ...భవిష్యత్ గ్యారంటీ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణం 27వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్‌కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బొబ్బర రాజ్‌పాల్, ఏపీ స్టేట్ బీసీ సాధికార డైరెక్టర్ చేను ప్రసాద్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కోటగిరి ప్రమీల,కన్నా శ్రీదేవి, గోపీరత్నం, ఓలేటి సూర్యకుమారి, అరుణ, కొత్తూరు సత్తిబాబు, యడ్లపల్లి ఏడుకొండలు, సేలం రాంబాబు, సోమాదుల గణేష్, రాంబాబు,చిన్న, రాంబాబు, రమేష్, నరేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడా స్ఫూర్తి పెంచుకోవాలి



ఆగిరిపల్లి నవంబర్ 1 ప్రభాతవార్త. :స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు ఆటలకు సంబంధంచిన సామాగ్రిని చుక్కపల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు చుక్కపల్లి సుధ బుధవారంఅందజేశారు . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి ఆటల పట్ల ఆసక్తిని కలిగించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత ఉపాధ్యాయులు పాల్గొని ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న రామకోటయ్య -ఆనందంకు మందులు పంపిణీ



చాట్రాయి, నవంబర్ 1, ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిన్నం రామకోటయ్య అన్న మాట నిలబెట్టుకున్నారు. చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామానికి చెందిన కొమ్ము ఆనందం దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతుంటే నెలకు మందులు 8000 అవుతున్నాయని ఇటీవల ఆరుగొలనుపేట గ్రామంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో రామకోటయ్యను కలిశారు. దీనిపై స్పందించి ఆయన ప్రతినెల మందులకు అయ్యే ఖర్చును జీవితాంతం భరాయిస్తానని ప్రతినెల ఒకటో తారీకునా నీకు మందులు అందజేస్తానని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా బుధవారం ఆయన స్వగృహానికి వెళ్లి నరసింహారావు పాలెం మాజీ ఎంపీటీసీ అత్తునూరి సుబ్బారెడ్డి, ద్రోణంరాజు శ్రీనివాసరావు, దారా సుందరం, కొమ్ము సుజనరావు తదితరులు ఆధ్వర్యంలో మందులు అందజేశారు. దీనిపై స్పందించిన కొమ్ము ఆనందం మాట్లాడుతూ నన్ను బతికించాలనే ఉద్దేశంతో చిన్నం రామకోటయ్య నాకు అండగా నిలవడం ఆనందంగా ఉందని చెప్పారు. ప్రభుత్వం దృష్టికి తన బాధను చెప్పినప్పటికీ గోడు పట్టించుకోకపోవడంతో రామకోటయ్య నా జీవితాన్ని నిలబెట్టేందుకు ముందుకు వచ్చిన ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు. స్పందనలో అర్జీ పెట్టుకున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం లేదని తిరిగి తన సమస్య పరిష్కారం అయినట్లు తను వేలిముద్ర వేయాలని బలవంతం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్క ఆడితే కానీ డొక్కాడని తన కుటుంబాన్ని ఆదుకున్న రామకోటయ్య కలకాలం క్షేమంగా ఉండటమే కాకుండా ఇలాంటి ప్రజాప్రతినిధులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. మచ్చలేని నాయకులే ప్రజా ప్రతినిధులుగా ఉంటే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని దీనిలో రామకోటయ్య ప్రధానమైన వ్యక్తిగా ఆయన అభివర్ణించారు. ఈనెల మందులు కొనుక్కోలేక తాను జీవించ లేనేమో అని భయాందోళనతో బతుకుతున్నానని తన కుటుంబానికి దేవుడిగా రామకోటయ్య వచ్చారని ఆయనకు చేతులెత్తి మొక్కుతున్నట్లు ఆనందం అతని భార్య కన్నీటి పర్యంతమై వారి అభిమానాన్ని చాటారు. పేదల పెన్నిధిగా రామకోటయ్య చరిత్రలో నిలిచిపోతారని ఆయన కొని ఆడారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్టు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణం బుట్టాయగూడెం రోడ్డులో జరిగిన హత్యకు సంబంధించి ప్రధాన నిందితుడిని అరెస్టు చేసినట్లు సీఐ రాజేష్ బుధవారం తెలిపారు. హత్యకు గల కారణాలను ఆయన వెల్లడించారు.

## వివేకనంద పాఠశాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



పెనుమంట్ర, నవంబరు–01, ప్రభాతవార్త: వివేకానంద పాఠశాలలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గుడిమెట్ల రామారెడ్డి పిల్లలకు ఆంధ్ర రాష్టానికి ఏర్పాటుకు కష్టపడిన ఉద్యమ కారులు వారి గొప్పతనం గురించి వివరించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం గురించి తెలిపారు. అనంతరం నాయకుల చిత్రపటాలతో క్విజ్ పోటీలు నిర్వహించారు. దేశభక్తి గీతాలు పోటీలు, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొనాల శ్రీనివాస్ రెడ్డి, చిర్ల సుజాత, వెలగల బాలా మాణిక్యం, మండ లక్ష్మి నాగేశ్వరి, ఉటాల అనిత, ఈ సూర్యాకమల పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు టీడీపీ నివాళులు .



అత్తిలి – నవంబర్ 1( ప్రభాత వార్త ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ మద్రాస్ రాష్ట్రంలో అంతర్భాగంగా ఉన్న తరుణంలో ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు . భాషా ప్రయోక్త రాష్ట్రాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి అనేకమైనటువంటి చారిత్రాకమైన కట్టడాలకు ప్రత్యేక స్థానంగా నిలిచిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరోజు అధికారంలో ఉన్న నాయకులు ,అనంతరం వచ్చిన నాయకులు ఒక విలువలతో సేవ చేయాలనే ఆలోచనతో రాష్ట్ర అభివృద్ధి కి కట్టుబడి అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. తెలుగుపార్టీ ఏర్పడిన తర్వాత స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగును అధికారభాషగా మార్చి అన్ని ప్రత్యుత్తరాలను తెలుగులో అమలు చేసిన ఘనత దక్కించుకున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కూడా పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా అనేకమైనటువంటి సంస్కరణ తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం పనిచేసినట్లు తెలిపారు .

## అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శనీయులు : డీపీఓ విశ్వనాథ్



ప్రభాతవార్త–ఏలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఏలూరు జిల్లా గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు మేరకు ఘనంగా జరిగాయి. జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఆధ్వర్యంలో కార్యాలయం సిబ్బంది అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పఠానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు వంటి మహనీయుల త్యాగఫలితమే భాష ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిందని, వారి త్యాగాన్ని స్మరించుకోవడం గొప్ప విషయంగా భావించాలన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వంటి త్యాగధనుల స్ఫూర్తితో జిల్లా పంచాయతీ వింగు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రిసోర్స్ కేంద్రం సమన్వయకర్త ఓ. శిరీష, పరిపాలన అధికారి ఎంవి.కిషోర్, సీనియర్ సహాయకులు వై. సురేష్, డీపీఎం సత్య పులి, కె. సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులు ఎవరు అధైర్య పడవద్దు



ఉండి. నవంబర్1. ప్రభాతవార్త. : ఉండి సహకార బ్యాంక్ ఖాతాదారులు ఎవరు బ్యాంకులో జరిగిన అవకతవకలపై అధైర్య పడవద్దు అని అన్నారు. స్థానిక బ్యాంకు కార్యాలయంలో సూర్యనారాయణ రాజు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ బ్యాంకులో అవకతవకలు జరగటం వాస్తవమే అన్నారు. 2010 నుండి ఈ అవతకులు జరుగుతున్నట్లు తమకు అనుమానం ఉందన్నారు. కొందరు ఖాతాదారులు సొమ్ములు చెల్లించినప్పటికీ బ్యాంకు ఖాతాదారుల ఖాతా లో జమ కాకపోవటంతో అవినీతి బాగోతం బయటపడిందని వెల్లడించారు. అవినీతి బాగోతం గుర్తించిన తరువాత ఫోరం 51 విచారణ జరపాలని ఉన్నత అధికారులకు నివేదించామని వెల్లడించారు. బ్యాంకు అవకతవకలకు కారుకులైన పైల దుర్గారావు, గంగమోలు వరప్రసాద్, లపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారిపై విచారణ జరుగుతుందని ఇప్పటివరకు 40 నుండి 50 లక్షల వరకు గోల్మాల్ అయినట్టు గుర్తించామన్నారు. బంగారం లోను, కరెంటు లోన్లు కూడా డిపాజిట్ లో జరిగిన అవినీతిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. అవినీతికి పాల్పడిన దుర్గారావు వరప్రసాద్ ఆస్తులు జప్తు సేసైన అవక తవ్వకులకు పాల్పడిన సొమ్ములను రికవరీ చేస్తామని వెల్లడించారు. బ్యాంకు ఖాతాదారులు ఎవరు అధైర్యపడవద్దని తెలిపారు. ఎప్పటిలాగానే ఖాతాదారులకు లోన్లు ఇవ్వటానికి సొమ్ములు చెల్లించటానికి ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. అప్పులు తీసుకోవడ చెల్లించడం ష రా మాములే అనే విషయాన్ని ఖాతాదారులు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఖాతాదారులకు బ్యాంకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో త్రిసభ్య కమిటీ మెంబర్ కరిమేరక శివ నాగరాజు పాల్గొన్నారు.

## చంద్రబాబు బెయిల్ పై హర్షం ఎంపీటీసీ నాని శ్రీను



జీలుగుమిల్లి, నవంబర్–01, ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు బెయిల్ రావడంతో మండలంలోని పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ బుద్ధా జగ్గారావు మంగళవారం వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎన్టీ రామారావు, అంబేద్కర్, బాబు జగజ్జనరావు విగ్రహాలకు పూమాలలు వేశారు. అనంతరం గ్రామంలో భారీ ఎత్తున ర్యాలీ జరిగింది. బాబు రావాలి జాబు రావాలి అంటూ, అలాగే 2024 లో చంద్రబాబు నాయుడు సీఎం కావాలని నిదానాలతో ఊరంతా మారుమ్రోగింది. ఈ సందర్భంగా నాని శ్రీనివాసరావు మాట్లాడుతూ . చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులో చివరకు చంద్రబాబు వైపే న్యాయం ఉంటుందని అన్నారు. రాష్ట్రం బాగుపడాలన్న, యువతకి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు రావాలాన్నా చంద్రబాబు ముఖ్య మంత్రి కావాలన్నారు. ఇందుకోసం రాబోయే ఎన్నికల్లో ప్రజలు టిడిపిని గెలిపించాలన్నారు. వైకాపా ఎన్ని కుట్రలు పన్నిన రానున్న ఎన్నికల్లో విజయం తెలుగుదేశం పార్టీ దే అని నాలి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట బాలు, నాగరాజు, ఏసుబాబు, ఈడ ఎంకన్న బాబు గంట వెంకటేశ్వరరావు, మేడికొండ శ్రీనివాస్, అన్నవరపు దుర్గారావు, దుర్గారావు, బేతి నాగరాజు, బుద్ధ చంద్రావు, నార్లపాటి చిన్న, తగరం మంగరాజు, గంటా సరోజిని, బుద్ధ రాజేశ్వరి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## బోడపాటి కుటుంబానికి మానవతా పరామర్శ



పెనుమంట్ర, నవంబరు–01, ప్రభాతవార్త: మండలంలోని నెగ్గిపూడి గ్రామానికి చెందిన బోడపాటి సోమేశ్వరరావు మాస్టారు కుమారుడు బోడపాటి హేమంత్ సాయి ప్రణీత్ (21) కారు ప్రమాదం లో దుర్మరణం చెందారు. వారి కుటుంబాన్ని మార్టేరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆత్మీయ సహకార కమిటీ బుధవారం నాడు పరామర్శించి సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మానవతా సభ్యులు మాట్లాడుతూ ఎదిగిన కుమారుడు దురదృష్టవశాత్తు ప్రమాదం లో కొల్పోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు విచారణ వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మానవత ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాస్ రెడ్డి, పెనుమంట్ర మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కొత్త సత్యనారాయణమూర్తి, చైర్మన్ చిర్ల సూర్యనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ పడాల జగన్నాథరెడ్డి, ఈసీ హెల్త్ పడాల రామచంద్రారెడ్డి, పూర్వ ప్రెసిడెంటు కడలి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## మద్దిలో టీడీపీ నాయకుల పూజలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ వచ్చిన సందర్భంగా మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామివారి దేవస్థానంలో బుధవారం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ జిల్లా అధికార ప్రతినిధి అన్నపరెడ్డి గంగాధర్ ఆధ్వర్యంలో మండల టీడీపీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ పూజలు నిర్వహించి, మొక్కుబడులు తీర్చుకున్నారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు, మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, నాయకులు చిట్టిబోయిన రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉధృతం చేయాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా కమిటి సభ్యులు కేవీ.రమణ పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో మంచిలి రాజు అధ్యక్షతన సభ జరిగింది. జిల్లా కమిటి సభ్యులు కేవీ.రమణ మాట్లాడుతూ అమరవీరుల పోరాటాలు, త్యాగాలను వివరించి, వారికి నివాళులర్పించారు. ముప్పిడి అబ్బులు, టీఎస్.మల్లిఖార్జునరావు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు బలిదానం స్ఫూర్తిదాయకమైంది



జీలుగుమిల్లి, నవంబర్–01, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణలో స్వతంత్ర సమరయోధుడు పొట్టి శ్రీరాములు బలిదానం స్ఫూర్తిదాయకమైనదని మండలంలోని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ఉపాధ్యాయులు వేదుల జనార్ధన రావు అన్నారు. బుధవారం మండలంలోని వంకవారిగూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి భాషా ప్రయాక్త రాష్ట్రంగా పేరు గాంచిన మన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఉపాధ్యాయిని చాపర్ల గాయత్రి పుష్పమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే వెంకటేశ్వరరావు, సిహెచ్ గాయత్రి, వి కామేశ్వరి, కే గౌరీ శ్రీ, ఆర్ దుర్గారాణి, కే మంజు, కే బాల అంజలి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 6న హౌసింగ్ లబ్ధిదారుల కోసం విజయభేరి వాహనం ప్రారంభం...

### - తారకరామ కన్స్ట్రక్షన్స్ వైస్ చైర్మన్ గా పళ్ళ తారకరామ.



భీమవరం నవంబర్ 1 ప్రభాతవార్త :తారకరామ కన్స్ట్రక్షన్స్ వైస్ చైర్మన్ గా పళ్ళ తారకరామ నంద భాధ్యతలు చేపట్టినట్లు చైర్మన్ పళ్ళ ఏసుబాబు తెలిపారు. బుదవారం జరిగిన విలేకరుల సమావేశంలో వైస్ చైర్మన్ తారక రామనంద మాట్లాడుతూ విస్సాకోడేరు జగనన్న లే అవుట్ లో లబ్ధిదారులు వేగవంతంగా గృహ నిర్మాణాలు జరుపుకుంటున్నారని, అయితే పట్టణంలో మిగిలిన లబ్దిదారులకు గృహ నిర్మాణలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేకంగా తమ కన్ స్ట్రక్షన్ తరపున రూ 15 లక్షలతో ఏర్పాటుచేసిన విజయ భేరి వాహనాన్ని తయారు చేశామని తెలిపారు. ప్రతి వార్డులో కూడా ఈ వాహనాన్ని హౌసింగ్ లబ్దిదారుల అవగాహన కోసం వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేతుల మీదుగా ఈనెల 6న ఈ విజయభేరి వాహనాన్ని ప్రారంభిస్తామని అన్నారు. కాలనీలో గృహలు నిర్మించుకునే లబ్ధిదారులకు రవాణా ఛార్జీలు లేకుండా తాము ఏర్పాటు చేసిన వాహనం ద్వారా వారికి పట్టణం నుంచి ఈ లే అవుట్ వరకు రవాణా సదుపాయాన్ని ఉచోతంగా కల్పిస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీలు 10,331 ఉండగా, తమ కన్ స్ట్రక్షన్ 7వ స్థానంలో ఉందని అన్నారు. విస్సాకోడెరు లే అవుట్ లో 4, వేల 600 గృహలకు సంబంధించి 2 వేల గృహ నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. తాను వైజాగ్ గాయత్రీ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ చేశానని, ప్రస్తుతం ఆర్గానిక్ ఫుడ్ పై బెంగుళూర్ లో రిసెర్చ్ చేస్తున్నానని, త్వరలో పౌల్ట్రీ, డైరీ, వాటర్ రంగంలో కాలుష్య రహిత పరిశ్రమలోకి తమ తారకరామ కన్ స్ట్రక్షన్ అడుగు పెడుతుందని రామానంద తెలిపారు.

## బాబు తోనే భవిష్యత్తుకు గ్యారెంటీ - తోట సీతారామలక్ష్మి.



భీమవరం నవంబర్ 1 ప్రభాతవార్త :పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని భీమవరం పట్టణం 6 వార్డు బొక్కవారిపాలెం నుంచి ప్రారంభించారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ రాజమండ్రి మహానాడు బహిరంగసభలో టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన ఎన్నికల మినీ మేనిఫెస్టోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ లబ్ధిదారులను ఆన్లైన్లో నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సర్టిఫికెట్లను అందజేస్తున్నామని తెలిపారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ జనసేన నాయకుల ఉమ్మడి ప్రణాళికతో త్వరలో ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ రానున్న ఎన్నికలలో ఉమ్మడి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయనున్నామని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు వీరవాసరం మండలం నేలపోగుల గ్రామం, భీమవరం పట్టణం బొక్కవారిపాలెం భీమవరం మండలం దిరుసుమూరు గ్రామాలలో గడప గడపకు సూపర్ సిక్స్ పథకాల భవిష్యత్తుకు గ్యారెంటీ లబ్ధిదారుల ఎంపిక లాంఛనంగా ప్రారంభించామని తెలిపారు. ఈకార్యక్రమంలో భీమవరం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు నాయకులు మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమబేగం గంధం రాధ ఎద్దు ఏసుపాదం మెంటే గోపి మైలాబత్తుల ఐజాక్ బాబు బొక్క చంద్రమోహన్ పాల శ్రీరామదాసు చెల్లబోయిన సుబ్బారావు బొక్క సూరిబాబు చల్లబోయిన గోవింద్ గూడూరి రమేష్ గంటా త్రిమూర్తులు మద్దుల రాము ఎండి ఫిరోజ్ యలమంచిలి శ్రీనివాస్ కాసాని దుర్గారావు కాపా అమర్ బాబు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

# వేలమంది మహిళలకు ఆత్మరక్షణ విద్య



**వినలేని, మాట్లాడలేని ఒక అమ్మాయిపై అత్యాచారం జరిగిందని తెలిసి విలవిల్లాడారామె. ఇటువంటివాటికి ఎందురు తిరగాలంటే ఆత్మరక్షణ విద్య ఒక్కటే సరైనదనుకున్నారు. వేలమంది మహిళలకు ఆత్మరక్షణ విద్యని అందించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా జాతీయస్థాయి పురస్కారాన్ని అందుకున్నారు రాజస్థాన్‌కు చెందిన ఆశారాణి సుమన్..**

రాజస్థాన్‌లోని అల్వార్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆశారాణి హిందీ అధ్యాపకురాలు. ఆ ఒడికి సమీపంలో ఓ బదిర అమ్మాయిపై అత్యాచారం జరిగిందని తెలిసి ఎంతో బాధపడ్డారామె. 'ఆ సంఘటన నన్నుఎన్నో రోజులు వెంటాడింది. ఆడపిల్లలకు రక్షణ కల్పించడానికి నావంతు ఏదైనా చేయాలనుకున్నా' అంటారీమె.

**అవగాహన....** 'ఆ అత్యాచార ఘటన తర్వాత తల్లిదండ్రులు ఆడపిల్లలని బడికి పంపడానికి భయపడేవారు. చాలామంది మాన్పించేశారు. ఇక ఇలా కాదని నేను కాలేజీలో నేర్చుకున్న ఆత్మరక్షణ కళను తిరిగి గుర్తు చేసుకున్నా సాధన చేశాను. ఈ విద్యను పిల్లలకు నేర్పుతానని పై అధికారులకు నా ఆలోచన చెప్పాను. వాళ్లు ఒప్పుకోవడంతోపాటు రాజస్థాన్ పోలీసు అకాడమీలో సెల్ఫ్‌డిఫెన్స్‌లో ట్రెనింగ్ కూడా ఇప్పించారు. అలా ఈ విద్యను మొదట 10 మందికి నేర్పించా. వారు మిగతా పిల్లలకు నేర్పేలా శిక్షణ ఇచ్చాను. ఆపద వస్తే తమని తాము, అలాగే చుట్టుపక్కలవారినెలా రక్షించుకోవాలో అవగాహనకలిగించడం మొదలుపెట్టా. ఎవరైనా దాడి చేస్తే ఎలా స్పందించాలి, ఎలా ఆత్మరక్షణ చేసుకోవాలనేది చెప్పేదాన్ని. అందరికీ నాపై భరోసా వచ్చింది. శిక్షణ తీసుకొనే పిల్లల సంఖ్య పెరిగింది దీంతోపాటు ఇంటింటికీ వెళ్లి డ్రాప్ అవుట్ అయిన పిల్లలను బడికి పంపాలని తల్లిదండ్రులకు నచ్చచెప్పేదాన్ని. దీనిపై మరింత అవగాహన పెంచడం కోసం స్థానిక అధికారుల సాయంతో వీధి నాటకాలు వేసేదాన్ని. రెండేళ్లకు విద్యార్థినులు తిరిగి బడి బాట పట్టారంటారు ఆశారాణి.

**ఆ సంఘటన....** అల్వార్‌లోని తనగాజీలో 2018లో చోటు చేసుకొన్న ఓ సంఘటన మహిళలందరినీ భయభ్రాంతులకు గురి చేసింది. ఓ వివాహితపై ఆమె భర్త ఎదుటే కొందరు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఇది నా ఆలోచనను మరింత విస్తృతమయ్యేలా చేసింది. అప్పటివరకు విద్యార్థినులకు మాత్రమే ఆత్మరక్షణ అనుకున్న నేను మహిళలకూ దీన్ని నేర్పించాలనిపించింది. గ్రామాల్లో వర్క్‌షాపులు నిర్వహించడం ప్రారంభించా. మహిళలందరినీ సమీకరించి ఆత్మరక్షణ ఎంత ముఖ్యమో చెప్పేదాన్ని. అవగాహన కలిగించడంతో



నావద్దకు శిక్షణకు రావడం ప్రారంభించారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతా పర్యటించా. నావద్ద ట్రెనింగ్ తీసుకొన్న కొందరు శిక్షకులుగా మారి మరికొందరికి నేర్పేలా చేశా. బదిర, అంధ బాలికలకు కూడా ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తున్నా. ఇప్పటివరకు 50వేలమందికిపైగా శిక్షణనిచ్చా. ఈ కృషికి తాజాగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయని అవార్డుతో సత్కరించి గౌరవించడంతో నా బాధ్యత మరింత పెరిగింది. అఘాయిత్యాలకు ఎదురు తిరిగి పోరాడే తత్వాన్ని అందరిలోనూ నింపడానికి ప్రయత్నిస్తున్నానంటున్న ఆశారాణి కృషి స్ఫూర్తిదాయకం. ❑

# అవి లేకపోతేనేం ..



**అలంకరణ కిట్ అంతా ఉంటే కానీ మేకప్ వేసుకోవడం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం సాధ్యం కాదని అనుకుంటాం. కానీ, అవి అందు బాటులో లేనప్పుడు ప్రత్యామ్నాయంగా ఇవి ఉపయోగపడ తాయి.**

- అలంకరణ తొలగించుకోవడానికి క్లెన్సర్ అందుబాటులో లేనప్పుడు కాసిన్ని పాలతోనూ ముఖాన్ని శుభ్రపరుచుకోవచ్చు.
- ఐలైనర్‌కి ప్రత్యామ్నాయంగా మస్కారాని వాడుకోవచ్చు. సన్నని బ్రష్‌ని మస్కారా బాటిల్‌లో ముంచి లైనర్‌గా వాడుకోవచ్చు.
- ఫౌండేషన్ లేనప్పుడు కన్సీలర్‌ను ఉపయోగించండి. హైలైటర్ అయిపోయిందా ఏం కంగారక్కర్లేదు ఐషాడోతో గీసేయండి.
- బ్లష్‌కి బదులుగా లిప్‌స్టిక్‌ని వాడొచ్చు. గులాబీ రంగుని ఎంచుకుని అక్కడక్కడా చుక్కలా పెట్టి కుచ్చుత రాస్తే సరి. చెక్కిళ్లె భలే అందంగా మెరిసిపోతాయి.
- పెర్ఫ్యూమ్ పరిమళంఎక్కువ సేపునిలిచి ఉండాలంటే ఆ ప్రాంతంలో కాసా వ్యాజలీన్ రాసి చల్లితే సరి. ❑

# గర్భాశయం ఆరోగ్యంగా ఉండాలంటే..

**పునరుత్పత్తి వ్యవస్థలో గర్భాశయం ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. సంతానం కోరుకొనే తల్లులు గర్భాశయం బలంగా ఉండటానికి ఎటువంటి ఆహారం తీసుకోవాలో చూద్దాం..**



- ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారం గర్భాశయాన్ని బలంగా ఉంచుతుంది. ఆహారంలోని వ్యర్థాలని బయటకు నెట్టి అంతరగత వాపులు రాకుండా చూస్తుంది.
- కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉండే కూరగాయల్ని తినాలి. ఇవి గర్భాశయంలో ఫైబ్రాయిడ్స్ ఏర్పడకుండా కాపాడతాయి.
- విటమిన్ సి ఉండే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి బయోఫ్లేవనాయిడ్స్‌ను పెంచే గర్భాశయంలో కణుతులు ఏర్పడకుండా రక్షిస్తాయి. రోగనిరోధక శక్తినీ పెంచుతాయి.
- విటమిన్ డి, కాల్షియం అధికంగా ఉండే పాలు, పెరుగు ఉత్పత్తులను ఎక్కువగా తీసుకోవాలి. గ్రీన్‌టీ తాగినా మంచిదే.
- గుమ్మడి, అవిసె, నువ్వులు వంటి గింజలను ఉదయాన్నే తీసుకుంటే వీటిలో ఉండే ఒమేగా-3, ఫ్యాటీ ఆమ్లాలు గర్భాశయ ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ❑

# కెంపులు, పచ్చలు అందెలలో..









దుస్తులకు తగ్గ నగలను తప్పనిసరిగా అమర్చుకుంటోందీ తరం! అందియలు మాత్రం సాదాసీదాగా ఉంటే ఏం మెచ్చుతుంది? వారికోసమే వచ్చాయీ పట్టీలు. బంగారు వర్ణంలో. పచ్చలు, కెంపులు సహా భిన్న రాళ్లు, ముత్యాలూ జోడించుకొని భలేగున్నాయి కదూ!కొన్ని పంచలోహాలతో వస్తోంటే.. మరికొన్ని వెండికే బంగారు నీరు అద్దుకొని దొరుకుతున్నాయి. వేడుకలకు సరిజోడిగా అనిపిస్తోన్న వీటిలో మీ ఎంపికేది?










# మిర్చి పచ్చడి



మిర్చి పచ్చడే మరోలా.. రోటి పచ్చడి పేరుచెబితే చాలు మనందరికీ నోరూరుతుంది. కదూ ! వంకాయ, దోసకాయ లాంటి పచ్చళ్ళు ఇష్టంగా తింటాం. ఇక పచ్చిమిర్చి గురించి చెప్పాల్సిందేముంది. చాలా వచ్చేస్తున్నాయి. కానీ మిర్చితో చేస్తే ఆ మంట నసాళానికి అంటుతుంది. అంత ఘాటు తట్టుకోలేం. కొంచెం తగ్గాలంటే ఇలా ప్రయత్నించండి. కరివేపాకు చిక్కటి పుల్లమజ్జిగ, తాలింపు దినుసులు, నూనె ఉంటే సరిపోతుంది. కడాయిలో నూనె కొద్దిగా కాగాక పచ్చిమిర్చి వేసి వెంటనే మగ్గనీయాలి. సన్న సెగ మీద మజ్జిగను ఇంకనివ్వాలి. పొయ్యి కట్టేసి, చల్లారాక నానపెట్టిన చింతపండు, ఉప్పు, వెల్లుల్లి రెబ్బలు జతచేసిగ్రైండ్ చేసి, తాలింపు వేస్తే సరి ఘుమఘుమలాడే మజ్జిగ మిర్చి పచ్చడి సిద్ధం. మజ్జిగ మరగడం వల్ల ప్రత్యేక మైన రుచి వస్తుంది. కారం కూడా తగ్గుతుంది. ఇది అన్నం దోశ, చపాతీ, పనుగులు ఎందులోకైనా బాగుంటుంది. ❑

# వివేకంతో ఉద్వేగాల అదుపు సాధ్యం !

**ప్రశ్న** : ఒక్కోసారి తెలివైన వ్యక్తులు కూడా మూర్ఖంగా ప్రవరిస్తారనిపిస్తుంది. వివేకం నశించి పశువుల్లా ప్రవర్తిస్తారు అనడంలో సందేహం లేదు. నా స్నేహితురాలి ప్రవర్తన చూసిన తరువాత ఈ భావం కలిగింది. అంటే అందరు అనికాదు అనుకోండి. ఇది కొందరికే వర్తించినప్పటికి వారెందుకు అలా ప్రవర్తిస్తారన్నది తల బద్దలు కొట్టుకున్నా అర్థం కావడం లేదు. నాతో పాటు బిటెక్ చదివిన నా స్నేహితురాలు నెలక్రితం పెళ్ళయి పిల్లలు ఉన్న ఒక వ్యక్తితోపాటు వెళ్లిపోయింది. రెండు రోజుల తరువాత పోలీసులను కలిసి తమకు రక్షణ కల్పించమని కోరింది. తాము మేజర్లమని, తమకు ఇష్టమైనట్టుకలిసి జీవించే హక్కుఉందని పేర్కొంది. సుప్రీంకోర్టు కూడా సహజీవనం తప్పుకాదని తీర్పు చెప్పిందని వివరించింది. తాము ఎవరి హక్కులకు భంగం కలిగించడంలేదని వాదించింది. తాను ఇష్టపడిన వ్యక్తికి ఇదివరకే పెళ్ళయి పిల్లలు ఉన్న విషయం తెలిపింది. అయితే అతను తన భార్య పిల్లలకు ఎలాంటి ద్రోహం చేయరని హామీఇచ్చింది. అతని నుంచి తాను డబ్బు, సంపద, నగలు, ఇతర ప్రయోజనాలు ఆశించడంలేదని చెప్పింది. కేవలం రూపాయి ఖర్చులేని ప్రేమను మాత్రం కోరుకుంటున్నాని తెలిపింది. అతను కూడా అన్ని తెలిసే తనతో కలిసిఉన్నాడని చెప్పింది. పెళ్లయిన వ్యక్తి భార్య ఉండగా రెండవపెళ్లి చేసుకుంటే తప్పుకాని సహజీవనం చేస్తే తప్పుకాదు కదా అంటూ ప్రశ్నలు వేసింది. అయితే తన తల్లిదండ్రులు తమ స్వేచ్ఛకు భంగం కలిగించడానికి చూస్తున్నారని, ఆయన ప్రాణానికి హాని తలపెట్టారని ఫిర్యాదులో పేర్కొన్నది. కాబట్టి తమ స్వేచ్ఛ, ప్రాణం, హక్కులకు రక్షణకల్పించాలని కోరింది. తమకు తన తండ్రి, తల్లి అన్న, వదిన మేనమామ తదితరుల నుంచి హాని ఉందని తెలిపింది. దీనితో పోలీసులు ఇరు వర్గాల వారిని అంటే నా స్నేహితులరాలు, ఆమె ప్రియుని భార్య కుటుంబసభ్యులను స్టేషన్‌కు పిలిపించారు. అందరితో మాట్లాడి గొడవలు పడకుండా ఉండమని చెప్పి పంపారు. కొద్ది రోజుల తరువాత నిర్ణయం తీసుకుందామని చెప్పి ఆమెను తల్లితండ్రులతో ఇంటికి పంపారు. అయితే నేను రహస్యంగా ఆమె ప్రియునితో మాట్లాడితే కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు బయటపెట్టారు. ఆమె తన భార్యతో కలిసి చదువుకున్నదని, ఆ చనువుతో అప్పుడప్పుడు తమ ఇంటికి వస్తుంటుందని తెలిపారు. ఆమె తనను బలవంతం చేసి లొంగదీసుకున్నదని చెప్పారు. తాను కాదంటే ఆత్మహత్య చేసుకుంటానని, చేసుకునే ముందు తమ పేరు రాసిపెట్టి ప్రాణాలు విడుస్తానని బ్లాక్‌మెయిల్ చేసిందని తెలిపారు. ఆమె మనసు ఎలాగైనా మార్చి తననుకూడా ఈ సమస్యనుంచి బయటవేయమని కోరారు. నా స్నేహతురాలి వయస్సు 25 ఏళ్ళు. ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నది. చాలా స్టైలుగా ఉంటుంది. అత్యాధునికంగా కనిపిస్తుంది. మేకప్ లేకుండా ఎప్పుడూ బయటికి రాదు. జీవితంలో ఎంతో ఉన్నతి సాధించాలని అంటుంటుంది. ఎప్పటికైనా కోట్లు ఉన్న కంపెనీ సిఇఒ కావాలన్నదే లక్ష్యం అంటుంది. అంత ఉన్నతమైన లక్ష్యం ఉన్న ఆమె ఎందుకు ఇలా దిగజారి ప్రవర్తిస్తున్నదో అర్థం కావడం లేదు. ఆమెను మార్చడానికి వీలవుతుందా? ఉంటే మార్గం చెప్పండి.

**- ఒక సోదరి, బెంగళూరు.**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**జవాబు** : అమ్మా మీరు చాల మంచి ప్రశ్నవేశారు. కొందరు ఎందుకు వివేక రహితంగా దిగజారి ప్రవర్తిస్తారు అన్నది అనేక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. అయితే అన్నింటి కంటే మనసు ముఖ్యం అలాగే మనసును ప్రభావితం చేసే హార్మోన్లు ప్రభావం కీలకం అలాగే దృక్పధం విలువలు ప్రధానం. కొన్ని పరిస్థితుల వల్ల మనుషులు కోర్కెలకు లొంగి పోతుంటారు. విలువలపై ఉద్వేగాలు విజయం సాధిస్తాయి. ఆదశలో మనిషికి పశువులకు తేడా లేకుండా పోతుంది. పశువులు జంతువులు ఇతర ప్రాణుల లక్షణాలు, మనషుల లక్షణాలకు సారూప్రత ఉంది. వాటిలాగే మనకు ఆకలి, దప్పిక, భయము,



జాగ్రత్తలు ఉంటాయి. ఇతర జీవరాశులకు లేని బుద్ధి, వివేకం మనుషులకు ఉంటుంది. అది పెంపకం, పరిసరాలు, పరిస్థితులను బట్టి అభివృద్ధి చెందుతుంది. కొందరు భావించినట్టు చట్టాలు, కోర్టు తీర్పుల వల్ల ఇలా జరుగుతుందని భావించడం కూడ పొరపాటు. అలాగే మీడియా ప్రభావం వల్ల యువత చెడిపోతున్నారని చెప్పడం కూడా సహేతుకం కాదు. అలా అని నాటి ప్రభావాన్ని కాదన లేము బలహీనమైన మనసు లేదు ఉద్వేగ లోపాలు ఉన్నవారి మీద చట్టాలు, మీడియా ప్రేరకాలుగా పనిచేయవచ్చు. ఇది మరింత అర్థం కావాలంటే రామాయణంలో శూర్పణఖ ప్రవర్తన చూస్తే అర్థం అవుతుంది. ఆ రోజుల్లో ఇలాంటి చట్టాలు, మీడియా లేకపోయినా ఆమె ఎలా ప్రవర్తించిందో మనకు తెలుసు అలాగే తపోనిష్ఠా గరిష్టుడైన ఆమె అన్న రావణుడు సీతను అపహరించి సర్వనాశనం అయ్యాడు. కాబట్టి అప్పటికి ఇప్పటికి ఆలోచనలు, హార్మోన్లు మనిషిని పాడుచేస్తామయన్నది అర్థం అవుతుంది. పశువులు ఎదకు వచ్చినపుడు పగ్గాలు తెంచుకుని పారిపోతాయి. అంటే హార్మోన్ల ప్రభావం ఎలా ఉంటుందో అర్థం చేసుకోండి. కాబట్టి మీ స్నేహితురాలు విపరీతకోర్కెలు, ఉద్వేగ లోపాలవల్ల అలా ప్రవర్తిస్తున్నదన్న విషయం అర్థం చేసుకోండి. ఆమెలో వివేకం పెంచగలిగితే ఆలోచనలను అదుపుచేయవచ్చు. కాబట్టి సైకాలజిస్టును కలిసికౌన్సెలింగ్ చేయిస్తే ఆమెలో తప్పక మార్పు వస్తుంది. ఇంకేదైనా శృంగార పరమైన రుగ్మతలు ఉంటే చికిత్స అవసరం కావచ్చు.❑

**వ్యథ**

# నేనందంగా లేనా?

**ఆధ్యాత్మికం**

**భగవంతుడు అందగాడే.** వర్ణింపాలని అందం ఆయనది. సాయిబాబా అందగాడే. కాని ఎవరు అనగలరు? నేను చాలా అందంగా ఉన్నాను కదూ! అన్నారు సాయి ఒకసారి రేగేతో, ఆయనవి అనేక అనుభవాలున్నాయి సాయితో.

బివి నరసింహస్వామి గారితో తనకు 1915 'రామనవమి నాడు కలిగిన అనుభవాలను ఒకటి, రెండు వివరించారు.


సామాన్యంగా భక్తులు సాయినాథునకు దక్షిణ సమర్పిస్తారు. వస్త్రాలను సమర్పిస్తారు. గ్రంథాలను సమర్పిస్తారు. సాయికి ఇష్టమైతే వస్త్రాలను గాని, ధనాన్నిగాని తనకు ఇవ్వని వారికి కూడా ఇస్తారు. అదే మహా ప్రసాదం.

1915 శ్రీరామనవమి మార్చి 25వ తేదీన జరిగింది. రేగే తన ఊరి నుంచి వస్తే ఒక జర్నీ పట్టు శాలువ కొన్నాడు సాయికి సమర్పించాలని అది 5 అడుగుల చతరస్రాకారంగా 8 అం.జరీ అంచుతో నాజాకుగా ఉన్నది. దానిని మడత పెట్టగాఅది 6 అంగ. ఇన్ టూ 6 అం. ఇన్ టూ 1 అం. అంత అయినది. గుప్పెట్లో ఇమిడి పోయేటంత నాజాకుగా ఉన్నది. దానిని సాయియే ధరించాలని ఆయన ఆకాంక్ష. అలా ధరిస్తే తన ప్రేమను సాయి గుర్తించినట్లుగా ఉంటుంది అనుకున్నాడు. ఆనాడు ఎందరో వస్త్రాలను సాయికి సమర్పించుకున్నారు. రేగే తాను తెచ్చిన శాలువను సాయికి కప్పకుండా, ఎవరికి కనిపించకుండా, సాయి కూర్చునే గద్దె కింద పెట్టాడు. దీనిని సాయి ఎప్పు చూచేటట్లు? ఎప్పు ధరించేటట్లు? అనే ఆలోచనే రేగేకు రాలేదు. సాయి తన కానుకను ధరించి స్వీకరించాలి. అదే అతని ప్రగాఢ కోరిక. భక్తులందరూ సమర్పించిన వస్త్రాలను సాయి తిరిగి వారికే ఇచ్చి వేసాడు. బాబా లేచి నిలబడి పరుపును (గద్దెను) దులపండి అని అజ్ఞాపించాడు. ఆ పరుపు కింద పొట్లాం కనపడింది. దానిని సాయి తీసుకొని ఇది ఎవరిది? దీనిని ఎవ్వరకీ ఇవ్వను. ఇది నాది అని భుజాలపై కప్పుకున్నాడు శాలువను. రేగే వంక చూచి దీనిని కప్పుకుంటే నేను అందంగా ఉన్నాను కదూ అని అడిగారు. భగవంతుని అందాన్ని ఇనుమడింపచేసేది భక్తుల ప్రేమయే. ఈ సంఘటన చాలు -భక్తుని ప్రేమను సాయి ఎలా గౌరవిస్తాడో? ఆ మార్చి 25 సంఘటనవలె, సాయి ప్రేమను మనం పొందుదుము గాకా !



**- యం.పి.సాయినాథ్**

# వాంఖడేలో ఘనంగా సచిన్ విగ్రహావిష్కరణ



### హాజరైన సిఎం ఏక్‌నాథ్‌షిండే, శరద్‌పవార్, జైషా

**ముంబై:** భారత క్రికెటర్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ముంబైలోని వాంఖేడే స్టేడియంలో సచిన్‌టెండూల్కలర్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, బిసిసిఐ సెక్రటరీ జైషా, బిసిసిఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, ఎన్‌సిపి ఛీఫ్ శరద్‌పవార్, ఎంసిఏ అధ్యక్షులు అమోల్ కాలేలు హాజరయ్యారు. అలాగే సచిన్ టెండూల్కర్ భార్య అంజలి, కూతురు సారా కూడా ఈప్రత్యేక కార్యక్రమానికి వచ్చారు. సచిన్ హోమ్‌గ్రౌండ్స్‌లో ఆయన విగ్రహం ఏర్పాటు చేయడంపై అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సచిన్ తన అద్భుతమైన కెరీర్లో ఎక్కువ క్రికెట్‌ను వాంఖడేలోనే ఆడారు. 2011 ప్రపంచకప్ టైటిల్‌ను కూడా ఇదే గ్రౌండ్‌లో చేతబట్టారు. అంతర్జాతీయ క్రికెట్‌లో వంద సెంచరీలు చేసిన తొలి ఏకైక ప్లేయర్ గుర్తింపు పొందిన సచిన్ టెండూల్కర్ 1989లో 16ఏళ్ల వయస్సులో టీమిండియా తరపున అంతర్జాతీయ క్రికెట్‌కు అరగ్రేటం చేశారు. 24ఏళ్లపాటు భారత్‌కు ఎన్నో విజయాలను అందించి లెక్కకు మించిన రికార్డులు సాధించాడు. 2013లో ఆయన అంతర్జాతీయ క్రికెట్ నుంచి సచిన్ రిటైర్మెంట్ అయ్యారు.



**నా మొదటిరంజీ మ్యాచ్ ఇక్కడే ఆడా : సచిన్**

విగ్రహావిష్కరణ సందర్భంగా సచిన్ మాట్లాడుతూ వాంఖేడే స్టేడియంలో నావిగ్రహం నిర్మించడం పెద్దవిషయం. దీనిపై నేను చాలా సంతోషంగా ఉన్నాను. 1988లో ఒక్కడే నామొదటిరంజీ మ్యాచ్ ఆడాను. నేను ప్రొఫెషనల్ ప్లేయర్‌గా మారడానికి ముందు ఇక్కడే కోచ్ అచ్రేకర్ సార్‌నన్ను మందలించారు. ఆతర్వాత ఇక్కడినుంచే నాకంటూ ఓగుర్తింపు తెచుకోగలిగాను. ఇది నాకు చాలా ప్రత్యేక మైన ప్రదేశం. ఈస్థలంతో నాకు చాలా జ్ఞాపకాలు ఉన్నాయనిసచిన్ పేర్కొన్నారు.

# న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన దక్షిణాఫ్రికా

### 190 పరుగుల తేడాతో ఘనవిజయం

### పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి దూసుకెళ్లిన సౌతాఫ్రికా



**పూణే:** వన్డేప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా జైత్రయాత్ర కొనసాగుతుంది. పూణేవేదికగా బుధవారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 190 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 50ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది. ఈభారీలక్ష్య చేధనలో సఫారీల దాటికి కివీస్ కనీస ప్రతిఘటన చూడా చేయకుండా 35.3 ఓవర్లలో 167 పరుగులకే కుప్పకూలింది. గ్లెన్ ఫిలిప్స్ (60: 50బంతులోన్ల 4ఫోర్లు, 4సిక్సులు)ఒక్కడే పోరాడాడు. విల్‌యంగ్ (33), డారిల్ మిచెల్ (24) పరుగులు చేశాడు. మిగతా ప్లేయర్లు సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమయ్యారు. డేవాన్ కాన్వే (2), రచిన్ రవీంద్ర (9), టామ్ లేథమ్ (4), మిచెల్ శాంట్నర్ (7), జేమ్స్ నీషమ్ (0) తీవ్ర నిరాశపర్చారు. సౌతాఫ్రికా బౌలర్లలో కేశవ్ మహారాజ్ 4, మార్కో జాన్సన్ 3, గెరాల్డ్ కోయెట్జీ 2, కగిసో రబాడ ఒక వికెట్ పడగొట్టారు. ఈభారీ విజయంతో సౌతాఫ్రికా పాయింట్ల పట్టికలో భారత్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానంలోకి దూసుకెళ్ళింది. సౌతాఫ్రికా బ్యాటర్లలో ఓపెనర్ క్వింటన్ డికాక్ (114: 116 బంతుల్లో 10ఫోర్లు, 3సిక్సులు) మరో సారిచెలరేగాడు.

ఈప్రపంచకప్‌లో అతడికిది నాలుగో సెంచరీ. వాండర్ డసెన్ (133: 118 బంతుల్లో 9ఫోర్లు, 5సిక్సులు)కూడా సెంచరీ చేశాడు. ఓపెనర్ తెంబా బావుమా (24) పరుగులు చేయగా ..చివర్లో డేవిడ్ మిల్లర్ (53: 30బంతుల్లో 2ఫోర్లు, 4సిక్స్‌లు )మెరుపు ఇన్నింగ్ ఆడి ఆఫ్ సెంచరీ సాధించాడు. కివీస్ బౌలర్లలో టీమ్ సౌథీ 2, ట్రెంట్ బౌల్డ్ ,నీషమ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# ఆల్ ఇండియా సబ్ జూనియర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**విజయవాడ, నవంబర్ 1, ప్రభాతువార్త:** విజయ వాడ దండముడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడి యంలో యోనెక్స్‌సన్‌రైస్ ఆల్ ఇండియా సబ్ జూనియర్స్ బ్యాడ్‌మింటన్ టోర్నమెంట్‌ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి లాం చనంగా బుధవారం ప్రారంభించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలరోజుల పాటు క్రీడాసంబరాలు జరగనున్నా యన్నారు. అందులో భాగంగా నవంబర్ 1 నుండి 8వ తేదీ వరకు జరిగే యోనెక్స్‌సన్‌రైస్ ఆల్ ఇండియా టోర్నమెంట్‌లో పలురాష్ట్రాల నుండి అనేక మంది క్రీడాకారులకు అన్ని సదుపాయాలతో పూర్తి ఏర్పాట్లు చేశామని ఈ టోర్నమెంటకి 3200ల క్రడాకారులు పాల్గొనడం ఆనందంగా వుందన్నారు. మా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి క్రీడలకి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఇటువంటి క్రీడల పోటీల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికి తీయవచ్చునన్నారు. జాతీయ సా యిలో పథకాలు సాదించవచ్చునన్నారు. అనంతరం బ్యాట్‌మింటన్ రాష్ట్ర అధ్యక్షుడు ద్వారకనాద్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో క్రీడారంగ అభివృద్ధిలో ముందుకు వెళ్తుందన్నారు. ఎప్పుడు ఆసోసియేషన్ మాత్రమే క్రీడా పోటీలు నిర్వహిస్తుందని, ఈ సారి నేరుగా ప్రభుత్వమే క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా వుందన్నారు. రానున్న రోజులలో ఏపి దేశంలోనే తోలి స్దానంలో నిలుస్తుందన్నారు. వెసిపి ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసు, మల్లాదివిష్ణు'లు మాట్లాడుతూ దేశం, ప్రపంచంలో జరిగే క్రీడల్లో మన దేశం, మన రాష్ట్రం సాధించిన మేడల్స్ క్రీడాకారుల అభివృద్దికి మన రాష్ట్రం ఎంత కృషి చేస్తుందో అర్ధమౌతోందన్నారు. కార్యక్రమంలో దేవినేని అవినాష్, పరస శ్రీనివాసు, ఎం.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బ్యాట్‌మెంటన్ ఆడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు



న్యూఢిల్లీలో ఆసియా పారా ఒలింపిక్ విజేతలతో బుధవారం ప్రధాని మోడీ

# కెనడాలో సత్తాచాటిన తెలుగు తేజాలు

**హైదరాబాద్,నవంబర్ 1,ప్రభాతవార్త:** కెనడా దేశంలోని కాల్గరీలో గతనెల 16నుంచి 22వరకు జరిగిన ప్రపంచ కరాటే కిక్‌బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో తెలుగు రాష్ట్రాలకు చెందిన యువత సత్తాచాటారు. భూపతిరాజు, అన్మిష్‌వర్మ బంగారు పథకం కైవసం చేసుకోగా నగరానికి చెందిన భవ్య, అక్షర, శ్రీవాత్సవలు రజక పథకాలు సాధించి తమ ప్రతిభ చాటారు. టోర్నీముగించుకుని హైదరాబాద్ వచ్చిన అనంతరం బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అన్మిష్‌వర్మ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలోదేశకీర్తిని చాటడం, కెనడా వేదికగా భారత జెండాను రెపరెపలాడేలా చేసినందుకు ఎన లేని సంతోషంగా ఉందన్నారు. తల్లిదండ్రుల సహకారం, ప్రోత్సాహంతోనే ఈవిజయాలు సాధించగలిగామని ఇంటర్ చదువుతున్న విద్యార్థిని భవ్య అన్నారు.

## నేడు శ్రీలంకతో భారత్ ఢీ

### మధ్నాహ్నం 2గంటలకు మ్యాచ్ ప్రారంభం

**ముంబై:** ప్రపంచకప్‌లో రోహిత్‌సేన జైత్రయాత్ర కొనసాగుతుంది. ఇప్పటివరకు ఆడిన 6మ్యాచ్‌లలో అన్నింటిని విజయాలు సాధించిన భారతజట్టు ఆస్ట్రేలియా, ఆఫ్గనిస్థాన్ ,పాకిస్థాన్ ,బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఇంగ్లాండ్ జట్లను ఓడించి ఇప్పుడు లంకపై పోరుకు సిద్దమైంది. మరోవైపు అఫ్ఘనిస్థాన్‌పై ఓడిన శ్రీలంక జట్టు మళ్ళీ గెలుపు బాట పట్టేందుకు యత్నిస్తుంది. ముంబైలోని వాంఖేడే స్టేడియంలో గురువారం మధ్యాహ్నం 2గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. కాగా 2011 వరల్డ్‌కప్‌లో ఇదే మైదానంలో శ్రీలంక జట్టును ఓడిచిన వరల్డ్‌కప్ గెలుచుకుంది. అయితే లంక జట్టు 12ఏళ్ల క్రితం ఉన్నంత పటిష్టంగా ఇప్పుడు లేదు. అందుకే ఈ మ్యాచ్‌లోనూ టీంఇండియా ఫేవరేట్‌గా బరిలోకి దిగనుంది.

## వాణిజ్యం

# రికార్డుస్థాయిలో యుపిఐ పేమెంట్స్..

**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత దేశంలో డిజిటల్ చెల్లింపుల విధానాన్ని యుపిఐ పూర్తిగా మార్చేసింది. మారుమూల ప్రాంతాల్లో కూడా ప్రజలకు ఈ సాంకేతికత అత్యంత చేరువ అయింది. దీంతో చాలా మంది భౌతిక కరెన్సీ వినియోగానికి దూరమవుతున్నారు. అక్టోబరు నెలలో దేశవ్యాప్తంగా మొత్తం 1,141 కోట్ల యుపిఐ ట్రాన్సాక్షన్లు జరిగాయనివెల్లడైంది. వీటిద్వారా మొత్తంగా రూ.17.16 లక్షల కోట్ల విలువైన డబ్బు చేతులు మారిందని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. యుపిఐ చెల్లింపుల సంఖ్య 1,000 కోట్లను దాటడం ఇది వరుసగా మూడో నెల. సెప్టెంబరులో 1,056 కోట్ల ట్రాన్సాక్షన్ల ద్వారా రూ.15.8 లక్షల కోట్లు చేతులు మారగా, ఆగస్టులో 1,024 కోట్ల ట్రాన్సాక్షన్ల ద్వారా రూ.15.18 లక్షల కోట్ల విలువైన చెల్లింపులు దేశంలో జరిగాయి. వ్యాపారులు, కస్టమర్ల స్థాయిల్లో పెరిగిన డిజిటల్ స్వీకరణ కారణంగా యుపిఐ విలువ, వాల్యూమ్‌లు గరిష్ట స్థాయిలకు చేరుకున్నాయి. థర్డ్-పార్టీ యుపిఐ-ఆధారిత చెల్లింపు కీలకంగా




యాప్‌లు అందిస్తున్న రివార్డులు, ప్రోత్సాహకాల ప్రోగ్రామ్‌లు యుపిఐ ద్వారా మరిన్ని లావాదేవీలను చేయించేలా ఫిన్‌టెక్ కంపెనీలు ప్రోత్సహిస్తున్నాయి. 2023లో యుపిఐ ప్లాట్ ఫారమ్ మొత్తం 8,376కోట్ల లావాదేవీలను రూ.139 లక్షల కోట్లతో ప్రాసెస్ చేసింది. ఎన్‌పిసిఐ ఒక నెలలో దాదాపు 30 బిలియన్ల లావాదేవీలు లేదా రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో రోజుకు ఒక బిలియన్ లావాదేవీలను నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2027 నాటికి యుపిఐ లావాదేవీలు రోజుకు 100 కోట్ల లావాదేవీల మార్కును చేరుకోవచ్చని ఒక నివేదిక వెల్లడించింది. ఇది యుపిఐని రిటైల్ డిజిటల్ చెల్లింపుల ల్యాండ్ స్కేప్‌లో ఆధిపత్యం చెలాయించేలా చేస్తుందని తెలుస్తోంది.

## ప్రత్యక్ష విదేశీ 'లిస్టింగ్'కు ప్రభుత్వం ఆమోదం

**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత కంపెనీలు విదేశీ ఎక్ఛేంజీల్లో ప్రత్యక్షంగా లిస్ట్ కావడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించింది. కొన్ని షరతులకు లోబడి అనుమతులు ఇస్తున్నట్లు నోటిఫికేషన్ జారీచేసింది. ఈ మేరకు కంపెనీల చట్టం 2020లో మార్పులు చేసినట్లు తెలిపింది. 2023 అక్టోబరు 30 నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ప్రస్తుతం దేశీయ కంపెనీలు 'అమెరికన్ డిపాజిటరీ రిసీట్స్', 'గ్లోబల్ డిపాజిటరీ రిసీట్స్' ద్వారా విదేశీ ఎక్ఛేంజీల్లో లిస్ట్ అవుతున్నాయి. అయితే విదేశీ ఎక్ఛేంజీల్లో దేశీయ కంపెనీల లిస్టింగ్‌కు సంబంధించిన నియమ నిబంధనల ను ప్రభుత్వం ఇంకా నోటిఫై చేయాల్సి ఉంది.




లిస్టింగ్‌కు సంబంధించిన నిబంధనల రూప కల్పనతో పాటు అర్హత ప్రమాణాలు ఇతరత్రా అంశాలపై మంత్రిత్వ శాఖ కసరత్తు చేస్తోందని అక్టోబరు 18న ఓ సీనియర్ ప్రభుత్వాధికారి వెల్లడించారు. అలాగే ప్రపంచ మార్కెట్ల నుంచి మూలధనాన్ని సమకూర్చుకునేలా దేశీయ కంపెనీలు విదేశీ ఎక్ఛేంజీల్లో నేరుగా లిస్ట్ అయ్యేందుకు అనుమతివ్వాలనినిర్ణయించినట్లు జులై 28న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వాస్తవానికి కేంద్రం ఈఅంశాన్ని 2020లో కొవిడ్ ఉపశమన చర్యల్లో భాగంగా ప్రకటించింది. అహ్మదాబాద్ గిఫ్ట్ సిటీలోని 'ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్'లో లిస్ట్ అయ్యేందుకు దేశీయ కంపెనీలను తొలుత అనుమతించాలనేది ప్రణాళిక అని జులై 28న ఓ సీనియర్ ప్రభుత్వాధికారి తెలిపారు. తర్వాత నిర్దేశిత 8 నుంచి 9 విదేశీ పరిధుల్లో లిస్ట్ అయ్యేందుకు ఆమోదం తెలిపాలని యోచించినట్లు పేర్కొన్నారు. విదేశీ లిస్టింగ్‌కు సంబంధించి పటిష్టమైన అక్రమ నగదు చలామణి నియంత్రణలతో కూడిన ఫ్రేమ్‌వర్క్‌ను సెబి గతంలోనేప్రతిపాదించింది. ఎన్‌వైఎస్‌ఇ, నాస్డాక్, ఎల్‌ఎస్‌ఇ, హాంకాంగ్, జపాన్, దక్షిణ కొరియా, ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్, కెనడాలో లిస్టింగ్‌ను సెబి సిఫార్సు చేసింది.

## అంబుజా సిమెంట్స్ లాభం రూ.729.96 కోట్లు

**ముంబై, నవంబరు 1:** సిమెంట్ వ్యాపారంలో అదానీ గ్రూప్ ప్రవేశించిన విషయం విదితమే. ఈ క్రమంలో కంపెనీ తాను కొనుగోలుచేసిన అంబుజా సిమెంట్స్ లాభాలు భారీగా పెరిగాయి. అదానీకి చెందిన అంబుజా సిమెంట్స్ రెండవ త్రైమాసికంలో ఏకంగా రూ.729.96కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది. ఈ క్రమంలో కంపెనీలాభం యేడాది ప్రాతిపదికన 750.99 శాతం పెరిగింది. గత యేడాది ఇదే కాలంలో కంపెనీ నికర లాభం రూ.93.18 కోట్లనుంచి 9 రెట్లు పెరగడం విశేషం. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.7,423.95 కోట్లుగా నివేదించబడింది. ప్రధానంగా ఆదాయాలు పెరగడంతో పాటు ఖర్చుల ను తగ్గించుకోవడం బలమైన లాభాలకు కారణంగా నిలిచింది. ప్రీమియం సిమెంట్ ఉత్పత్తులకు బలమైన డిమాండ్‌తో పాటు కార్యాచరణ నైపుణ్యం, సరఫరా గొలుసు నిర్వహణ, సేల్స్ అండ్ మార్కెటింగ్ ఎక్సలెన్స్ వ్యాపార పనితీరును మెరుగుపరచడంలో



నిలిచాయని అంబుజా సిమెంట్స్, హోల్ టైమ్ డైరెక్టర్ అండ్ సిఇఒ అజయ్ కపూర్ పేర్కొన్నారు. ప్రస్తుతం కంపెనీ దేశవ్యాప్తంగా కొత్త ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేసే పనిలో నిమగ్నమై ఉంది. కంపెనీ తన కమ్యూనిటీలకు ప్రయోజనం చేకూర్చడానికి, కార్బన్ పాదముద్రను తగ్గించడానికి స్థిరంగా చర్యలు తీసుకుంటోంది.

## నెలలో 10 రోజులు ఆఫీసుకు రావాల్సిందే: ఇన్ఫోసిస్

**ముంబై, నవంబరు 1:** దేశంలోని అగ్ర ఐటి సేవల కంపెనీగా కొనసాగుతున్న ఇన్ఫోసిస్ తాజాగా కీలక ప్రకటన చేసింది. కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ ఆఫర్‌ను రద్దు చేయడం చాలా మంది టెక్కీలకు నిరాశకు గురిచేస్తోంది. ఎంట్రీ నుంచి మిడిల్ లెవెల్ ఉద్యోగులు నెలలో 10 రోజుల పాటు తప్పకుండా ఆఫీసుల నుంచి పనిచేయాల్సి ఉంటుందని కంపెనీ ప్రకటించింది. ఉద్యోగులను తిరిగి ఆఫీసులకు తీసుకొచ్చే క్రమంలో కంపెనీ హైబ్రిడ్ విధానంలోకి ప్రవేశించిందని తెలుస్తోంది. ఇన్ఫోసిస్‌లోని వైస్ ప్రెసిడెంట్‌లలో ఒకరు ఎంపిక చేసిన వర్టికల్స్‌లోని ఉద్యోగులను, ప్రత్యేకంగా బ్యాండ్ 5, 6లోని ఉద్యోగులను నెలకు కనీసం 10 రోజులు ఆఫీసుల నుంచి పని చేయాలని కోరారు. నవంబరు 20, 2023 నుంచి ఈ విధానాన్ని కంపెనీ అమలు చేయాలని చేస్తోంది. ప్రస్తుతం ఐటి సేవల రంగంలో వ్యాపారం చేస్తున్న కంపెనీలను తాజాగా ఇన్ఫోసిస్ ఫాలో అవుతుంది. దిగ్గజ కంపెనీలైన విప్రో, క్యాప్‌జెమిని, ఎల్‌టిమైండ్‌ట్రీ, టిసిఎస్ వంటి కంపెనీలు ఇప్పటికే ఉద్యోగులను క్రమపద్ధతిలో కార్యాలయానికి తిరిగి వచ్చేలా ప్రోత్సహిస్తున్నాయి. అతిపెద్ద టెక్ కంపెనీగా ఉన్న టిసిఎస్‌ఏకంగా వారంలో 5రోజుల పాటు ఉద్యోగులు ఆఫీసుల నుంచి పనిచేయాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈ క్రమంలోనే రెండవ అతిపెద్ద టెక్ కంపెనీ ఇన్ఫోసిస్ ఇదే బాటను ఎంచుకుంది.




## క్షీణించిన స్టాక్ సూచీలు

**ముంబై, నవంబరు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిసాయి. వడ్డీ రేట్ల పెంపుపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ బుధవారం రాత్రి తమ నిర్ణయాన్ని వెల్లడించే క్రమంలో సూచీలు అప్రమత్తంగా వ్యవహరించాయి. చివరికి సెన్సెక్స్ 283.60 పాయింట్లు క్షీణించి 63,591.33 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 90.45 పాయింట్లు నష్టపోయి 18,989.15 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, టాటాస్టీల్, నెస్లే ఇండియా, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్, ఎన్‌టిపిసి, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్, యాక్సిస్‌బ్యాంకు, టిసిఎస్, కోటక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## జిఎస్‌టి వసూళ్లు రూ.1.72 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశంలో మరోసారి జిఎస్‌టి వసూళ్లు భారీగా నమోదయ్యాయి. అక్టోబరు నెలకుగాను రూ.1.72 లక్షల కోట్లు వసూలయ్యాయి. జిఎస్‌టి అమల్లోకి వచ్చిన తర్వాత ఈ యేడాది ఏప్రిల్‌లో నమోదైన 1.87 లక్షల కోట్లు అత్యధికం కాగా, తాజా వసూళ్లు రెండో అత్యధికంగా నిలిచాయి. గతేడాది రూ.1.66 లక్షల కోట్లతో పోలిస్తే వసూళ్లు 13 శాతం మేర పెరిగాయి. అక్టోబరు నెల మొత్తం వసూళ్లలో సిజిఎస్‌టి రూపంలో 30,062 కోట్లు, ఎస్‌జిఎస్‌టి రూ.38,171 కోట్లు సమకూరినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఐజిఎస్‌టి రూపంలో రూ.91,315 కోట్లు రాగా, రూ.12,456 కోట్లు సెస్సుల రూపంలో వచ్చినట్లు వెల్లడించింది. ఐజిఎస్‌టి సెటిల్‌మెంట్ అనంతరం అక్టోబర్ నెలకు కేంద్రానికి రూ.72,934 కోట్లు, రాష్ట్రాలకు రూ.74,785 కోట్ల ఆదాయం సమకూరినట్లు పేర్కొంది. జిఎస్‌టి వసూళ్లలో తెలుగు రాష్ట్రాలైన ఏపి, తెలంగాణ రెండంకెల వృద్ధిని నమోదు చేశాయి. గతేడాది ఇదే సమయంలో తెలంగాణ సిజిఎస్‌టి వసూళ్లు రూ.9,538 కోట్లు కాగా, ఈ యేడాది రూ.11,377 కోట్లకు పెరిగాయి. అంటే 19 శాతం వృద్ధి నమోదైంది. సెటిల్‌మెంట్ అనంతరం రూ.23,478కోట్లు ఆదాయం వచ్చింది. ఆంధ్రప్రదేశ్ వసూళ్లు రూ.7,347 కోట్ల నుంచి 11శాతం వృద్ధితో రూ.8,1217 కోట్లకు పెరిగాయి. సెటిల్‌మెంట్ అనంతరం రూ.18,488కోట్లు ఆదాయం సమకూరింది. సెటిల్‌మెంట్ అనంతరం మహారాష్ట్రకు అత్యధికంగా రూ.84,712కోట్ల ఆదాయం వచ్చింది.




## కమర్షియల్ గ్యాస్ ధరలు పెంపు

**ముంబై, నవంబరు 1:** ప్రతి నెల మొదటి తారీఖున దేశంలోని చమురు కంపెనీలు తమ గ్యాస్ ధరలను మారుస్తుంటాయి. ఈ క్రమంలో బుధవారం వినియోగదారులపై కంపెనీలు ధరల బాంబును పేల్చాయి.



నవంబర్ నెలలో దీపావళికి ముందరే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను రూ.103 పెంచుతున్నట్లు కంపెనీలు ప్రకటించాయి. అయితే పెంచిన ధరలు నవంబర్ 1, 2023 నుంచి అమల్లోకి వచ్చాయి. దేశంలోని వివిధ నగరాల్లో మారిన కమర్షియల్ సిలిండర్ ధరలను పరిశీలిస్తే, రాజధాని ఢిల్లీలో రూ.1,833గా ఉండగా, గతంలో ఇది రూ.1,731గా ఉంది. అలాగే ముంబైలో రూ.1,684 నుంచి రూ.1,785.50కి పెరిగింది. కోల్‌కతాలో రూ.1,839.50 నుంచి రూ.1,943కి, చెన్నైలో రూ.1,999.50కు చేరుకున్నాయి. ఇక హైదరాబాద్‌లో తాజా ధరలను పరిశీలిస్తే, రూ.2,053.50 వద్ద విక్రయాలు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో గృహ వినియోగదారులు ఉపయోగించే 14.2 కేజీల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరలను చమురు కంపెనీలు ఎలాంటి మార్పు లేకుండా కొనసాగిస్తున్నాయి. వాస్తవానికి దేశంలో అనేక రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడిన వేళ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత నెలలో వీటి ధరలను భారీగా తగ్గించాయి. అయితే ఎన్నికల తర్వాత మళ్లీ రేట్లను పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.